తల్లి ఆరోగ్యంగా ఉంటేనే బిడ్డ సురక్షితం



నవతెలంగాణ రాయపోల్

తల్లి ఆరోగ్యంగా ఉంటేనే పుట్టబోయే బిడ్డ సురక్షితంగా జన్మిస్తారని గర్భిణీ, బాలింత మహిళలు తప్పనిసరిగా పౌష్టికాహారం తీసుకోవాలని ఎంపీపీ కల్లూరు అనిత శ్రీనివాస్ అన్నారు. గురువారం రాయపోల్ మండల పరిధిలోని కొత్త పల్లి గ్రామం అంగన్వాడి కేంద్రంలో పోషకాహార మాసోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లి ఆరోగ్యం మీదనే పుట్టబోయే బిడ్డ సురక్షితంగా జన్మించేది ఆధారపడి ఉంటుంది కాబట్టి గర్భిణీ, బాలింత మహిళలు తప్పనిసరిగా పౌష్టికాహారం తీసుకోవాలని పుట్టబోయే బిడ్డకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు లేకుండా జన్మినిస్తార. గర్భిణీలు ఎల్లప్పుడూ వైద్యుల సూచనల మేరకు ఆరోగ్య ఆహార నియమాలను పాటించాలని తెలిపారు. అంగన్వాడి కేంద్రాలలో గర్భిణులకు పౌష్టికాహారం అందించడం జరుగుతుందని తెలిపారు.ప్రతి ఒక్కరు రోజు పౌష్టికాహారం తీసుకోవాలని,ఈ సమయంలో ఎలాంటి మానసిక ఒత్తిడులకు గురికావద్దని తెలియజేశారు. ఏఎన్ఎం ప్రేమ, అంగన్వాడి టీచర్లు అలివేలు మంగ, కవిత, ఆశా వర్కర్, ఆయమ్మ గర్భిణీ, బాలింత మహిళలు గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

1

మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

శుక్రవారం | 15 సెప్టెంబర్ 2023 | www.navatelangana.com

నిర్లక్ష్యం ఖరీదు నిండు ప్రాణం!



- ఆర్ఎంపీ వైద్యుడి నిర్వాకంతో నిండు ప్రాణం బలి
- అలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన

నవతెలంగాణ- కొల్చారం

పరిమితికి మించిన వైద్యంతో నిండు ప్రాణం బలైంది. ఆర్ఎంపీ వైద్యంతో ఓ రైతు వైద్యం వికటించి మరణించిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కొల్చారం మండలం వరిగుంతం గ్రామంలో గత మూడు రోజుల క్రితం రైతు పాండరి (46)కి జ్వరం రావడంతో వైద్య చికిత్స నిమిత్తం గ్రామంలోని ఓ ఆర్ఎంపి వైద్యుని వద్ద వైద్యం చేయించుకున్నాడు. డబుల్ డోస్ కారణంగా వైద్యం వికటించి పాండరి మరణించినట్లు తెలుస్తోంది. సంబంధిత ఆర్ఎంపీ వైద్యుడు బాధిత కుటుంబానికి ప్రాణం ఖరీదు లెక్క కట్టి సెటిల్ చేసినట్లు సమాచారం. అర్హతలేని వైద్యం చేస్తూ ఓవర్‌డోస్ మందులను వినియోగించడం, వచ్చిరాని వైద్యంతో ఆర్ఎంపీ వైద్యులు అమాయకుల ప్రాణాలను సునాయాసంగా తీస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అలాంటి వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని కొందరు అభిప్రాయపడుతున్నారు.

స్వచ్ఛతలో 'కర్దనూర్' ఆదర్శం

- కర్దనూర్‌కు స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్, రాష్ట్ర స్థాయి ఉత్తమ అవార్డు
- పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు చేతుల మీదుగా అవార్డు ప్రదానం
- అందరి సహాయ సహకారాలతోనే సాధ్యం
- సర్పంచ్ భాగ్యలక్ష్మి సత్యనారాయణ, ఉపసర్పంచ్ వడ్డే కుమార్





నవతెలంగాణ - పటాన్ చెరు

కర్దనూర్ గ్రామపంచాయతీకి స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ - 2023 రాష్ట్ర స్థాయి ఉత్తమ అవార్డు వరించింది. ప్రభుత్వం అందించిన పల్లె ప్రగతి కార్యక్రమం నిధులను సద్వినియోగం చేసుకుంటూ అధికారులు, ప్రజా ప్రతినిధుల సమిష్టి కృషికి ఈ అవార్డు దక్కింది. మండలంలోని కర్దనూర్ గ్రామం పారిశుధ్య నిర్వహణ, ఇంటింటికి ఇంకుడు గుంతలు, ఘన వ్యర్థాల నిర్వహణ, ద్రవ వ్యర్థాల నిర్వహణ కార్యక్రమాలలో జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలిచింది. అందుకుగాను గురువారం హైదరాబాదు లోని టీఎస్ఐఆర్‌డి కార్యాలయంలో పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చేతులమీదుగా ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ సుల్తానియా, పీఆర్ అండ్‌ఆర్‌డి డైరెక్టర్ హనుమంతరావు, జిల్లా స్థయి అధికారుల సమక్షంలో గ్రామ సర్పంచ్ భాగ్యలక్ష్మి సత్యనారాయణ, ఉపసర్పంచ్ వడ్డే కుమారులు స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్, రాష్ట్ర స్థాయి ఉత్తమ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ ఆవరణలో అవార్డు వచ్చిన శుభ సందర్భంలో సర్పంచ్ భాగ్యలక్ష్మి, ఉప సర్పంచ్ కుమార్, పాలకవర్గాన్ని ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం అందిస్తున్న నిధులతో గ్రామంలో ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి, సహాయ సహకారాలు, మండల జిల్లా అధికారుల సహకారంతో గ్రామాన్ని అన్ని విధాల అభివద్ధి పరుస్తున్నట్లు పేర్కొన్నారు. భవిష్యత్తులో గ్రామాన్ని ప్రజల భాగస్వామ్యంతో మరింత అభివద్ధి పరిచే విధంగా కషి చేస్తున్నట్లు, జాతీయస్థాయిలో ఉత్తమ గ్రామపంచాయతీ అవార్డు పోటీలో సైతం ఉన్నట్లు చెప్పారు. ఈ అవార్డులో పాలుపంచుకున్న అధికారులు, నాయకులు పంచాయతీ పాలకవర్గం, గ్రామ ప్రజలకు ఈ సందర్భంగా వారు కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపిఓ సురేష్ మోహన్, సీఈఓ ఎల్లయ్య, డి ఆర్‌డిఓ శ్రీనివాస్, ఎంపీడీవో బన్సులాల్, ఎంపీఓ హరి శంకర్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి లక్ష్మి నీలిమ పాల్గొన్నారు.

ట్రైడెంట్ ఎండీని కలిసిన ఢిల్లీ వసంత్



నవతెలంగాణ-జహీరాబాద్

స్థానిక ట్రైడెంట్ చక్కర పరిశ్రమ యజమాని రామ్‌నాథ్‌ను గురువారం ఢిల్లీ వసంత్ బృందం కలిసింది. స్థానిక పరిశ్రమకు ఎం.డి వచ్చాడని తెలియడంతో.. ఢిల్లీ వసంత్ బృందం పరిశ్రమకు వెళ్లి ఆయన్ను కలిశారు. ఈ సందర్భంగా పెండింగ్ బకాయిలను ఎప్పుడు చెల్లిస్తారని ఆయన్ను ఢిల్లీ వసంత్ అడిగారు. ఇందుకు రామ్‌నాథ్ స్పందిస్తూ.. మంత్రికి ఇచ్చిన హామీ ప్రకారం ఎట్టి పరిస్థితిలో ఈనెల 20లోపు చెల్లిస్తామని చెప్పాడు. అంతేకాకుండా రేపటి నుంచి క్రషింగ్ ఏర్పాట్లు కోసం మరమ్మతులు ప్రారంభిస్తామని గోవింద్ తమ దష్టికి తీసుకువచ్చారన్నారు. కాగా పూర్తిస్థాయి క్రషింగ్ చేయాలని ఢిల్లీ వసంత్ బందం కోరింది. ఢిల్లీ వసంత్‌తో పాటు మైపాల్ యాదవ్, మాధవ రెడ్డి, రాములు నేత, గోవింద్ రెడ్డి, రహీం ఖురేషి, సంజీవ్, విష్ణు తదితరులు ఉన్నారు.

అమరవీరుల నిజమైన వారసులు కమ్యూనిస్టులే

- సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి



నవతెలంగాణ-మద్దూరు

తెలంగాణ సాయుధ పోరాటంలో అమరులైన అమర వీరులకు నిజమైన వారసులు కమ్యూనిస్టులేనని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి అన్నారు ఈ సందర్భంగా దూళ్మిట్ట మండలంలోని బైరాన్‌పల్లి గ్రామంలో అమరవీరుల స్థూపం వద్ద బురుజు వద్ద సిపిఐ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సంస్మరణ సభలో చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో బైరాన్ పల్లి అమరవీరులు విరోచితంగా పోరాడారని ఆయన అన్నారు. బైరాన్ పల్లి చరిత్రను బిజెపి, కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకులు వక్రీకరిస్తున్నారని ఆయన మండిపడ్డారు. బైరాన్ పల్లి నీ పర్యాటక కేంద్రంగా చేస్తామని బిజెపి, కాంగ్రెస్, బిఆర్ఎస్, నాయకులు మాటలు చెప్పడమే తప్ప చేతుల్లో చేయడం లేదన్నారు. అమరవీరుల ఆశయాలను దృష్టిలో పెట్టుకొని చరిత్రను పాఠ్యపుస్తకాలలో చేర్పించాలని ఆయన డిమాండ్ చేశారు. సిపిఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద సుమన్, జిల్లా కార్యవర్గ సభ్యులు అందే అశోక్, భూమయ్య, నరసింహ చారి పాల్గొన్నారు

గజ్వేల్ నుంచి సీఎం కేసీఆర్ పోటీ చేయాలని ఏకగ్రీవ తీర్మానం



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

మూడోసారి సీఎం కేసీఆర్ గజ్వేల్ అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేయాలని గజ్వేల్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బెండే మధు అన్నారు. గురువారం సింగాటం గౌడ సంఘం సభ్యులు అందరం కలిసి ఏకగ్రీవంగా సీఎం కేసీఆర్‌కి మద్దతు తెలుపుతూ ఎల్లమ్మ గుడి దగ్గర సమావేశమై తీర్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ గజ్వేల్ నియోజకవర్గం రాష్ట్రానికి ఆదర్శంగా నిలిపారని పేర్కొన్నారు అలాంటి మహోన్నత వ్యక్తి మూడోసారి ముచ్చటగా గజ్వేల్ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా పోటీ చేయాలని ఏకగ్రీవ తీర్మానం చేశామన్నారు. 70 ఏళ్ల అభివృద్ధిని 9 ఏళ్లలో చేదించిన ఘనత సీఎం కేసీఆర్ కు దక్కుతుందన్నారు. ఎల్లవేళలా సింగాటం గౌడ సంఘం బిఆర్ఎస్ పార్టీకే అండగా ఉంటామని హామీ ఇచ్చారు అన్నారు.ఈ కార్యక్రమంలో సింగాటం గౌడ సంఘం అధ్యక్షులు కీసర బిక్షపతి గౌడ్,వైస్ ప్రెసిడెంట్ కీసర లింగా గౌడ్, పెద్దల నర్సా గౌడ్, కీసరి యాద గౌడ్, ప్రహ్లాద్ గౌడ్. కే గంగాధర్ గౌడ్, కే నగేష్ గౌడ్, కే శ్రీనివాస్ గౌడ్, కే బాల్ రాజ్ గౌడ్, కే నరేష్ గౌడ్,కే నర్సా గౌడ్,అనిల్ గౌడ్,కేపీ భిక్షపతి గౌడ్, పెద్దల బాల నర్సి గౌడ్,నాగరాజ్ గౌడ్, భాను గౌడ్, నర్సింగరావు గౌడ్,బాలకృష్ణ గౌడ్,రాజేందర్ గౌడ్, కర్ణాకర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్,సందీప్ గౌడ్,సాగర్ గౌడ్ పాల్గొన్నారు.

ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి



నవతెలంగాణ-చేర్యాల

జిల్లాలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు గురువారం రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని కోరుతూ చేర్యాల మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల జిల్లా కోఆర్డినేటర్ బి. అశోక్ బాబు కు వినతిపత్రం అందజేశారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు.

సుప్రీంకోర్టు తీర్పు అమలు చేయని..

రాష్ట్ర ప్రభుత్వంపై కేసు పెట్టాలి

- అంగన్వాడీల న్యాయమైన సమస్యలను పపరిష్కరించాలి
- అంగన్వాడీ టీచర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి
- రూ.26 వేల వేతనం ఇవ్వాలి
- ప్రభుత్వం వెంటనే చర్చలకు పిలవాలి
- సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు







నవతెలంగాణ - పటాన్ చెరు

సుప్రీంకోర్టు తీర్పు అమలు చేయని రాష్ట్ర ప్రభుత్వంపై కేసులు పెట్టాలని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు అన్నారు. అంగన్వాడీల సమస్యల సాధన కోసం చేస్తున్న సమ్మె గురువారం నాలుగో రోజుకు చేరుకుంది. రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా పట్టణంలోని సీడీపీవో కార్యాలయం ఎదుట నిర్వహించిన సమ్మెకు సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు, రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లికార్జున్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 70 వేల మంది అంగన్వాడీ టీచర్స్,ఆయాలు వున్నారని అన్నారు. 40 సంవత్సరాలుగా పనిచేస్తున్న వీరు కనీస వేతనానికి నోచుకోలేవడం లేదన్నారు. సమ్మె డిమాండ్ల సాధన కోసం రాష్ట్ర ప్రభుత్వానికి 14 రోజు సమ్మె నోటీస్ ఇచ్చి, తప్పని పరిస్తితుల్లో సమ్మెకు దిగిన విషయాని గుర్తు చేశారు. కార్మిక చట్టాల ప్రకారం ప్రజాస్వామ్య బద్ధంగా అంగన్వాడీలు సమ్మె చేస్తున్నారన్నారు. అధికారులు సెంటర్స్ తాళాలు పగులగొట్టి, టీచర్లను హెల్పర్లను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని తెలిపారు. 1972 గ్రాటుటీ చట్టం ప్రకారం, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాటు టీ చెల్లించాలన్నారు. కర్ణాటక రాష్ట్రంలో అంగన్వాడీలు సమ్మె చేసి గ్రాటుటీ సాధించుకున్న విషయాని గుర్తుచేశారు. గ్రాటుటీ అమలు చేయని మన ప్రభుత్వం, అధికారులపై కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు. పర్మినెంట్ చేయడంతో పాటు కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు రూ.10 లక్షలు, ఆయాలకు రూ.5 లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అన్ని డిమాండ్ల ను పరిష్కరించకుండా మట్టి ఖర్చుల కింద టీచర్లకు రూ.20 వేలు, ఆయాలకు రూ.10 వేలు ఇస్తామనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. సమ్మె డిమాండ్ల విషయంలో మంత్రులకు విన్నవించినా పరిష్కారం లేదన్నారు. ప్రజా స్వామ్య దేశంలో ప్రజలు ఓట్లు వేస్తేనే ప్రభుత్వం ఏర్పడ్డ విషయం మర్చి పోవొద్దన్నారు. ఇదేమి రాజుల, రాచరిక పాలన కాదన్నారు. జాయింట్ యాక్షన్ కమిటీతో వెంటనే చర్చలు జరపాలని, లేనిపక్షంలో చలో కలెక్టరేట్, హైదరాబాద్ కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి సాయిలు,జిల్లా ఉపాధ్యక్షులు బి నాగేశ్వరరావు,కోశాధికారి నర్సింహారెడ్డి, పటాన్ చెరు,రామచంద్ర పురం, అమీన్ పూర్, జిన్నారం, కంది మండలాల టీచర్లు యేసుమని, కల్పన, నాగలక్ష్మి, రాణి, జమున, రూప పాల్గొన్నారు.

ఐసీడీఎస్ కార్యాలయాన్ని ముట్టడించిన అంగన్వాడీలు

నవ తెలంగాణ నర్సాపూర్

సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అంగన్వాడీ టీచర్లు, ఆయాలు గత నాలుగు రోజుల నుంచి సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో గురువారం నర్సాపూర్ పట్టణంలోని ఐసీడీఎస్ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు మహేందర్ రెడ్డి మాట్లాడుతూ గత నాలుగు రోజులుగా అంగన్వాడీ టీచర్లు, ఆయాలు సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అంగన్వాడీ టీచర్లతో చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించాలని లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు అన్నపూర్ణ ,రాణి తదితరులు పాల్గొన్నారు.

అభ్యర్థుల గుండెల్లో జెమిలి దడ !

- రోజురోజుకు మారుతున్న రాజకీయ పరిణామాలు
- జెమిలి ఎన్నికలొస్తే తమ పరిస్థితి ఏంటని ఆలోచన

నవతెలంగాణ జహీరాబాద్

అధికార పార్టీకి చెందిన ముఖ్యమంత్రి కేసీఆర్ ఇప్పటికే వచ్చే శాసనసభ ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల జాబితా ప్రకటించడంతో రాష్ట్రంలో ఒకేసారి ఎన్నికల మూడు వచ్చేసింది. అభ్యర్థుల ప్రకటన చేయకపోయినప్పటికీ నియోజకవర్గాలవారీగా ఎక్కడికక్కడ పోటీదారులు మీరేనని సాంకేతాలు ఇవ్వడంతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ప్రచారంలో మునిగిపోయారు. బలం ఉన్నచోట బిజెపి, సిపిఎం, బి ఎస్పి పార్టీల నాయకులు కూడా అభ్యర్థులను ప్రకటించే మూడులోకి వెళ్లిపోయారు. బీఆర్ఎస్ పార్టీలో టికెట్లు లభించక అసహనంతో రగిలిపోతున్న నాయకులను తమ వైపు తిప్పుకునేందుకు ప్రధాన పార్టీలన్నీ శాయశక్తుల్లా కృషి చేస్తున్నాయి. బీఫాం ఇచ్చేసరికి ఆది నాయకత్వం తమకే ఇస్తుందని ముఖ్యమంత్రి కుటుంబానికి సన్నిహితంగా మెలుగుతున్న అభ్యర్థులు అధికార పార్టీలోనే కొనసాగుతూ అడుగడుగునా తమ గళాన్ని వినిపిస్తూ వస్తున్నారు. ఇప్పటికే ప్రకటించిన అభ్యర్థులు బీఫామ్ చెయ్యి దాటిపోకూడదన్న ఉద్దేశంతో అసంతృప్తులను బుజ్జగించి తమవైపు మలుపుకునేందుకు కృషి చేస్తున్నారు. సమస్యాత్మక ప్రాంతాలలో పార్టీ అధినాయకత్వం ఇప్పటికే రంగంలోకి దిగి కిందిస్థాయి కార్యకర్తలతో అభిప్రాయ సేకరణ చేస్తున్న విషయం తెలిసింది. టికెట్ ఆశించి భంగపడిన వారికి అనుకూలమైన రాష్ట్రస్థాయి పోస్టులను కూడా కేటాయించి బుజ్జగించే కార్యక్రమం అధిష్టానం చేపడుతుంది. ఒకేసారి కేంద్ర ప్రభుత్వం జమిలి ఎన్నికల ఎజెండా ముందుకు తీసుకురావడంతో టికెట్ ఆశిస్తున్న వారు, టికెట్ లభించనివారు, ఇప్పటికే టికెట్లు ప్రకటించిన అభ్యర్థులు డైలమాలో పడ్డారు. ఇటీవలే మంత్రి కేటీఆర్ సైతం ప్రత్యేక పార్లమెంటు సమావేశాల్లో ముగింపు వరకు ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయో చెప్పలేమని ప్రకటించిన నాటి నుండి అభ్యర్థులు ఆశావహులు అధిష్టానం కోసం మరోసారి తమ ప్రయత్నాలను ముమ్మరం చేశారు. ఇప్పటికే ప్రధాన పార్టీలైన అధికార పార్టీ కాంగ్రెస్ పార్టీలకు చెందిన నాయకులు తమ తమ నియోజకవర్గాలలో ఓటరు నాడి పట్టుకునేందుకు రకరకాల ప్రయత్నాలు చేస్తున్నారు. జెమిలి ఎన్నికలు వస్తే ఏప్రిల్ నెలలో ఎన్నికలు జరుగుతాయన్న పుకార్లు షికారులు కొడుతున్నాయి. దీంతో కాంగ్రెస్ పార్టీ జమిలి ఎన్నికలను వ్యతిరేకించినప్పటికీ, ఆ పార్టీకి చెందిన పలువురు నాయకులు తమకే లాభం చేకూరుతుందని లోలోన సంతోషపడుతున్నారన్న ఊహాగానాలు ఉన్నాయి. ఇప్పటికే కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు నియోజకవర్గాలలో వివిధ రకాల ప్రజా ఆకర్షిత కార్యక్రమాలను చేపడుతున్నారు. జెమిలి ఎన్నికలు వస్తే తాము 6 నుండి 9 నెలల వరకు నియోజకవర్గంలో కార్యకర్తలు అందరిని భరించడం తరచూ సభలు సమావేశాలు నిర్వహించడం ప్రజల మనసుల్లో స్థానం సంపాదించాలంటే పెద్ద మొత్తంలో ఖర్చుతో కూడుకున్న పని అని తలలు బాదుకుంటున్నారు. మరోవైపు ఆశావహులు నియోజకవర్గంలో మరోమారు అధిష్టానం ఆకర్షించే విధంగా కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకున్నట్లు తెలుస్తుంది. పార్లమెంటు ప్రత్యేక సమావేశంలో జమిలి ఎన్నికల నిర్వహణపై బిల్లు వస్తుందా లేదా అన్న అంశంపై వేచి చూడాలి మరి. జెమిలి ఎన్నికలు వస్తే ప్రకటించిన అభ్యర్థులలో కూడా మార్పులు చేటు చేసుకునే ఆస్కారం ఉందని అధికార పార్టీలో కూడా పెద్ద మొత్తంలో చర్చ జరుగుతుందని విశ్లేషకులు తెలుపుతున్నారు. ఏది ఏమైనా ఇప్పుడు ఎన్నికలు నిర్వహించాలన్న నిర్ణయం కేంద్ర ప్రభుత్వం అధీనంలోనే ఉన్నట్లు తెలుస్తుంది. పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు ముగిసే సరికి అభ్యర్థుల గుండెల్లో రైళ్లు పరిగెడుతూనే ఉంటాయి. అప్పటివరకు ఆశావాహులు అభ్యర్థులు వేచి చూడాల్సిందే మరి.

ఐటీఐలో 4వ విడత ప్రవేశాలకు 20 వరకు అవకాశం

నవతెలంగాణ -దుబ్బాక: ఐటీఐలో ప్రవేశాలు పొందగోరు విద్యార్థులు ఈ నెల 20 వరకు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకునేందుకు అవకాశముందని ప్రభుత్వ ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ డి.వెంకటరమణ తెలిపారు. ఈనెల 14 నుండి 20 వరకు నాలుగో విడత దరఖాస్తులు స్వీకరించేందుకు ప్రభుత్వం ఈ గడువును పొడిగించిందన్నారు.అలాగే ఖాళీగా ఉన్న సీట్లకు ఈనెల 20 నుండి 23 ఉదయం 11 గంటలకు వాక్ ఇన్ ఇంటర్వ్యూ లు నిర్వహించడం జరుగుతుందని,ఈ ఇంటర్వ్యూలకు హాజరై వెంటనే జాయిన్ కూడా అవ్వచ్చని చెప్పారు.మరిన్ని వివరాలకు దుబ్బాకలోని ప్రభుత్వ ఐటిఐ కళాశాలను సంప్రదించాలన్నారు.

మన ఊరు-మన బడి పనులకు ప్రాధాన్యత

- ఉప కేంద్రాలు, గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణాలు
- గృహ లక్ష్మి పథకం ఇళ్ల నిర్మాణంలో పారదర్శకత
- ఎన్ఆర్ఈజీఎస్ రూ.51 కోట్ల చెల్లింపులు
- పీఎంజీఎస్ సీసీ రోడ్ల పనులు పూర్తి
- ఇంజనీరింగ్ డే సందర్భంగా నవతెలంగాణతో
- పంచాయతీ రాజ్ ఈఈ జగదీశ్



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

'మన ఊరు-మన బడి' పథకం కింద చేపట్టిన పనుల్ని త్వరిత గతిని పూర్తి చేసేందుకు ప్రాధాన్యత ఇచ్చి పనిచేస్తున్నట్లు పంచాయతీ రాజ్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ జగదీశ్ అన్నారు. 'ఇంజనీర్స్ డే' సందర్భంగా ఆయన నవతెలంగాణ ప్రాంతీయ ప్రతినిధితో ప్రత్యేకంగా మాట్లాడారు. ప్రముఖ సివిల్ ఇంజనీర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య పేరిట నిర్వహించే ఇంజనీర్స్ డే సందర్భంగా ఇంజనీరింగ్ రంగంలో పనిచేస్తున్న వారందరికీ ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. సంగారెడ్డి జిల్లాలో పంచాయతీ రాజ్ విభాగం పరిధిలో వివిధ పథకాల కింద చేపట్టిన నిర్మాణ పనుల ప్రగతి, ప్రభుత్వం మంజూరు చేసిన నిధుల వివరాలను ఆయన నవతెలంగాణకు వివరించారు. ప్రభుత్వం వివిధ శాఖల పరిధిలో చేపట్టాల్సిన పనులకు నిధులు మంజూరు చేసిన వెంటనే టెండర్లు పిలవడం, పనులకు సంబంధించిన అగ్రిమెంట్ చేసి పనులు నిర్ణీత కాలంలో పూర్తి చేసేలా నిరంతరం పర్యవేక్షణ చేయడంతో పాటు క్షేత్ర స్థాయిలో పనుల్ని పరిశీలించి నాణ్యతా ప్రమాణాలు పాటించేలా చర్యలు తీసుకుంటున్న ఈఈ జగదీశ్ ఇంటర్వ్యు వివరాలు ఇలా ఉన్నాయి...

నవతెలంగాణ: పంచాయతీరాజ్ విభాగంలో చేపడుతున్న వివిద పథకాలను వివరించండీ..?

ఈఈ: పంచాయతీరాజ్ పరిధిలో మన ఊరు-మన బడి, నూతన గ్రామ పంచాయతీ భవనాలు, వైద్య ఆరోగ్య శాఖ ఉప కేంద్రాల భవనాల నిర్మాణ పనులు జరుగుతున్నాయి. జాతీయ ఉపాధి హామీ కింద కూలీల వేతనాలు, మెటీరియల్ కాంపోనెంట్, సీసీ రోడ్ల నిర్మాణం, ఎంపీ, ఎమ్మెల్యేల నియోజకవర్గ అభివృద్ధి నిధులతో చేపట్టే పనులు జరుగుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన గృహ లక్ష్మి పథకం కింద లబ్ధిదారులకు ఇళ్ల నిర్మాణ పనులు కూడా పీఆర్ పరిధిలోనే జరగనున్నాయి.

నవతెలంగాణ: మన ఊరు-మన బడి పథకం కింద జరుగుతున్న పనుల ప్రగతి గురించి..?

ఈఈ: ప్రభుత్వ పాఠశాలల్ని కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం 'మన ఊరు-మన బడి, మన బస్తీ-మన బడి' కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. జిల్లాలో 441 స్కూళ్లను మొదటి దశలో ఎంపిక చేశారన్నారు. అందులో 329 స్కూల్స్‌లో స్టేట్ కాంపొనెంట్ కింద 1232 పనులు, ఎంజీఎన్ఆర్ఈజీఎస్ కింద 678 పనులు పంచాయతీ రాజ్ విభాగం పరిధిలో జరుగుతున్నాయి. రూ.120 కోట్ల వ్యయంతో చేపట్టిన పనుల్లో ఇప్పటికే 151 పనుల్ని పూర్తి చేశాం. మిగతా పనులు వివిద దశల్లో ప్రగతిలో ఉన్నాయి. వాటిని త్వరలోనే పూర్తి చేస్తాం.

నవతెలంగాణ: జిల్లాలో గ్రామ పంచాయతీ నూతన భవనాలు, ఉప కేంద్రాల భవనాల నిర్మాణ పనులు జరుగుతున్నాయా..?

ఈఈ: జిల్లాలో స్వంత భవనాలు లేని గ్రామ పంచాయతీలకు నూతన భవనాలు నిర్మించేందుక రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. ఒక్కో భవన నిర్మాణానికి రూ.20 లక్షల చొప్పున నిధులు కేటాయిస్తూ సంగారెడ్డి జిల్లాకు రూ.26.20 కోట్ల నిధుల్ని ప్రభుత్వం కేటాయించింది. జిల్లా వ్యాప్తంగా 130 నూతన గ్రామ పంచాయతీలకు నూతన భవనాల్ని నిర్మించేందుకు పనుల చేసేందుకు టెండర్ల ప్రక్రియ పూర్తయ్యింది. కొన్ని చోట్ల పనులు కూడా జరుగుతున్నాయి. జిల్లాలో వైద్య సేవల్ని విస్తరించడం కోసం ఉప కేంద్రాలకు నూతన భవనాల్ని నిర్మించేందుకు నిధులు మంజూరయ్యాయి. జిల్లాలో 81 ఉప కేంద్రాలకు సొంత భవనాల్ని నిర్మించాలి. వీటి నిర్మాణానికి ఒక్కోదానికి రూ.20 లక్షల చొప్పున జిల్లాకు రూ.16.20 కోట్ల నిధులు మంజూరయ్యాయి. టెండర్లు పూర్తయ్యాయి. వీటి నిర్మాణ పనులు నిర్ణీత గడువులోపు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటాం.

నవతెలంగాణ: ఉపాది కింద చేసిన పనులకు బిల్లుల చెల్లింపులో ఆలస్యం జరుగుతుంది ఎందుకు...?

ఈఈ: జాతీయ ఉపాధి హామీ పథకం కింద మార్చి వరకు జరిగిన పనులకు బిల్లులు చెల్లించబడ్డాయి. రూ.51 కోట్ల నిధులు పేమెంట్ జరిగింది. మిగతా బిల్లుల చెల్లింపు కూడా జరగనుంది. కూలీల వేతనాలు, మెటీరియల్ కాంపోనెంట్ బిల్లుల చెల్లింపులో ఆలస్యమేమీ లేదు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన గృహ లక్ష్మి పథకం కింద చేపట్టే ఇళ్ల నిర్మాణాల్ని కూడా పీఆర్ ఎఈలే పర్యవేక్షించాల్సి ఉంది. మూడు దశల్లో బిల్లులు చెల్లించేందుకు బిల్లులు పారదర్శకంగా చేసేలా చూస్తాం.

నవతెలంగాణ: పీఎంజీఎస్‌వై కింద చేయాల్సిన సీసీ రోడ్ల పనులు పూర్తయ్యాయా..?

ఈఈ: పీఎంజీఎస్‌వై కింద రోడ్ల నిర్మాణ పనులు జరుగుతున్నాయి. 29 సీసీ రోడ్ల పనులు చేపట్టగా ఇప్పటికే 10 పనులు పూర్తయ్యాయి. మిగతా 9 పనులు కూడా గ్రౌండింగ్ దశలో ఉన్నాయి. రూ.7.60 కోట్ల నిధులతో మంజూరైన వంతెనల నిర్మాణ పనులు కూడా జరుగుతున్నాయి. నాబార్డు ఆర్ఐడీఎఫ్ కింద కొన్ని వంతెనల పనులు జరుగుతున్నాయి. బీటీ, సీసీ రోడ్ల పనులు కూడా ప్రగతిలో ఉన్నాయి. వీటితో పాటు ముఖ్యమంత్రి కేసీఆర్ జిల్లాలో పర్యటించిన సందర్భంగా నారాయణఖేడ్ నియోజకవర్గంలోని గ్రామ పంచాతీలకు మంజూరు చేసిన నిధులకు సంబంధించిన పనులు కూడా జరుగుతున్నాయి.

కలెక్టరేట్‌లో దళితబంధు లొల్లి

- కలెక్టర్ ఛాంబర్‌లోకి దూసుకెళ్లిన దళితులు
- ఉద్రిక్తతకు దారితీసిన పరిస్థితి
- చేతులెత్తేసిన కార్యాలయ సిబ్బంది
- డీఎస్పీ, సీఐ జోక్యంతో పరిస్థితి అదుపులోకి





నవతెలంగాణ - మెదక్

పల్లెల్లో మొదలైన దళిత లొల్లి కలెక్టరేట్ వరకు చేరింది. రెండు కులాల మధ్య ఏర్పడిన వివాదం కలెక్టర్ ఛాంబర్‌లోకి దూసుకుపోయే పరిస్థితి నెలకొంది. వందల సంఖ్యలో తరలివచ్చిన దళితులను అడ్డుకోలేక కార్యాలయ సిబ్బంది చేతులెత్తేశారు. ఉద్రిక్తత పరిస్థితులకు దారితీసిన ఈ ఘటన పోలీసుల జోక్యంతో అదుపులోకి వచ్చింది. గురువారం సాయంత్రం మెదక్ కలెక్టరేట్‌లోకి వెల్దుర్తి మండలం కుకునూర్ గ్రామానికి చెందిన దళితులు పెద్ద సంఖ్యలో చేరుకొని దళితబంధు కోసం కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించాలనుకున్నారు. ఇదే సమయంలో అదే గ్రామానికి చెందిన బైరూపులు, బుడుగ జంగాల ప్రజలు తమకు సంబంధించిన సంఘ నాయకులతో కలిసి దళిత బందు కోసం కలెక్టరేట్కు వచ్చారు. మాల, మాదిగ కులానికి చెందిన వర్గం చూస్తుండగానే బుడగ జంగాల సంఘం నాయకులు కలెక్టర్ ఛాంబర్ లోకి వినతి పత్రం ఇచ్చేందుకు వెళ్ళడం జరిగింది. దీంతో ఆగ్రహించిన ప్రత్యర్థి వర్గం పెద్ద సంఖ్యలో కలెక్టర్ ఛాంబర్ లోకి దూసుకెళ్లారు. ఆ దాటికి అక్కడ ఉన్న సెక్యూరిటీ, సిబ్బంది డోర్ లను మూసివేశారు. ఛాంబర్ బయట బైఠాయించి ఆందోళన చేపట్టగా సమాచారం అందుకున్న డీఎస్పి ఫణీంద్ర, సీఐ లు, పోలీసు సిబ్బంది ఆందోళన కారులకు నచ్చజెప్పి పరిస్థితిని అదుపు చేశారు.

మేమే అసలైన దళితులం

మాది వెల్దుర్తి మండలం కుకునూర్ గ్రామం. మా గ్రామంలో మాల, మాదిగ కులాలకు చెందిన అసలైన దళితులము తామే అని తెలిపారు. గ్రామంలోని బైరూప్ లుయ్, బుడుగు జంగాలు క్రిస్టియన్ మిషనరీ లో కలిసి దళితులమంటూ దళిత బందు కోసం ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఈ విషయమై ప్రశ్నించినందుకు దాడి చేశారన్నారు. నిజమైన దళితులమైన తమకు న్యాయం చేయాలని, బుడుగ జంగాలకు ఉన్న ఎస్సీ సర్టిఫికెట్ ను క్యాన్సల్ చేయాలని డిమాండ్ చేశారు.

దాడికి పాల్పడుతున్న మాల మాదిగలు

కుకునూర్ గ్రామంలోని బుడగ జంగాలపై మాల మాదిగ కులస్తులు దళిత బంధు కోసం దాడికి పాల్పడుతున్నట్లు బెడ బుడుగా జంగం రాష్ట్ర అధ్యక్షులు చింతల రాజలింగం తెలిపారు. దళితబంధులో 50 కులాలకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ఈ విషయమై ఇప్పటికే ఆ గ్రామంలో పరస్పరం కేసులు పెట్టారని తెలిపారు. దాడుల్లో ప్రాణాలు పోతే బాధ్యతా ఎవరు వహిస్తారనే ఉద్దేశ్యంతో కలెక్టర్ ను కలిసేందుకు రావడం జరిగిందన్నారు. కలెక్టరేట్ లో సైతం వందల మంది దళిత బందు కోసం వచ్చి దాడులు చేస్తున్నారన్నారు. ఆయనతో బుడగ జంగాల నాయకులు మోహన్, అశోక్, బుజంఘం, సీతారాం, నర్సింలు డిగ్రీ, సుధాకర్, శివరాములు, రమేష్ ఉన్నారు.

చాలెంజ్‌గా విధులు నిర్వహించాలి

నవ తెలంగాణ సిద్దిపేట అర్బన్

ప్రతి ఒక్క అధికారి చాలెంజ్‌గా తీసుకొని ఎన్నికల విధులు నిర్వహించాలని సీపీ ఎన్.శ్వేత సూచించారు. రాబోవు ఎన్నికల సందర్భంగా రూట్ అధికారులకు, పోలీస్ అధికారులకు, సిబ్బందికి సీపీ ఆఫీస్‌లో పారదర్శకంగా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడానికి తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. అడిషనల్ డీసీపీ అడ్మిన్ అందె శ్రీనివాసరావు, ఏసీపీలు రమేష్, సతీష్, సురేందర్ రెడ్డి, చంద్రశేఖర్, రవీందర్ రాజు, సీఐలు కృష్ణారెడ్డి, రవికుమార్, భాను ప్రకాష్, చేరాలు, కృష్ణ, బిక్షపతి, జాన్ రెడ్డి, జానకిరామ్ రెడ్డి, కమలాకర్, సత్యనారాయణ రెడ్డి, కిరణ్, రఘుపతి రెడ్డి, గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి ఉత్తమ అవార్డు అందుకున్న బొంపల్లి సర్పంచ్

నవతెలంగాణ మిరుదొడ్డి: స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామ పురస్కార కార్యక్రమంలో భాగంగా అక్బర్పేట భూంపల్లి మండలం భూంపల్లి గ్రామాన్ని ఉత్తమ జిల్లా అవార్డు పొందారు. రాములు, ఆత్మ కమిటీ చైర్మన్ భాస్కర చారి జెడ్పిటిసి లక్ష్మీ లింగం, వైస్ ఎంపీపీ పోలీసు రాజులు, ఎంపిటిసి ఉమారాణి బాల గౌడ్ తో పాటు అధికారులు ఎంపీడీవో రాజిరెడ్డి ఎపిఎం కృష్ణ రెడ్డి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ కృషితో అభివృద్ధి

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

సీఎం కేసీఆర్ చొరవతో మూడో వార్డులో అండర్ డ్రైనేజీ పనులు వేగంగా జరుగుతున్నాయని వార్డు కౌన్సిలర్ మరికంటి వరలక్ష్మి కనకయ్య ముదిరాజ్ అన్నారు. గురువారం వార్డులో అండర్ డ్రైనేజీ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. కదుల్లా ఎల్లేశం,శ్రీరాం మల్లేశం పాల్గొన్నారు.

డ్రైవింగ్ లైసెన్స్‌ల అందజేత

నవతెలంగాణ-నంగునూరు: నంగునూరు మండలం తిమ్మాయిపల్లి గ్రామానికి చెందిన యువతీ యువకులకు లెర్నింగ్ డ్రైవింగ్ లైసెన్సులు గురువారం అందజేశారు. మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో 70 మందికీ అందించారు. మంత్రి క్యాంపు కార్యాలయంలో భోజనం పెట్టి ఇంటికి పంపించారు.ఈ బీఆర్ఎస్వీ నంగునూరు మండల అధ్యక్షుడు గోవిందారం రవి,బీఆర్ఎస్వీ మండల సోషల్ మీడియా కన్వీనర్ గోవిందారం బాలకృష్ణ , సర్పంచ్ ఎలా లత కృష్ణ, మాజీ ఎంపీటీసీ కలకుంట్ల నర్సింలు జంగిటి స్వామి, బీఆర్ఎస్వీ ఉపాధ్యక్షులు నరేష్ యాదవ్, మహేందర్ రెడ్డి, భానుచందర్, రవి తదితరులు పాల్గొన్నారు.

పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

నవ తెలంగాణ రాయపోల్: పురుగుల మందు సేవించి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన రాయపోల్ మండలం ఎల్కల్ గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. బేగంపేట పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. రాయపోల్ మండల పరిధిలోని ఎల్కల్ గ్రామానికి చెందిన పిట్ల విజయ్ (34) వ్యవసాయం చేసుకుం టూ జీవనం సాగిస్తూ ఉండేవాడు.తనకున్న వ్యవసా య పొలంలో వ్యవసాయం చేసుకుంటూ, పెట్టుబడి వ్యవసాయం కోసం బోర్లు వేయగా అప్పులు ఎక్కువయ్యాయి. అప్పులు ఎలా తీర్చాలో మార్గం కనబడక తరచు కుటుంబ సభ్యులతో బాధపడుతుం డేవాడు. తీవ్ర మానసికవేదనకు గురై జీవితం మీద విరక్తి చెంది బుధవారం ఇంట్లో ఎవరు లేని సమయంలో పురుగుల మందు సేవించాడు. గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం తెల్లవారుజా మున శ్రీను మృతి చెందాడు. శ్రీను భార్య పిట్ల విజయ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అరుణ్ తెలిపారు.

పలువురికి సతీష్ రెడ్డి పరామర్శ

నవతెలంగాణ- దుబ్బాక: దుబ్బాకకు చెందిన మండల నర్సింలు కుమారు డు రిత్విక్ అనారోగ్యంతో మరణించిన విషయం తెలు సుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సోలిపేట సతీ ష్‌రెడ్డి గురువారం నర్సింలు కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఆర్థిక సాయం అందజేశారు. రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ ఆస (పి ప్పరి) నర్సింలును పరామర్శించారు. 13వ వార్డు కౌ న్సిలర్ ఆస సులోచన స్వామి, బిఆర్ఎస్ నాయకులు ర్యాకం శ్రీరాములు, ఆస రాజశేఖర్,తునికి సురేష్, పెంటి కిషన్, స్వామి, శ్రీకాంత్ పలువురున్నారు.

సీఎంఆర్‌ఫ్ చెక్కు అందజేత

నవ తెలంగాణ కొండపాక: సీఎం సహాయ నిధి నిరుపేదలకు వరమని బీఆర్ఎస్ పార్టీ నాయకులు అంబటి బాల చందర్ గౌడ్ అన్నారు. మండల కేంద్రమైన కొండపాక గ్రామానికి చెందిన అంబటి శిరీష కి 60000, రూపాయలు మరియు ఉతకం సుగుణ 22500' మరియు %వీ%. నారాయణ 32500,రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేశారు. సింగటం రాములు గౌడ్, మారమైన రాములు గౌడ్, ఆదినారాయణ గౌడ్,కిషన్ గౌడ్, పోతుగంటి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

ఎస్సీ వర్గీకరణ బిల్లును వెంటనే పార్లమెంటులో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా గత ఆరు రోజులుగా రిలే నిరాహార దీక్షలు జరుగుతున్న విషయం విధితమే. అయితే గురువారం స్థానికంగా చేపట్టిన దీక్షలను పెద్ద గీత మాదిగ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఈనెల 18 నుంచి జరిగే ప్రత్యేక పార్లమెంటు సమావేశాలలోనే ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ పోరాటానికి కట్టుబడి ఉన్నామంటున్న బీజేపీ.. కాలయాపన చేయకుండా సత్వరమే పార్లమెంటులో బిల్లు పెట్టాలన్నారు. లేకపోతే మాదిగల సత్తా ఏమిటో చూపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ముక్కగల్ల కవిత మాదిగ,సడాకుల కృష్ణ మాదిగ, గంగేరి శ్రీనివాస్ మాదిగ, ముత్తరగల్ల రాజు, బ్యాతోల్ అశోక్, పల్లవి, అనితా, సంతోష, మెహన, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

కల్లుగీత కార్మికులందరికీ టీఎఫ్‌టీ లైసెన్సులు ఇవ్వాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

అర్హులైన గీత కార్మికులందరికీ టీఎఫ్‌టీ లైసెన్సులు మంజూరు చేయాలని ఉమ్మడి మెదక్ జిల్లా ప్రొబిహిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ హరికిషన్‌కి తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఆశన్న గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. రమేష్ గౌడ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జంగన్న గౌడ్ మాట్లాడుతూ.. గత రెండేండ్ల నుంచి కల్లుగీత కార్మికులు టీఎఫ్‌టీ లైసెన్సుల కోసం దరఖాస్తు చేసుకుంటున్నప్పటికీ.. ఎక్సైజ్ అధికారులు లైసెన్సులు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. ఈత చెట్లను మంజూరు చేసి ఇప్పటివరకు పెండింగ్లో ఉన్న అన్ని లైసెన్సులను వెంటనే ఇవ్వాలని కోరారు. జిల్లాలో 133 సొసైటీల సభ్యులకు గుర్తింపు కార్డులు మంజూ రు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు కృష్ణ గౌడ్ మల్లేశం గౌడ్, సత్యనారాయణ గౌడ్, చంద్రశేఖర్ గౌడ్, వీరేశం గౌడ్, సంగమేష్ గౌడ్ పాల్గొన్నారు.

సీడీపీఓ కార్యాలయాల ముట్టడి

⇨ పలుచోట్ల తీవ్ర ఉద్రిక్తత, తోపులాటలు ⇨ పోలీసుల అడ్డగింత









నవతెలంగాణ-సదాశివపేట

సమస్యల పరిష్కారానికి అంగన్వాడీలు గత కొన్ని రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించక పోవడంతో.. గురువారం సీడీపీఓ కార్యాలయ ముట్టడి చేపట్టారు. పెద్ద ఎత్తున కార్యాలయ ప్రాంగణం వద్దకు చేరుకుని లోపలికి వెళ్లడానికి ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో ఆయా కార్యాలయాల వద్ద తీవ్ర ఉద్రిక్తత నెలకొన్నది. కాగా పలు చోట్ల నిరసనకారులకు, పోలీసులకు మధ్య తోపులాట కూడా జరిగింది. కాగా ప్రభుత్వం తన మొండి వైఖరి వీడి.. సమస్యలను పరిష్కరించేంత వరకు సమ్మెను విరమించబోయేది లేదని వారు స్పష్టం చేశారు.

సీడీపీఓ కార్యాలయ ముట్టడిలో సీపీఐ(ఎం) నాయకులు గొల్లపల్లి జయరాజు, సీఐటీయూ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బీరం మల్లేశంలు వేర్వేరుగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో సుమారు 70 వేల మంది అంగన్వాడీ ఉద్యోగులు పనిచేస్తున్నారని.. గత 45 ఏండ్లుగా వాళ్లు విధులు నిర్వహి స్తున్నా కనీసం వేతనాలు లేవన్నారు. వారికి కనీస వేతనం, పెన్షన్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత తదితర చట్టబద్ధ సౌకర్యా లు ఏవి రాష్ట్ర ప్రభుత్వం నేటికీ కల్పించడం లేదని మండిప డ్డారు. తమిళనాడు, కర్నాటక, పశ్చిమ బెంగాల్, కేరళ, అస్సాం, తదితర రాష్ట్రంలో హెల్త్ కార్డులు, రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్, పండగ బోనస్, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ వంటి సౌకర్యాలు అమలు చేస్తున్నారని.. ఇక్కడ మాత్రం కనీస వేతనానికే గతి లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి.. వారికి కనీసం వేతనం రూ.26వేలు ఇవ్వాలన్నారు. ఐసీడీఎస్‌కు బడ్జెట్ పెంచి బలోపేతం చేయాలని, పక్కా భవనాలు మౌలిక వసతులు కల్పించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు పది లక్షలు, హెల్పర్లకు ఐదు లక్షలు, వేతనంలో సగం పెన్షన్ నిర్ణయించాలని, ప్రమాద బీమా సౌకర్యం 5 లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు. లేని యెడల జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ప్రవీణ్, సీఐటీయూ నాయకులు యాదగిరి, బాబురావు, అంగన్వాడి యూనియన్ జిల్లా అధ్యక్షులు శశికళ, ప్రాజెక్టు అధ్యక్ష కార్యదర్శులు ఏసుమని నాగరాణి లక్ష్మి ఇందిరా మరాంబ, విజయలక్ష్మి అరుణ, లక్ష్మి, తదితర టీచర్స్ ఆయాలు పాల్గొన్నారు.

నారాయణఖేడ్‌రూరల్ : అంగన్వాడి టీచర్లను, ఆయాలను పర్మినెంట్ చేయాలని సీఐటీయూ జిల్లా మాజీ అధ్యక్షులు ఎ.మాణిక్యం డిమాండ్ చేశారు. ఖేడ్‌లోని సీడీపీఓ కార్యాలయ ముట్టడిలో ఆయన పాల్గొని మాట్లాడారు. అంగన్వాడీ టీచర్లకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. నిత్య సరుకులు ధరలు, ఇంటి అద్దెలు, గ్యాస్ ధరలు, కూరగాయల ధరలు పెరిగాయని ఇప్పుడు ఇచ్చే జీతం సరిపోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వారిని పర్మనెంట్ చేయాలని, ఈఎస్ఐ,పీఎఫ్ సౌకర్యాలు కల్పించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ 10 లక్షల రూపాయలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ఒకవేళ ప్రభుత్వం స్పందించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ అంగన్వాడీల సమ్మెకు కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు వినోద్ పటేల్, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్దతు తెలిపారు. ఈ ముట్టడలో సీఐటీయూ డివిజన్ కార్యదర్శి ఎస్ చిరంజీవి, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కొతారి నర్సింలు, యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు నాగేశ్వరి, వీణకుమారి, శాంతాబాయి స్వరూప, అనురాధ, సత్య నిర్మల, లక్ష్మి, పుణ్యవతి, శ్యామల, పద్మ, అనిత,బాలమణి, యాదమ్మ, స్వరూప, తదితరులు పాల్గొన్నారు.

జహీరాబాద్ : తమ సమస్యలను పరిష్కరించేంతవరకు అధికారులను కార్యాలయంలోకి వెళ్ళనివ్వబోమని జహీరాబాద్‌లోని సీడీపీఓ ఎదుట అంగన్వాడీలు నిరసనకు దిగారు. తమకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. దీంతో పోలీసుల సహకా రంతో అధికారులు కార్యాలయాల్లోకి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ ముట్టడిలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కే.రాజయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంగన్వాడీలతో పెట్టుకున్న ఏ ప్రభుత్వం మనుగడ సాధించలేదని.. ఈ ప్రభుత్వం కూడా మనుగడ సాధించబోదన్నారు. గత కొన్ని రోజులుగా సమ్మె చేస్తున్నా స్పందించకపోవడం పోయి.. సమ్మెను విచ్ఛినకరం చేయాలనుకోవడం సిగ్గుచేటన్నారు. రాష్ట్రంలో సుమారు 70 వేల మంది అంగన్వాడీ ఉద్యోగులు పని చేస్తున్నారని.. వారంతా బడుగు, బలహీనవర్గాలకు చెందినవారే అన్నారు. కొన్నేండ్లుగా వారు సేవలందిస్తున్నా.. కనీస వేతనం చెల్లించకపోవడం అన్యాయమన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి.. వారికి కనీస వేతనం, పెన్షన్, ఈఎస్ ఐ, ఉద్యోగ భద్రత తదితర చట్టబద్ధ సౌకర్యాలు కల్పించా లన్నారు. లేని పక్షంలో ఈ ప్రభుత్వం పైన పెద్ద ఎత్తున పోరాటం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహి పాల్, అంగన్వాడి యూనియన్ నాయకులు శోభ, నాగమణి, అంజమ్మ, అమృత, గోరమ్మ షాహీదా, అనురాధ, సబితా, మల్లమ్మ పాల్గొన్నారు.

జోగిపేట : అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని గత నాలుగు రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్నా.. ప్రభుత్వం స్పందించకపోవడం సిగ్గుచేటని, వారిని బెదిరించి సెంటర్లో తాళాలు పగలగొట్టడం సమంజసం కాదని సీఐటీయూ ఆందోల్ డివిజన్ కార్యదర్శి డి. విద్యాసాగర్ అన్నారు. ఈ సందర్భంగా గురువారం జోగిపేట ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయాన్ని ముట్టడించారు. అనంతరం విద్యాసాగర్ మాట్లాడుతూ.. సమస్యలు పరిష్కరించాల్సిన ప్రభుత్వ అధికారులు అంగన్వాడి సెంటర్‌ల తాళాలు పగలగొట్టి బెదిరించడం, భయభ్రాంతులకు గురి చేయడం దారుణమన్నారు. తక్షణమే ప్రభుత్వం సమస్య పరిష్కారం కోసం ఆలోచించాలని లేనిచో సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సెంటర్ తాళం పగలగొట్టిన వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకులు మంగమ్మ, ఇందిరా, శెకమ్మా అరుణ, జయమ్మ, బాలమణి, ఈశ్వరమ్మ, సాయమ్మ స్వరూప, లలితమ్మ, స్వప్న, యశోద, హిమబిందు, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.



మాజీ ఎంపీ సురేష్ షెట్కార్ మద్దతు..

ఖేడ్‌లో అంగన్వాడీల సమ్మెకు పీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు, మాజీ ఎంపీ సురేష్ షెట్కర్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంగన్‌వాడీలను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని, అలాగే పెన్షన్ ,ఈఎస్ఐ, రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు పది లక్షలు హెల్పర్లకు ఐదు లక్షలు చెల్లించాలన్నారు. అదేవిధంగా వేత నంలో సగం పెన్షన్ ఇవ్వాలని, ప్రమాద బీమా సౌకర్యం 5 లక్షల ఇవ్వాలని, వేతనంలో సగం పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యువ నేత సాగర్ షేట్కార్, సీఐటీయూ నాయకులు చిరంజీవి, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మాణిక్యం, నారాయణఖేడ్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాహిర్ అలీ, ఖేడ్ నియోజికవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు సాయిలు తదితరులు పాల్గొన్నారు.





త్వరలో పటాన్‌చెరుకి బాబా రాందేవ్ రాక

పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

హరిద్వార్‌లో పతాంజలి సంస్థ సీఈవో బాలకృష్ణతో భేటీ



నవతెలంగాణ-పటాన్‌చెరు

యోగా గురువు బాబా రాందేవ్ త్వరలోనే పటాన్‌చెరులో పర్యటించనున్నట్టు పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. హరిద్వారంలోని పతాంజలి సంస్థ సీఈవో బాలకృష్ణతో గురువారం ఎమ్మెల్యే భేటీ అయ్యారు. ఈ సంద ర్భంగా పటాన్‌చెరు పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న యోగ కేంద్రం వివరాలను ఆయనకు వివరించారు. మినీ ఇండియాగా పేరొందిన పటాన్‌చెరు నియోజకవర్గంలో దేశంలోని అన్ని రాష్ట్రాల ప్రజలు జీవనం కొనసాగిస్తున్నారన్నారు. వివిధ కార్యక్రమాల ద్వారా యోగ ప్రాముఖ్యతను ప్రజలకు వివరించడం జరుగు తోందన్నారు. నియోజకవర్గ స్థాయిలో అందరికీ ఉపయోగపడేలా యోగా కేంద్రాన్ని నిర్మిస్తున్నామన్నారు. యోగా కేంద్రం ప్రారంభోత్సవానికి బాబా రాందేవ్ ముఖ్య అతిథిగా హాజరు కావాలని విజ్ఞప్తి చేయగా.. ఇందుకు వారు సానుకూలంగా స్పందించా రన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, ఎమ్మెల్యే సోదరుడు, సీనియర్ నాయకులు మధుసూదన్ రెడ్డిలు పాల్గొన్నారు.

రెగ్యులరైజ్ చేయాలని ప్రభుత్వ విప్‌కు సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల వినతి



నవతెలంగాణ జిన్నారం

తమను వెంటనే రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ శంబీపూర్ రాజుకు సమగ్ర శిక్ష అభియాన్ కాంట్రాక్టు ఉద్యోగులు వినతి పత్రం అందజేశారు. ఆయన కార్యాలయంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిసి.. తమ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. సమస్యల సాధనకు గత 11 రోజులుగా నిరవధిక సమ్మెను చేస్తున్నట్టు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షుడు శేషాద్రి, ఎంఐఎస్ కోఆర్డినేటర్ శైలజ, సీఆర్పీలు రజిత భాస్కర్, వేణు, మురళి, భాస్కర్, పిటిఐ నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్డినెన్సు ఫ్యాక్టరీలో నేటి నుంచి స్పోర్ట్స్ ఈవెంట్

నవతెలంగాణ-కంది

మండలంలోని ఎద్దు మైలారం గ్రామ శివారులో గల ఆర్డినెన్సు ఫ్యాక్టరీలోని సారథ్ స్టేడియంలో నేటి నుండి 17వ తేదీ వరకు క్రీడోత్స వాలను నిర్వహి స్తున్నట్టు ఆ ఫ్యాక్టరీ చీఫ్ జనరల్ మేనేజర్ సుధాకర్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆర్మ్డ్ వెహికిల్స్ నిగమ్ లిమిటెడ్(ఏవీఎన్ఎల్) ఆధ్వర్యంలో ఈ స్పోర్ట్స్ ఈవెంట్ జరుగుతున్నదన్నారు. హాకీ, బాడ్మింటన్, వాలీబాల్ క్రీడా పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ క్రీడల్లో రక్షణ రంగ ఉత్పత్తుల సంస్థ అయిన ఏవిఎన్ఎల్, ఇతర సంస్థలైన హెచ్‌వీఎఫ్, ఈఎఫ్ఏ-అవధి, ఎంటీపిఎఫ్-అంబర్ నాథ్, విఎఎజే- జబల్‌పూర్‌లకు చెందిన క్రీడాకారులు, ప్రతినిధులు పాల్గొంటా రన్నారు. క్రీడోత్సవాల ప్రారంభ కార్యక్రమానికి ఆర్డినెన్సు ఫ్యాక్టరీల చీఫ్ మేనేజింగ్ డైరెక్టర్ సంజయ్ ద్వివేది, ఏవీఎన్ఎల్ డబ్ల్యూడబ్ల్యూఏ చైర్‌పర్సన్ రష్మి ద్వివేది పాల్గొంటారనాన్నరు. కాగా క్రీడోత్సవాల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తయినట్టు సీజీఎం తెలిపారు.

హరితహారంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలి



నవతెలంగాణ-అమీన్‌పూర్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా చేపట్టిన తొమ్మిదో విడత హరితహారంలో ప్రతీ ఒక్కరు భాగస్వాములై విజయవంతం చేయాలని మున్సిపల్ చైర్మెన్ తుమ్మల పాండురంగారెడ్డి కోరారు. మున్సిపల్ పరిధిలోని 24వ వార్డు రాఘవేంద్ర కాలనీ, 12వ వార్డు జయలక్ష్మి నగర్ కాలనీ, 10వ వార్డ్ సాయి కాలనీ, 9వ వార్డ్ ఐటిడబ్ల్యూ సిగ్నోడ్ కాలనీలో స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రజలకు గురువారం మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత తొమ్మిదేండ్లుగా ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో హరితహారం కార్యక్రమం విజయవంతంగా నిర్వహిస్తున్నామన్నారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించడం తోపాటు.. ఖాళీ స్థలాలు పచ్చదనం పెంపొందించేందుకు మొక్కలు పెంచాలని విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ వ్యాప్తంగా ప్రతి కాలనీలో హరితహారం కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమాల్లో, కౌన్సిలర్లు కల్పన ఉపేందర్ రెడ్డి, బోయిని బాలమణి బాలరాజు, ప్రమోద్ రెడ్డి, కొల్లూరి మల్లేష్, కవిత శ్రీనివాస్ రెడ్డి, యూసుఫ్ కోఆప్షన్స్ సభ్యులు యునుస్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దాస్ యాదవ్, శేఖర్,మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా హిందీ భాషా దినోత్సవం



నవతెలంగాణ-మునిపల్లి

మండలంలోని ఆయా ఉన్నత పాఠశాలల్లో గురువారం హిందీ భాషా దినోత్సవాన్ని ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా మండలంలోని బుదేరా, తాటిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో హిందీ భాష యొక్క ఔన్నత్యాన్ని చాటి చెబుతూ విద్యార్థులు వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహిం చారు. అదేవిధంగా విద్యార్థులకు చిత్రలేఖనం వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపా ధ్యాయులు సుమతి, హిందీ భాషో పాధ్యాయులు రాజేశ్వరరావు, కవిత, దుర్గయ్య, రమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



ఐడీఎబొల్లారం : మున్సిపాల్టీ పరిధిలోని జాయ్ ఇంటర్నేషనల్ స్కూల్లో హిందీ దివస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో హిందీ బోధించే ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో పాఠశాల సహ వ్యవస్థాపకులు, ప్రిన్సిపాల్ స్మిత భోగరాజు మాట్లాడుతూ.. దేశభాష రాజభాష అయిన హిందీని ప్రతి ఒక్కరు నేర్చుకోవాలని సూచించారు. యావత్ భారత దేశంలో ఏ రాష్ట్రానికి వెళ్లిన హిందీ కచ్చితంగా మాట్లాడవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ నాగమణి,పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

చంద్రబాబు నాయుడును వెంటనే విడుదల చేయాలి



నవతెలంగాణ-గుమ్మడిదల

టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడును వెంటనే విడుదల చేయాలని ఆ పార్టీ మండలాధ్యక్షుడు సిహెచ్ రామా గౌడ్ డిమాండ్ చేశారు. గుమ్మడిదల మండల కేంద్రంలో గురువారం విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.. అధికారం వైఎస్సార్ సీపీ నాయకులు చంద్రబాబును రాజకీయంగా ఎదుర్కోలేక అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపారని ఆరోపించారు. టీడీపీ భిక్షతో రాజకీయ దురుంధూరులైన కొందరు.. చంద్రబాబు అరెస్టుపై స్పందించకపోవడం సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత అధ్యక్షుడు పోర్చుగారి శ్రవణ్ రెడ్డి, నరేష్, వివిషన్, రామ్‌రెడ్డి తదితరులు ఉన్నారు

నేడు అమీన్‌పూర్ మండల సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-అమీన్‌పూర్

మండల పరిషత్ సమావేశ మందిరంలో నేడు మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహిస్తున్నట్టు ఎంపీడీఓ మల్లేశ్వర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు ఈర్ల దేవానంద్ అధ్యక్షతన నిర్వహించే ఈ సమావేశానికి వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు సకాలంలో హాజరుకావాలని కోరారు. ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు సకాలంలో హాజరై సమావేశంలో పాల్గొనాలని సూచించారు.

సైబర్ నేరాలపై '1930'కి ఫిర్యాదు చేయండి



నవతెలంగాణ-సంగారెడ్డి

సైబర్ నేరాలకు గురైతే.. వెంటనే 1930 నెంబర్‌కు ఫిర్యాదు చేయాలని జిల్లా ఎస్పీ ఎం.రమణ కుమార్ తెలిపారు. మంత్లీ క్రైమ్ రివ్యు మీటింగ్‌లో భాగంగా జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో పోలీస్ అధికారులతో నెల వారి నేర సమీక్షా సమావేశాన్ని గురువారం నిర్వహిం చారు. పోలీస్ స్టేషన్లలో పెండింగ్‌లో (అండర్ ఇన్వెస్టిగేషన్) ఉన్న గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల వివరాలు ఎస్పీ అడిగి తెలుసుకున్నారు. నాణ్యమైన దర్యాప్తును త్వరితగతిన పూర్తి చేసి, నేరస్తులను న్యాయస్తానం ముందు హాజరు పరచాలని ఎస్‌హెచ్‌ఓలకు సూచించారు. ప్రతీ కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ చేస్తూ, కేసుల ఛేదనకు ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఉండాల న్నారు. నేరస్థలాన్ని సందర్శించినప్పుడు నేర స్థల చిత్రాలు డిజిటల్ కెమెరాలో తీయించాలని, ఆ ఫోటోగ్రఫీ నేరవిచారణకు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చొరవ చూపాలని, రోడ్డు ప్రమాదాలు అధికంగా జరుగుతున్న ప్రాంతాలను బ్లాక్‌స్పాట్‌లుగా గుర్తించి.. తగు ప్రమాద నివారణ చర్యలు తీసుకోవాలన్నారు. నేషనల్ హైవేలకు కలిసే అప్రోచ్ రోడ్లపై స్పీడ్ బ్రేకర్స్ వేయించడం, హైవే రోడ్డు వ్యూ క్లియర్ లేకుండా అప్రోచ్ రోడ్లకు అడ్డుగా వున్న చెట్లను, పొదలను తొలగించే విధంగా చూడాలని ఎస్‌హెచ్‌ఓలకు సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు హైవే గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. మోటార్ సైకిల్ నడిపే వ్యక్తితో పాటు వెనకాల కూర్చున్న వ్యక్తి కూడా తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని, అలాంటి పక్షంలో తల్లిదండ్రులు శిక్షార్హులు అవుతారన్నారు. గంజాయి అక్రమ సాగు లేదా సరఫర పై ఉక్కుపాదం మోపాలని, ఎవరైనా గంజాయిని సాగు లేదా సరఫరా, నిల్వ చేసినా ఆ వ్యక్తులపై చట్టరిత్యా తగు చర్య తీసుకోవాలని, రిపీటేడ్ అఫెండర్స్ పై పిడియాక్ట్ నమోదు చేయాలన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి అక్రమ మద్యం, డీజిల్, పెట్రోల్ రవాణాలను అరికట్టాలన్నారు. అలాగే సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. వర్టికల్ పనీతిరులో మెరుగైన ప్రదర్శన కనబరిచి, జిల్లాను ముందు వరుసలో నిలపాలని, ఎస్‌హెచ్‌ఓలకు సూచించారు. ఆయా వర్టికల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందికి, అధికారులకు రివార్డులు అందించడం జరుగుతుందన్నారు. జిల్లాలో నేరాల అదుపునకు తమతమ సబ్-డివిజన్ లలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్స్ నిర్వహించాలని, ధృవపత్రాలు లేని వాహనాలను, అనుమానితులను అదుపులోకి తీసుకోవాలని డీఎస్పీలకు సూచించారు. ఈ నేర సమీక్షా సమావేశంలో సంగారెడ్డి డీఎస్పీ రమేష్ కుమార్, జహీరాబాద్ డీఎస్పీ రఘు, నారాయణఖేడ్ డీఎస్పీ వెంకట్ రెడ్డి, పటాన్‌చెరు డీఎస్పీ పురుషోత్తం, డీసీఆర్‌బీ డీఎస్పీ బాలాజీ, ఇన్‌స్పెక్టర్ బి.రమేష్, ఎస్‌బి. ఇన్‌స్పెక్టర్ శివలింగం, జిల్లా సిఐలు మరియు ఎస్ఐలు, తదితరులు పాల్గొన్నారు.



నరోత్తంను సన్మానించిన నియోజకవర్గ పాస్టర్లు

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ నియోజకవర్గ మెథడిస్ట్ సూపరడెంట్ సెక్రటరీ, జహీరాబాద్ నియోజకవర్గ పాస్టర్లు అందరు కలిసి ఎస్సీ కార్పొరేషన్ చైర్మెన్‌గా ఇటీవలే నియమితులైన వై. నరోత్తంను గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డిఎస్ జాన్‌వెస్లీ మాట్లాడుతూ.. జహీరా బాద్ ప్రాంతానికి చెందిన నరోత్తం.. ఎస్సీ కార్పొరేషన్ చైర్మెన్‌గా పదవి బాధ్యతలు చేపట్టడం హర్షించదగ్గ విషయ మన్నారు. కార్యక్రమంలో జహీరాబాద్ మెథడిస్ట్ సెక్రటరీ రవి, పాస్టర్లు, ఇజ్రాయేల్, జర్మీ అబ్రహం, రాజు, సుందర్ రాజ్, విజయచేంద్ర,సామెల్,దిలీప్ తదితరులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబాలకు విక్రంరెడ్డి సాయం

నవతెలంగాణ-జిన్నారం

మండల పరిధిలోని మంగంపేట గ్రామంలో వేర్వేరు ఘటనల్లో గాయపడ్డ పుష్పమ్మ, హర్షద్ బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తనయుడు గూడెం విక్రం రెడ్డి రూ.10,000 చొప్పున ఆర్థిక సాయాన్ని అందించినట్లు గ్రామ సర్పంచ్ ప్రశాంతి నరేందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మంగంపేట గ్రామానికి చెందిన బాధిత కుటుంబీకులు కట్ట పుష్పమ్మ మహ్మద్ హర్షద్ కుటుంబ సభ్యులు, గ్రామ సర్పంచ్ ప్రశాంతి నరేందర్, ఉప సర్పంచ్ నక్క నాగరాజు, నాయకులు లక్ష్మన్ రావు, బిఆర్ఎస్ విలేజ్ ప్రెసిడెంట్ వెంకటేష్,ఆదర్శ కుమార్,రాజు మల్లేష్ ,కుమ్మరి దాస్, మల్లేష్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఐఐసీటీని సందర్శించిన గీతం ఫార్మసీ విద్యార్థులు



నవతెలంగాణ-పటాన్‌చెరు

గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీలోని ఎం.ఫార్మసీ, బి.ఫార్మసీ విద్యార్థుల బృందం గురువారం తార్నాకలోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ (ఐఐసీటీ)ని సందర్శించింది. అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ పి. హైమా, డాక్టర్ పి.గోపీనాథ్ నేతృత్వంలో విద్యార్థుల బృందం మనదేశంతో పాటు దక్షిణాసియాలోనే జాతీయ మోల్ బ్యాంక్‌ను కలిగి ఉన్న తొలి ఇన్‌స్టిట్యూట్‌గా ప్రసిద్ధి చెందిన సీఎస్ఐఆర్-ఐఐసీటీని సందర్శించింది. ఇక్కడ 16 మిలియన్ల అణువులను ఘన, ద్రవ రూపాలలో మైనస్ 20 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత వద్ద, క్రయోజెనిక్ పరిస్థితులనుఉపయోగించి నిల్వ చేయగల సామర్థ్యం ఉంది. కరోనా వైరస్ మహమ్మారి సమయంలో కోవాక్సిన్ కనుగొనడంతో పాటు ఎయిడ్స్ చికిత్స కోసం ఔషధాల అభివృద్ధితో ఐఐసీటీ గణనీయమైన కృషి చేసిన విషయం విధితమే. ఈ సందర్భంగా గీతం ఫార్మసీ విద్యా ర్థులు, శాస్త్రవేత్తలు డాక్టర్ సి.రామకృష్ణ, డాక్టర్ నవీన్లతో సంభాషిం చారు. సీ-హార్స్ మెషిన్, కన్ఫోకల్ మైక్రోస్కోప్, ఫ్లో సైట్రోమీటర్, సెల్ కల్చర్ ల్యాబ్, వెట్ ల్యాబ్, ఎనలిటికల్ లాబొరేటరీలతో సహా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన వివిధ ప్రయోగశాలలను కూడా విద్యార్థి బృందం సందర్శించి, వాటి పనితీరు గురించి తెలుసుకున్నారు. ఐఐసీటీ సందర్శన విద్యార్థుల కెరీర్ అవకాశాలకు ఉపయోగపడడమే గాక, మంచి సమాచారాన్ని తెలుసుకుని ప్రేరణ పొందేందుకు, ఆచరణాత్మక అభ్యాసంతో పాటు వృత్తి పరమైన అభివృద్ధికి ఉపకరించింది. అత్యాధునిక పరిశోధన, సాంకేతికలను ప్రత్యక్షంగా చూడడంతో పాటు ఆయా ప్రయోగశాలలను పనితీరును స్వయంగా పరిశీలించారు. ఫార్మాస్యూటికల్ అధ్యయనాలలో వర్ధమాన ఫార్మసిస్టులు మరింత శ్రేష్ఠతను కొనసాగించడానికి ఇది దోహదపడుతుందనంలో అతిశయోక్తి లేదు. ఇంత మంచి అవకాశాన్ని గీతం విద్యార్థులకు కల్పించిన సీఎస్ఐఆర్-ఐఐసీటీకి గీతం అధ్యాపకులు కృతజ్ఞతలు తెలిపారు.

ఇక్రిశాట్ సందర్శన...

మరో బృందం ఫార్మసీ విద్యార్థులు ఐక్యరాజ్య సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇక్రిశాట్ ను సందర్శించి.. ప్రపంచ ఆహారోత్పత్తిని మెరుగుపరచడానికి ఇక్రిశాట్ చేపట్టిన అత్యాధునిక పరిశోధన, అభివృద్ధి కార్యక్రమాల గురించి తెలుసుకున్నారు. తృణ ధాన్యాలతో పాటు ఆహార ధాన్యాల దిగుబడిని పెంచడానికి ఇక్రిశాట్ అమలు చేసిన వ్యూహాలను క్షేత్ర పర్యటనలో పరిశీలించారు. ఈ పర్యటన ఆసాంతం ఉత్తేజకరంగా సాగడంతో పాటు వ్యవసాయ నమూనాల పనితీరు గురించి విద్యార్థులు ప్రత్యక్ష జ్ఞానాన్ని పొందారు.

కాంగ్రెస్ బహిరంగ సభను విజయవంతం చేయాలి



నవతెలంగాణ-రామచంద్రాపురం

సెప్టెంబర్ 17న కాంగ్రెస్ పార్టీ హైదరాబాద్‌లో తలపెట్టిన విజయభేరి బహిరంగ సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎమ్మెల్యే జగ్గారెడ్డి పిలుపునిచ్చారు. రామచంద్రపురం పట్టణంలో గురువారం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరై కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు బహిరంగ సభ విజయవంతం చేయాలని దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవం సాధించేందుకు పగడ్బందీగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నార న్నారు. కాంగ్రెస్ పార్టీ అధినేత సోనియా గాంధీ విచ్చేయుచున్న ఈ బహిరంగ సభకు బూత్ స్థాయి నుంచి నియోజకవర్గస్థాయి నాయ కులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. పటాన్చెరు నియోజకవర్గంలో కాట శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఎంతో పటిష్టంగా ఉందన్నారు. బలమైన నాయకత్వం, కార్యకర్తలు కలిగిన పటాన్చెరు నియోజకవర్గం నుండి పెద్ద సంఖ్యలో శ్రేణులు హాజరై.. కాంగ్రెస్ పార్టీ ఉనికిని కాపాడాలన్నారు. కాంగ్రెస్ పార్టీ పటాన్చెరువు నియోజకవర్గ ఇన్చార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. పటాన్చెరు నియోజకవర్గం నుండి పెద్ద సంఖ్యలో ప్రజలను బహిరంగ సభకు హాజరయ్యేలా చూస్తామన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభకు తెల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు అరుణ్ గౌడ్ తనవంతుగా లక్ష రూపాయల చెక్కును కాంగ్రెస్ నాయకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సపానదేవ్, హబీబ్, మవీన్ గౌడ్, ప్రభాకర్ రెడ్డి, పీటర్, శ్రీకాంత్ రెడ్డి, నరసింహారెడ్డి, ఈశ్వర్ కపూర్, నవీన్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ కోసం రిలే నిరాహార దీక్షలు



నవతెలంగాణ-జహీరాబాద్

ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో పెట్టేంత వరకు ఉద్యమం ఆగదని ప్రముఖ న్యాయవాది సందీప్ కుమార్ అన్నారు. సామాజిక ఉద్యమకారుడు మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం జహీరాబాద్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్షలను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సందీప్ కుమార్ మాట్లాడుతూ.. ఈ దీక్షలు 22వరకు కొనసాగుతాయన్నారు. ఎస్సీ వర్గీకరణ పోరాటానికి కట్టుబడి ఉన్నామంటున్న బీజేపీ.. కాలయాపన చేయకుండా సత్వరమే పార్లమెంటులో బిల్లు పెట్టాలని డిమాండ్ చేశారు. దీక్షలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు అబ్రహం మాదిగ మాట్లాడుతూ.. వర్గీకరణ చేసేంతవరకు ఉద్యమ ఆగదన్నారు. కాగా ఈ దీక్షా శిబిరానికి జహీరాబాద్ బార్ అసోషియేషన్ కార్యదర్శి, కూనదొడ్డి నవీన్ కూమార్, జహీరాబాద్ నియోజకవర్గ ఎంజెఎఫ్ అధ్యక్షులు రాయికోటి నర్సిములు, జహీరాబాద్ నియోజకవర్గ ఎంజెఎఫ్ ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ యువ నాయకులు బి.సుధీర్, అఖిల్, వంశీ,విష్ణు వర్ధన్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు జె.జయరాజ్ తదితరులు సంఘీభావాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ సీనియర్ నాయకులు ఉల్లాస్ మాదిగ, ఆగస్టీన్, పి.సుకుమార్, మనోజ్, రజిని, సి.సుకుమార్, చిన్న, రవికుమార్, సంపత్ కుమార్, బబ్లూ, వినయ్ ,మహేష్, బన్ని తదితరులు పాల్గొన్నారు.

ఆపరేటర్‌పై దాడి చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-నర్సాపూర్



మండల పరిధిలోని చిప్పల్‌తుర్తి గ్రామంలోని సబ్ స్టేషన్‌లో పనిచేస్తున్న ఆపరేటర్ దశరథ పై దాడి చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు మహేందర్ రెడ్డి అన్నారు. ఆపరేటర్ పై దాడి చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్‌లోగురువారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ఆపరేటర్ల పై రోజురోజుకు దాడులు పెరుగుతున్నాయన్నారు. దాడులు జరుగుతున్న అధికా రులు మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. ఆపరేటర్ పై దాడి చేసి విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తి పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆపరేటర్లు ప్రసాద్, రాజు, శీను, సురేష్, తదితరులు ఉన్నారు.

నిజాంపేట పోలీస్ స్టేషన్లో పీస్ కమిటీ మీటింగ్

నవతెలంగాణ-నిజాంపేట



మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో గణేష్ మండపాల నిర్వాహకులతో గురువారం పీస్ కమిటీ సమావేశాన్ని స్థానిక ఎస్సై శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. గణేష్ నిమజ్జనాన్ని ప్రశాంతంగా జరుపుకోవాలన్నారు. ఎలాంటి అల్లర్లకు తావివ్వకుండా శాంతియుత వాతావణంలో జరపాలన్నారు. మండపాల నిర్వాహకులు పోలీస్ స్టేషన్ పర్మిషన్ తీసుకోవాలని, మండపాల వద్ద లైటింగ్ కోసం ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ అధికారుల పర్మిషన్లు తీసుకొని ఏర్పాట్లు చేసుకో వాలన్నారు. డీజేలకు ఎలాంటి పర్మిషన్ లేదని డీజేలు పెట్టినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దేశెట్టి సిద్ధ రాములు, చల్మెడ ఎంపీటీసీ బాలిరెడ్డి, చల్మెడ సర్పంచి నరసింహారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు లక్ష్మీనరసింలు, మంగిల్పల్లి యాదగిరి, గుగులోతు రవి, ఉపసర్పంచ్ రమేష్, ఏఎస్ఐ జైపాల్‌రెడ్డి, పోలీస్ సిబ్బంది వేణుగోపాల్, సాయిబాబా, సునీత, శన్నేస్వరితదితరులు పాల్గొన్నారు.



గురువు లేనివిద్య.. అంధకారం లాంటిది

నవతెలంగాణ-చేగుంట

ఉపాధ్యాయుడు కొవ్వొత్తులా కరుగుతూ.. విద్యార్థులకు వెలుతురును ఇస్తాడని, గురువు లేని విద్య అంధకారం లాంటిదని ఎంపీపీ మాసుల శ్రీనివాస్ అన్నారు. చేగుంట మండల పరిషత్ కార్యాలయంలో గురువారం గురుపూజోత్సవాన్ని స్థానిక ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. 24 మంది ఉత్తమ ఉపాధ్యా యులను శాలువా, మెమోటోలతో ఎంపీపీ మాసుల శ్రీనివాస్, స్థానిక సర్పంచ్ మంచికట్ల శ్రీనివాస్, ఎంఈఓ బుచ్చా నాయక్, ఎంపీటీసీ ఐత వెంకట్ లక్ష్మి లు సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ బుచ్చ నాయక్ మాట్లాడుతూ.. విద్యార్థుల ద్వారానే గురువుకు మంచి పేరు వస్తుందని, మంచి విద్యార్థులుగా తయారు చేసే భాగ్యం ప్రతి ఉపాధ్యాయుడికి ఉంటుందన్నారు. పూర్వజన్మ సుకృతం ద్వారానే మనం ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్నామని, తల్లి, తండ్రి తర్వాత గురువే దైవమన్నారు. స్థానిక సర్పంచ్ మంచికట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు సమాజ వైద్యులని, విద్యార్థుల జీవితాలను చక్కదిద్దేవాడు ఉపాధ్యాయుడని, ఉపాధ్యాయుల స్థానం ఎల్లప్పుడూ పదిలంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఐత వెంకటలక్ష్మి రఘురాం, హెచ్ఎం అమర శేఖర్ రెడ్డి, బాలచంద్రం, గంగా బాయ్, నీరజ, దేవయ్య ఉపాధ్యాయులు నాగరాజు, మనోహర్, వెంకటేష్, రాజశేఖర్ బాల పోచయ్య, చల్ల లక్ష్మణ్, రేఖ, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మహా ధర్నాను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-తూప్రాన్‌రూరల్, మనోహరాబాద్



తెలంగాణ రాష్ట్ర యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఆధ్వర్యంలో హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద జరిగే మహా ధర్నాను యూనియన్లకు అతీతంగా పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా మాజీ అధ్యక్షుడు, జిల్లా అడ్వైజర్ స్వామి కోరారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఆర్టిజన్ కార్మికులకు జేఎల్ఎం, సబ్ ఇంజనీర్లుగా కన్వర్షన్ చేయాలని, ప్రతి 33/11 కెవి సబ్ స్టేషన్లలో నాలుగవ ఆపరేటర్, వాచ్మెన్ లను నియమించాలన్నారు. 33 కెవి మెయిం టెనెన్స్ గ్యాంగ్ ఎంఆర్‌టి, టిఆర్ఈ, కార్మికుల సంఖ్యను పెంచాలని. అన్‌మ్యాన్‌డు కార్మికులను ఆర్టిజన్లుగా గుర్తించాలన్నారు. ట్రాన్స్కో సి బి డి ఎస్ఎంజి కార్మికులకు గ్రేడ్ వన్ జీతం ఇవ్వాలన్నారు. ఫీస్ రేట్ కార్మికులకు కనీస వేతన జీవో 11ను అమలు చేయాలన్నారు. గ్రేడ్ త్రీ ఫోర్ ఆర్టిజన్స్‌కి పర్సనల్ పేనీ బేసిక్‌పేతో కలిపి వేతన సవరణ చేయాలన్నారు. ఈపీఎఫ్ టు జీపీఎఫ్ అమలు చేయాలని. 2011 జేఎల్ఎంలకు ఏరియర్స్ ఇవ్వాలన్నారు.అర్హులైన వారికి ప్రమోషన్లు ఇవ్వాల న్నారు. ఇలాంటి తదితర హక్కుల సాధనకై చేపడుతున్న మహాధర్నాలో యూనియన్లకు అతీతంగా పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని నందిగామ గ్రామానికి చెందిన నూర్జ బేగం అనారోగ్యంతో మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కంటరెడ్డి తిరుపతిరెడ్డి గురువారం మృతురాలి కుటుంబానికి రూ.5000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు దాత్రిక మారుతి, నిజాంపేట పట్టణ అధ్యక్షులు ఎండి నసీరుద్దీన్, ఆకుల బాలయ్య, నాగరాజు, దేవదాసు, సామలమహేష్ తదితరులు పాల్గొన్నారు.

బుడగ జంగాలకు దళితబంధు ఇవ్వాలి

నవతెలంగాణ-వెల్దుర్తి



'ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన మాకూ దళితబంధు ఇవ్వాలి' అని మండల పరిధిలోని కుక్కునూరు గ్రామానికి చెందిన బుడగ జంగాల నాయకులు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ధర్నా గురువారం నిర్వహించారు. అనంతరం బుడగ జంగాల జిల్లా నాయకుడు నరసింహులు ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. తమ గ్రామానికి 17 యూనిట్లు వచ్చాయని.. అందులో తమకు కూడా కేటాయిం చాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో భుజంగం సీతారాం, సుధాకర్, లక్ష్మణ్, పరశురాం, నరసింహులు, సంగమేశ్వర్, పాపయ్య మనిషాలు పాల్గొన్నారు.

బస్సు సౌకర్యం కల్పించాలని ధర్నా

నవతెలంగాణ-నిజాంపేట



మండల పరిధిలోని చల్మెడ, నందగోకుల్ గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని ఏబీవీపీ రామాయంపేట శాఖ ఆధ్వర్యంలో చల్మెడ కమాన్ వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రామాయంపేట నగర కార్యదర్శి బండారి ప్రశాంత్ మాట్లాడుతూ.. చల్మెడ, నందగోకుల్‌కు బస్సు సౌకర్యం లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. బస్సు సౌకర్యం లేక విద్యార్థులు చదువులను మధ్యలోనే ఆపేస్తున్నారన్నారు. చల్మెడ గ్రామం నుండి గేట్ వరకు నడుచుకుంటూ వచ్చి బస్సులో వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. విద్యార్థులు విద్యను కొనసాగించాలంటే ఉన్నత చదువులు చదువుకోవాలంటే మారుమూల గ్రామాలకు బస్సు సౌకర్యం తప్పకుండా కల్పించాలన్నారు. మెదక్ డిఎం వెంటనే స్పందించి నంద గోకుల్, చల్మెడ గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో భాను, వంశీ, హరి, తేజ, అఖిల్ ,ప్రత్యూష, మనోషా, పూజ, భవ్య, రేఖ తదితరులు పాల్గొన్నారు



గ్రామాభివృద్ధే ధ్యేయం

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ మనోహరాబాద్

గ్రామ అభివృద్ధి లక్ష్యంగా కార్యక్రమక్రమాలను చేపడుతున్నట్లు రాష్ట్ర సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులు, సర్పంచ్ నత్తి మల్లేష్ ముదిరాజ్ అన్నారు. మండలంలో మేజర్ గ్రామపంచాయతీ కాళ్లకల్ గ్రామంలో సర్పంచుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు, కాళ్లకల్ సర్పంచ్ నత్తి మల్లేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో 7,12, వార్డులల్లో అండర్ డ్రైనేజ్, సీసీ రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో అభివృద్ధి పనులు శరవేగంగా కొనసాగు తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు వీరబోయిన నరేష్ , ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కరాటే మల్లేష్ ముదిరాజ్, ఉట్ల శ్రీశైలం ముదిరాజ్, కాంట్రాక్టర్ మల్లేష్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

శాంతియుత వాతావరణంలో చవితి ఉత్సవాలు జరపాలి

- తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవం ఏర్పాట్లు పూర్తి చేయాలి
- జిల్లా కలెక్టర్ రాజర్షి షా

నవతెలంగాణ-మెదక్



గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో శాంతి యుతంగా, సమన్వయంతో ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శినితో కలిసి వినాయక నవరాత్రి ఉత్సవ వేడుకల నిర్వహణ పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. వినాయక నవరాత్రి ఉత్సవ వేడుకలను జిల్లాలో ప్రశాంత వాతావరణంలో సామరస్య పూర్వకంగా ఘనంగా నిర్వహించుకోవడానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. మట్టి గణపతి పూజిద్దాం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం అనే నిదానంతో ప్రతి ఒక్కరూ వినాయక చవితి వేడుకలు నిర్వహించుకోవాలన్నారు. మట్టి విగ్రహాల వల్ల కలిగే ప్రయోజనాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు కాలుష్య నియంత్రణ మండలి చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలీస్, విద్యుత్, మున్సిపల్, తదితర శాఖల అధికారులు సంయుక్తంగా పరిశీలన చేసి వివిధ ప్రాంతాలలో ఏర్పాటు చేసే గణేష్ మండళ్లకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలన్నారు. పారిశుద్యం, త్రాగునీరు, మొబైల్ టాయిలెట్, గుంతలు పూడ్చడం వంటి సౌకర్యలు కల్పించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. రోడ్లపై పశువులను వదలకూడదని, నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. మండపాల వద్ద విద్యుత్ ప్రమాదాలు సంభవించకుండా లూస్ వైర్లను సరిచేయాలని, నిరంతరం విద్యుత్ సరఫరా అందిస్తూ పర్యవేక్షించాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. నిమజ్జనం రోజులలో అవసరమైన క్రేన్‌లు, విద్యుత్, ఇతర సౌకర్యాలు కల్పించాలని, షిఫ్ట్‌ల వారిగా విధులు కేటాయించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముఖ్యకూడళ్లలో వైద్య శిబిరాలు నిర్వహించాలని, అం బులె న్సు, అగ్నిమాపక వాహనాలు అందుబాటులో ఉంచాలన్నారు.

అనంతరం జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని మాట్లాడుతూ.. ఈ నెల 18 నుండి 28 వరకు జిల్లాలో నిర్వహించే వినాయక ఉత్సవాలను పండుగ వాతావరంగంలో నిర్వహించుకోవాలన్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని పోలీస్ శాఖ ద్వారా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎలాంటి సంఘటలు జరుగకుండా గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి గణేష్ మండపానికి నిర్వాహకులు అనుమతి పొందాలని, సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అనంతరం మట్టి వినాయకుని ప్రతిష్ఠించాలని కాలుష్య నియంత్రణ మండలి పంపిణీ చేయబడిన పోస్టర్‌ను కలెక్టర్, ఎస్పీ, అధికారులు ఆవిష్కరించారు. అనంతరం జిల్లా అధికారుల నిర్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 17న జరిగే తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవం కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు రమేష్ వెంకటేశ్వర్లు, డిఆర్ఓ పద్మశ్రీ, అదనపు ఎస్పీ మహేందర్, జిల్లా వైద్యాధికారి చందు నాయక్, తూప్రాన్, మెదక్, నర్సాపూర్ ఆర్డీవోలు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



మట్టి గణపతులను పూజించాలి..

వినాయక చవితి సందర్భంగా ప్రతి ఒక్కరూ మట్టి గణపతులను ప్రతిష్ఠించి పూజించాలని, మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించేలా అందరిని ప్రోత్సహించాలని తద్వారా చెరువులు, నీటి వనరులు కలుషితం కాకుండా చేయాలని, పర్యావరణాన్ని కాపాడాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. కలెక్టర్ కార్యాలయంలో కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయం, ఆర్ సి పురం రూపొందించిన గోడ పత్రికలను ఆవిష్కరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రకృతి సిద్ధమైన పర్యావరణ అనుకూల, సహజ రంగులు ఉపయోగించి తయారు చేసిన మట్టి విగ్రహాలని పూజించాలన్నారు. ప్రజలకు అవగాహన కల్పించుట కొరకు పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరుగుతు ందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రమేష్, జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని, ఆర్డీవో, పీసీబీ రవీందర్, పర్యావరణ శాస్త్రవేత్త, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



నర్సరీలను పరిశీలించిన ఎంపీపీ, ఎంపీడీఓ

నవతెలంగాణ-నార్సింగి

మండల పరిధిలోని నర్సంపల్లి, పెద్దతాండా, వల్లూరు, భీంరావుపల్లిలలో గల నర్సరీలను ఎంపీపీ సబిత రవీందర్, ఎంపీడీఓ ఆనంద మేరీలు గురువారం పరిశీలించి నర్సరీ సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ హరిత విప్లవం తెస్తున్నారన్నారు. పెద్ద ఎత్తున మొక్కలు నాటడంతో అడువుల పరిమాణం పెరిగి, వాతావరణ సమతుల్యత ఏర్పడిందన్నారు. హరిత విప్లవం వల్ల వానలు సమృద్ధిగా కురుస్తున్నాయని, అన్న దాతల ముఖాలలో సంతోషాలు వెల్లివిరుస్తాయన్నారు. గ్రీన్ కారిడార్ ఏర్పాటుకు గ్రామ నర్సరీలది ముఖ్య పాత్ర అని, అందుకే గ్రామ నర్సరీల ఏర్పాటు జరిగిందన్నారు. నర్సరీలలోనే కాకుండా నాటిన ప్రతీ మొకను జాగ్రత్తగా కాపాడి హరిత విప్లవానికి తమవంతు కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా పెద్ద తాండా సర్పంచ్ చత్రియా నాయక్, గ్రామస్తులు తమ గ్రామానికి మురుగు కాలువల నిర్మాణం చేయాలని కోరగా, ఎంపీపీ త్వరలోనే మురుగు కాలువల నిర్మాణం కోసం నిధులు మంజూరు చేస్తానని వాగ్దానం చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ, ఎంపీడీఓలతో పాటు సర్పంచులు, పంచాయతీ కార్యదర్శిలు, నర్సరీ సిబ్బంది పాల్గొన్నారు.

ఫలహారం బండి ఉత్సవాల్లో ఎంపీ, ఎమ్మెల్యే





నవతెలంగాణ-చేగుంట

చేగుంట పట్టణ కేంద్రంలోని ఉజ్జయిని మహంకాళి ఫలహారం బండి ఊరేగింపు కార్యక్రమాలు డిష్ రాజు, సంద్రుగు సతీష్ మిత్ర బృందాల ఆధ్వర్యంలో బుధవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ ఊరేగింపులో తెలంగాణ సాంప్రదాయాలు, బాణసంచా, సాంస్కృతిక కార్యక్రమాలు, సింగర్‌లతో పాటలు, వినూత్న వేషధారణల తో చేగుంటలో పండగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమానికి మెదక్ పార్లమెంటు సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి, దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు, దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం అమ్మవారికి పూజలు నిర్వహించారు. ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. చేగుంటలో ఉజ్జయిని మహంకాళి అమ్మవారికి ఫలారం బండి ఊరేగింపు, ఉత్సవాలు నిర్వహిస్తున్న డిష్ రాజు, సంద్రుగు సతీష్ మిత్ర బృందాలకు శుభాకాంక్షలు తెలిపారు. కుల మతాలకు అతీతంగా పండుగలు జరగడం అభినందనీయమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలయాల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్నాడన్నారు. చేగుంట పట్టణ ప్రజలందరూ సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలు, అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నట్టు తెలిపారు. దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు మాట్లాడుతూ.. భారతదేశంలోనే కాక ఇతర దేశాలలో కూడా హిందూ సాంప్రదాయాలు జరుపుకోవడం భారత దేశ ఔన్నత్యం అన్నారు. దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. ఉజ్జయిని మహంకాళి ఘనంగా నిర్వహిస్తున్న ప్రతి ఒక్కరికి, భక్తిశ్రద్ధలతో అమ్మవారిని కొలుస్తున్నందుకు ప్రతి ఒక్కరికి అమ్మవారి దయ ఎల్లవేళలా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాసల శ్రీనివాస్, జెడ్పీటీసీ శ్రీనివాస్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు మంచికట్ల శ్రీనివాస్, జిల్లా సీనియర్ నాయకులు రంగయ్యగారి రాజిరెడ్డి, మండల అధ్యక్షులు వెంగళరావు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్, బీజేపీ మండల అధ్యక్షులు భూపాల్, దుబ్బాక నియోజకవర్గం సోషల్ మీడియా కన్వీనర్ అరిగే ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

రేపు నర్సాపూర్‌లో బీసీబంధు చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్‌లో రేపు(శనివారం) బీసీబంధు పథకానికి సంబంధిం చిన చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే మదన్ రెడ్డి తెలిపారు.ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గ పరిధిలో గల అన్ని గ్రామాల్లోని కులవృత్తుల వారికి బీసీబంధు పథకం కింద మంజూరైన చెక్కులను నర్సాపూర్‌లోని సాయి కృష్ణ ఫంక్షన్ హాల్‌లో రేపు పంపిణీ చేయనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ పరిధిలోని బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు బీసీ నాయకులు, బీసీ బందు మంజూరైన లబ్దిదారులు అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు. రానున్న ఎన్నికల్లో నర్సాపూర్ ఎమ్మెల్యే టికెట్ పై ఆయన మాట్లాడుతూ.. నర్సాపూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే టికెట్ తనకే వస్తుందన్న నమ్మకం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర లేబర్ వెల్ఫేర్ బోర్డు చైర్మెన్ దేవేందర్ రెడ్డి, జిల్లా కోఆప్షన్ సభ్యులు మన్సూర్, పీఏసీఎస్ చైర్మెన్ రాజు యాదవ్, ఎంపీపీ ఉపాధ్యక్షుడు వెంకట నర్సింగ్ రావు, బీఆర్ఎస్ కౌడిపల్లి మండలాధ్యక్షులు సార రామ గౌడ్, శివంపేట్ రమణ గౌడ్, నాయకులు సుధీర్ రెడ్డి, కుమ్మరి నాగేష్, కృపాచారి, ఆంజనేయులు గౌడ్, జంగం వెంకటేష్, దావూద్, సంజీవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బంద్‌కు సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు

నవతెలంగాణ-నార్సింగి



రాష్ట్రంలో నూతనంగా మెడికల్ కళాశాలలు మంజూరు చేసి మెదక్ జిల్లాకు మొండి చేయి చూపినందుకు నిరసనగా.. కాంగ్రెస్ పార్టీ పీసీసీ అధికారి మ్యాడం బాలకృష్ణ, పీసీసీ సభ్యుడు సుప్రభాత రావుల పిలుపు మేరకు గురువారం నిర్వహించిన మెదక్ బంద్ విజయవంతం అయ్యిందని.. ఇందుకు సహకరించిన ప్రతీ ఒక్కరికీ మెదక్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు జంగర్ల గోవర్ధన్ కృతజ్ఞతలు తెలిపారు. మెదక్ ప్రజలు, వ్యాపారులు స్వచ్ఛందంగా పాల్గొని బంద్ ను విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు చెప్పారు. మండల కేంద్రంలోని తన స్వగ్రామం శేరిపల్లి నుంచి భారీ సంఖ్యలో అనుచరులు పార్టీ కార్యకర్తలతో మెదక్ పట్టణానికి చేరుకున్నారు. అక్కడ బంద్ ను విజయవంతం చేసే వ్యూహంలో భాగంగా గోవర్ధన్ విడతల వారీగా కార్యకర్తలతో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ నేపథ్యంలో నాయకులు, కార్యకర్తలతో పాటుగా గోవర్ధన్‌ను పోలీసులు అరెస్ట్ చేసి మెదక్ టౌన్ పోలీస్ స్టేషన్‌కి తరలించారు. అరెస్ట్ తరవాత ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రం లో నిరంకుశ పాలన సాగుతుందని, రాష్ట్ర ప్రజలకు నిరసన తెలిపే హక్కు కూడా లేకుండా చేస్తున్నారని, నిరసన తెలిపిన వారిని అరెస్ట్ చేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. బీఆర్ఎస్ హయాంలో మెదక్ జిల్లాకు అన్యాయం చేస్తున్నారని జిల్లా కు ఒక్క మెడికల్ కాలేజీ కూడా మంజూరు చేయలేదని, మెదక్ అంటే మెదక్ ప్రజలంటే ముఖ్యమంత్రి కు చిన్న చూపని మండిపడ్డారు. ముఖ్యమంత్రి ఇకనైనా స్పందించి మెదక్ అభివృధి జరిపించాలని, మెడికల్ కళాశాల వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గోవర్ధన్ బాలకృష్ణ, సుప్రభాత రావు, రామాయంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రమేష్ రెడ్డి, మెదక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హఫీజ్ మొలిసాబ్, శేరిపల్లి ఎంపీటీసీ గొండా స్వామి, చిన్న శంకరంపెట్ వైస్ ఎంపిపి ప్రసాద్ గౌడ్, మందాపురం ఎంపీటీసీ ప్రసాద్ గౌడ్ లతో పాటు పాల్గొన్నారు.

అంగన్వాడీల పై ప్రభ్వు నిర్బంధం.. హేయనీయం

- సమస్యలు పరిష్కారమయ్యే వరకు ఉద్యమం ఆగదు
- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఏ. మల్లేశం

నవతెలంగాణ-మెదక్



అంగన్వాడీ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం నాలుగు రోజులుగా సమ్మె జరుగుతుంటే రాష్ట్ర ప్రభుత్వం నిర్బంధనలను ప్రయోగించి అంగన్వాడి టీచర్లు, హెల్పర్లను భయభ్రాంతులకు గురిచేస్తున్నదని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఏ. మల్లేశం అన్నారు. మెదక్ పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడి టీచర్లు, హెల్పర్లు సమ్మె చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రభుత్వానికి అనుకూలంగా కొన్ని తొత్తు యజమాన్యాలను ప్రభుత్వం తయారుచేసుకొని వారితో తప్పుడు ప్రకటనలు ఇప్పించి.. అంగన్వాడి ఉద్యోగులను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నదన్నారు. ఉద్యోగులు మోసపూరిత మాటలను నమ్మొద్దని కోరారు. అంగన్వాడీ ఉద్యోగులు సమ్మె నోటీసు ఇచ్చాక అంగన్వాడి రంగంలో ఉన్న అన్ని ఉద్యోగ సంఘాలతో ఆగస్టు 17న మంత్రి సత్యవతి రాథోడ్ చర్చలు జరిపి కొన్ని అంగీకరించినట్లు తెలిపారు. ఆ చర్చల్లో మంత్రి.. అంగన్వాడి విషయాల పై ప్రస్తావిస్తూ టీచర్లు రిటర్మెంట్ అయితే రూ. 2 లక్షలు, ఆయాలకు రూ. 1 లక్ష చొప్పున బెనిఫిట్స్ ఇస్తామని చెప్పినట్లు తెలిపారు. కానీ అందుకు భిన్నంగా ఏకపక్ష నిర్ణయాలతో ప్రభుత్వం టీచర్లకు రూ. లక్ష, ఆయాలకు రూ.50 వేల చొప్పున బెనిఫిట్స్ అందజేస్తున్నట్లు జీవో విడుదల చేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. అలాగే రిటైర్మెంట్ వయసును 65 సంవత్సరాలకు పెంచుతూ జీవో జారి చేయడం జరిగిందని, ఆన్లైన్ పని విధానం కూర్చొని రికార్డులు రాయడంతో అంగన్వాడీ ఉద్యోగులు అనేక బ్యాక్ పెయిన్, జబ్బుల బారిన పడి ఇబ్బందులు పడుతున్నారన్నారు. అంగన్వాడీల సమస్యలు పరిష్కరించే వరకు ఉద్యోమం కొనసాగుతుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అంగన్వాడి యూనియన్ల తో చర్చలు జరిపి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలన్నారు.

కుళ్ళిన కూరగాయలతో విద్యార్థులకు భోజనం



నవతెలంగాణ-కౌడిపల్లి

గురుకుల సంక్షేమ హాస్టళ్లలో కుళ్లిపోయిన కూరగాయలు వంటలు చేస్తూ.. విద్యార్థులకు పెడుతున్నారని ఎన్ఎస్‌యుఐ మెదక్ జిల్లా అధ్యక్షుడు హర్షవర్ధన్ ఆరోపించారు. మండల కేంద్రమైన కౌడిపల్లిలోని గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల (ట్రైబల్ వెల్ఫేర్)ను గురువారం తనిఖీ చేశారు. ఈ నేపథ్యంలో ఎన్ఎస్‌యుఐ నాయకులను పోలీసులు అడ్డుకొని స్టేషన్‌కి తీసుకెళ్లారు. హాస్టల్లో తనిఖీ చేయాలంటే సంబంధిత ఆర్సిఓ అనుమతి తీసుకుని తనిఖీలు చేయాలి తప్ప, అనుమతి లేకుండా ఇలాంటి తనిఖీలు చేసి రాద్ధాంతం చేయవద్దని సూచించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్‌యుఐ నాయకులు మాట్లాడుతూ.. మండల కేంద్రమైన కౌడిపల్లిలో ఇంత అధ్వాన స్థితిలో గిరిజన సంక్షేమ గురుకుల హాస్టల్ ఉన్నదన్నారు.హాస్టల్ భవనం ప్రమా దకంగా, మురికిమయంగా ఉండడంతోపాటు.. నాసిరకం కూరగాయలతో వంటలు చేస్తుండడంతో విద్యార్థులు తీవ్ర అవస్థలు పడుతున్నారని ఆరోపించారు. విద్యార్థుల సమస్యలపై పోరాటానికి కూడా అధికారుల పర్మిషన్ తీసుకోవా లనడం సరికాదన్నారు. గత రెండు రోజుల క్రితం తునికి మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో విద్యార్థుల సమస్యల పై తనిఖీ చేసినప్పుడు అడ్డుకొని పోలీసులు.. కేవ లం కౌడిపల్లిలో తనిఖీలు చేస్తే అడ్డుకోవడం ఏంటని ప్రశ్నించారు.

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి అరెస్టుకు నిరసనగా రాస్తారోకో



నవతెలంగాణ-పాపన్నపేట

హైదరాబాద్ ఇందిరాపార్కు వద్ద నిరాహార దీక్ష చేపట్టిన తెలంగాణ బీజేపీ రాష్ట్ర రథసారథి, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని పోలీ సులు అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ.. మండల కేంద్రంలో పార్టీ మండలాధ్యక్షులు వడ్ల సంతోష్ చారి ఆధ్వర్యంలో రోడ్డుపై బైఠాయించి నిరసనలు తెలిపారు. వారిని కూడా పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ తరలించారు. ఈ నేపథ్యంలో నాయకులు మాట్లాడుతూ.. ఉద్యోగాలు ప్రకటించాలని.. డిగ్రీ పూర్తి చేసిన నిరుద్యోగులం దరికీ నిరుద్యోగ భృతి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ.. 24 గంటల నిరాహార దీక్షను కిషన్‌రెడ్డి చేపట్టారన్నారు. అయితే ఆయన దీక్షను భగ్నం చేస్తూ పోలీసులు అరెస్టు చేయడం సరికాదన్నారు.



నిజాంపేట : కిషన్‌రెడ్డి అరెస్టును నిరసిస్తూ.. మండల కేంద్రంలో కొత్త బస్టాప్ వద్ద బీజేపీ నాయకులు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. కేసీఆర్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. అనంతరం ముఖ్యమంత్రి దిష్టిబొమ్మను దహనం చేశారు. కాగా వారిని పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షులు చంద్రశేఖర్ మాట్లాడుతూ.. నిరాహార దీక్ష చేస్తున్న కిషన్‌రెడ్డిని అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ ఈ ధర్నా చేపట్టినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తీగల శ్రీనివాస్ గౌడ్, ఆకుల రమేష్, నరేష్ మహంకాళి, శ్రీనివాస్, రాజిరెడ్డి, శ్రీనివాస్ సాంబయ్య, శంకర్ యాదవ్, రెడ్డి నరేష్ ,వెంకటేష్, ధర్మారెడ్డి, గజం రాజు, ప్రశాంత్ గౌడ్, శంకర్, జైల్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

ఆకుకూరల్లోనే అధిక పోషకాలు

నవతెలంగాణ-వెల్దుర్తి



ఆకుకూరలు చిరుధాన్యాల్లో పోషక విలువలతో కూడిన బలవర్ధకమైన ఆహారం అందుతుందని అంగన్వాడి టీచర్ దేవలత అన్నారు. మండల కేంద్రంలోని సేరిల గ్రామ అంగన్వాడి కేంద్రంలో గురువారం పోషణ మాస ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ దేవలత లబ్ధిదారుల కు అవగాహన కల్పించారు. పోషణ మాస ఉత్సవాల్లో భాగంగా ఆకుకూరలు చిరుధాన్యాలపై గర్భిణీ బాలింతలు తల్లులకు అవగాహన కల్పించారు. ఆకుకూరలు చిరుధాన్యాలు తీసుకోవడం వల్ల సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటామని తెలిపారు. అంగన్వాడీ కేంద్రంలో అందించే సంపూర్ణహారాన్ని ప్రతి లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం స్రవంతి, తల్లులు, గర్భిణీ, బాలింతలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రజలకు ఇబ్బందులు లేకుండా గ్రామాభివృద్ధి



నవతెలంగాణ-తూప్రాన్‌రూరల్, మనోహరాబాద్

ప్రజలకు ఎలాంటి ఇబ్బందుల్లేకుండా గ్రామాభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నట్లు రాష్ట్ర సర్పంచుల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్, గ్రామ సర్పంచ్ చిట్కుల్ మైపాల్ రెడ్డి అన్నారు. గురువారం మనోహరాబాద్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ చిట్కుల మహిపాల్ రెడ్డి అధ్యక్షతన కార్యదర్శి రూప గౌడ్ జనరల్ బాడీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో సీసీరోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రయినేజీ పనులకు తీర్మానాలు చేశారు. పారిశుధ్యంతోపాటు అన్ని రంగాల్లో గ్రామాన్ని అభివృద్ధి చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ లతా వెంకటేష్ గౌడ్ మాజీ సర్పంచ్ ఐలయ్య యాదవ్, వార్డు సభ్యులు రామ్‌రెడ్డి, సంతోష్ కుమార్, తోఫిక్ యాదగిరి, హుమేరాలైక్ నవీత, దశరథ, బాలేష్, జయమ్మ, బిక్షపతి, ప్యాక్స్ డైరెక్టర్ జావేద్ పాషా, వెంకట్, ఆత్మ కమిటీ డైరెక్టర్ రేణుక మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ భాష హిందీ దినోత్సవం



నవతెలంగాణ-మిరుదొడ్డి

జెడ్పీహెచ్ఎస్ మిర్‌దొడ్డిలో హిందీ ఉపాధ్యాయుల ఉన్నతి శిక్షణా కార్యక్రమంలో హిందీ దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. మండల విద్యాధికారి ప్రభుదాస్ మాట్లాడుతూ మన జాతీయ భాష హిందీ అని , హిందీ నేర్చుకుంటే దేశం మొత్తం ఎక్కడికైనా వెళ్లిన భాషాపరంగా ఇబ్బంది ఉండదని అన్నారు. ఈ కార్య క్రమానికి నెహ్రూ యువ కేంద్రం కార్యనిర్వణ అధికారి కిరణ్ సహకారం అందించారని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజి రెడ్డి, ఆర్పీలు డాక్టర్ బి సుధాకర్, ఎండి యూసుఫ్, ఎండి అబ్దుల్ రవుఫ్, బి విజయ్ కృష్ణ పాల్గొన్నారు.

గజ్వేల్ అసెంబ్లీ స్థానాన్ని బహుజనులకే కేటాయింపు



నవతెలంగాణ-గజ్వేల్

బహుజన్ సమాజ్ పార్టీ గజ్వేల్ నియోజకవర్గం అసెంబ్లీ టికెట్ బహుజనులకే కేటాయిస్తుందని నియోజకవర్గం అధ్యక్షులు గుడూరి కరుణాకర్ తెలిపారు. గురువారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ వెలమలకు, కాంగ్రెస్ పార్టీ రెడ్డిలకు టికెట్స్ ఇచ్చే విధంగా ఉందన్నారు. దొరల గడీలను బాబాసాహెబ్ అందించిన ఓటు అనే ఆయుధంతో కూల్చడానికే బహుజన సమాజ్ పార్టీ గజ్వేల్ నియోజవర్గంలో బహుజన నాయకుని నిలబెట్టి గెలిపించుకుంటామన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఏ విధంగానైతే దొరల ఘడీల పై దండయాత్ర చేసి బహుజన రాజ్యాధికారాన్ని సాధించారో వారి పోరాట స్ఫూర్తితో నడుచుస్తున్నటువంటి ఏకైక పార్టీ బహుజన్ సమాజ్ పార్టీ మాత్రమే అన్నారు. రాజ్యాధికార ఘడీలను కూల్చి మెజార్టీ ప్రజలుగా ఉన్న బహుజనులం రాజ్యాధికారం సాధించుకుని దొరల చేతిలో బంధీ ఐన తెలంగాణను విడిపించుకుంటామన్నారు. దొరల చేతిలో బందీ అయిన తెలంగాణను నవ తెలంగాణగా నిర్మిస్తామని అన్నారు.

ఉద్యమంలో కలిసి రాకుంటే చేర్యాల ప్రాంత ద్రోహులు

- జేసీ నియోజకవర్గ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బాలరాజు
- నాలుగో రోజుకు చేరుకున్న రిలే నిరాహారదీక్షలు

నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధన ఉద్యమంలో అధికార బీఆర్ఎస్ పార్టీ నాయకులు కలిసి రాకుంటే ఈ ప్రాంత ద్రోహులుగా మిగిలిపోతారని జేసీ నియోజకవర్గ, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రామడుగు బాలరాజు, కాంగ్రెస్ మద్దూరు మండల సీనియర్ నాయకుడు ఇట్ట బోయిన కనక చంద్రం అన్నారు. చేర్యాల మండల కేంద్రంలో చేర్యాల డివిజన్ సాధన కోసం జేసీ చేస్తున్న దీక్షలు గురువారం 4వ రోజుకు చేరుకున్నాయి. మద్దూరు మండల కాంగ్రెస్ నాయకులు దీక్షలో కూర్చోగా జేసీ చైర్మన్ డాక్టర్ రామగల్ల పరమేశ్వర్ వారికి కండువాలు కప్పి దీక్షను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతో ఘనమైన చరిత్ర కలిగిన చేర్యాల ప్రాంతానికి ఘోరమైన నష్టం జరుగుతున్నా అధికార పార్టీ నాయకులు రెవెన్యూ డివిజన్ అంశాన్ని నిర్లక్ష్యం చేస్తూ చేర్యాల ప్రాంతానికి ద్రోహం చేస్తున్నారని మండిపడ్డారు. అధికార పార్టీ నాయకులు మొద్దు నిద్ర వీడి ఈ ప్రాంత ప్రజల మనోభావాలను దృష్టిలో ఉంచుకొని వెంటనే చేర్యాలను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేయడానికి ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి, మంత్రి హరీష్ రావు, ముఖ్యమంత్రి కేసీఆర్ లను ఒప్పించి రెవెన్యూ డివిజన్ ప్రకటన చేయించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాబోయే రోజుల్లో మిలిటెంట్ ఉద్యమాలు చేయడానికి వెనకాడేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో జేసీ కో చైర్మన్ పుర్మ ఆగం రెడ్డి, నాయకులు అందె అశోక్, తడక లింగం, బిజ్జ రాము, సుందరగిరి సత్యనారాయణ, బియ్య రమేష్, దండ్ల కనకయ్య, ఎండి. ఖాజా, మల్లారపు నర్సయ్య, వగలబోయిన శ్రీనివాస్, బండ్ల లక్ష్మయ్య, తాడెం వెంకట స్వామి, పోతుగంటి ప్రసాద్, నంగి కనకయ్య పాల్గొన్నారు.

విశ్రాంత ఉపాధ్యాయ సంఘం సంఘీభావం



చేర్యాలను రెవెన్యూ డివిజన్‌గా ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేస్తూ జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక నిరాహార దీక్షలకు విశ్రాంత ఉపాధ్యాయ సంఘం నాయకులు సంఘీభావం తెలిపారు. సంఘీభావం తెలిపిన వారిలో విశ్రాంత ఉపాధ్యాయ సంఘం మండల అధ్యక్షులు రఘుపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాజ మల్లయ్య, పోలోజు వెంకటాద్రి,గుస్క రామదాసు, ఎనమల్ల సుదర్శన్, గుస్క గాలయ్య ఉన్నారు.

ఆరోగ్య తెలంగాణే సీఎం కేసీఆర్ లక్ష్యం



నవతెలంగాణ-మర్కుక్

ఆరోగ్య తెలంగాణనే సిఎం కెసిఆర్ లక్ష్యమని, అందులో భాగంగా రాష్ట్రంలోని 33 జిల్లాలలో మెడికల్ కళాశాల ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమని బీఆర్ఎస్ పార్టీ మర్కుక్ మండలాధ్యక్షులు మర్కుక్ కరుణాకర్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన నవతెలంగాణతో మాట్లాడుతూ రాష్ట్రంలోని ఆయా జిల్లా కేంద్రాల్లో 9 వైద్య కళాశాలను ఒకే రోజు ప్రారంభించుకోవడం చరిత్రలో నిలిచిపోతుందన్నారు. తొమ్మిదిన్నరేండ్ల కాలంలో తెలంగాణ ప్రభుత్వం వైద్య రంగానికి అధిక ప్రాధాన్యతను కల్పిస్తూ పేద ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అందించే దిశగా గ్రామీణ ప్రాంత ఆసుపత్రులను బలోపేతం చేసిందన్నారు. రానున్న రోజుల్లో నిరుపేదలకు వైద్యం చేరువవుతుందని గ్రామీణ ప్రాంత విద్యార్థులు మెడికల్ కళాశాలలో చేరేందుకు అణువుగా ఉంటుందన్నారు. తెలంగాణ ప్రభుత్వ హయాంలో మర్కుక్ మండలం అభివృద్ధిలో దూసుకుపోయిందన్నారు. ఆయా గ్రామాల్లో శరవేగంగా అభివృద్ధి పనులు జరిగాయంటే సీఎం కేసీఆర్ కృషి రాష్ట్ర మంత్రి హరీశ్ రావు సహకారంతో జరిగిందన్నారు. మండల అభివృద్ధి కోసం అసంపూర్తిగా మిగిలిన పనులకు రూ.4. 58 కోట్లు అదేవిధంగా కొత్తగా కుల సంఘాల భవనాల నిర్మాణం కోసం రూ.3.70కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. చిన్న గ్రామపంచాయతీలకు 30 లక్షలు పెద్ద గ్రామ పంచాయతీలకు 50 లక్షల చొప్పున నిధులు మంజూరైయ్యాయన్నారు. త్వరలోనే అభివృద్ధి పనులు జరిగే విధంగా అధికారులు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

ఇందూరులో సెల్ఫ్ సెంటర్



నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

ఇందూర్ ఇంజీనీరింగ్ కళాశాల విద్యార్థులకు స్థానికంగా ఎగ్జామ్ రాయడానికి సెల్ఫ్ సెంటర్‌కు జేఎన్టీయూ అనుమతులు ఇచ్చినట్టు గురువారం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీపి రాజు తెలిపారు. పరీక్ష రాయడానికి ఇతర కేంద్రాలకు వెళ్లి రోడ్డు ప్రమాదంలో కళాశాలకు చెందిన బీటెక్ ఫస్టియర్ విద్యార్థులు మృతి చెందిన సంఘటనను వీసీకి సవివరంగా వివరించినట్లు తెలిపారు. భవిష్యత్‌లో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా స్థానికంగానే సెల్ఫ్ సెంటర్ ఉంటే బాగుంటుందని ఇందూర్ కళాశాల మేనేజ్మెంట్, చైర్మన్ ప్రదీప్ రెడ్డి, సెక్రెటరీ అండ్ కరెస్పాండెంట్ కృష్ణారావు, ప్రిన్సిపాల్ డాక్టర్ వి పి రాజులు జేఎన్టీయూ వైస్ ఛాన్స్ లర్ డాక్టర్ కట్టా నరసింహారెడ్డిని కలిసినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఇందుకు విసి డాక్టర్ కట్టా నరసింహారెడ్డి స్పందించి ఇక నుండి జరిగే యూనివర్సిటీ ఎగ్జామ్స్ అన్ని ఇందూర్ కళాశాలలో (సెల్ఫ్ సెంటర్) జరిగే విధంగా అనుమతులు ఇచ్చినట్లు తెలిపారు.

గణేశ్ మండపాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి



నవతెలంగాణ-మర్కుక్

గణేశ్ నవరాత్రోత్సవాలకు మండల పరిధిలోని గ్రామాలలో ఏర్పాటు చేసే గణేశ్ మండపాలకు తప్పనిసరిగా పోలీస్ శాఖ అనుమతి తీసుకోవాలని మర్కుక్ ఎస్ఐ శంకర్ తెలిపారు. గణేశ్ మండపాల నిర్వహణ దారులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం పోలీస్ శాఖ రుపోందించిన ప్రత్యేక పోర్టల్ యందు మండపాల వివరాలు నమోదు చేసి అనుమతి మేరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. గ్రామాలలో గణేశ్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు

భూ సంస్కరణలు అమలు చేయాలి



నవతెలంగాణ-మిరు దొడ్డి

రాష్ట్రంలో భూ సంస్కరణలను అమలు చేసి భూమి లేని నిరుపేదలకు భూ పంపిణీ చేయాలని సామాజిక పరివర్తన బృందం నేతలు డాక్టర్ కుమార్, పి.శంకర్ డిమాండ్ చేశారు. డిబిఎఫ్, రాష్ట్రీయ మూల్ నివాస్ సంఘ్ ఆధ్వర్యంలో అయిదోరోజు పాదయాత్ర అక్బర్ పేట భూంపల్లి మండలం ఎనగుర్తి, బొప్పాపూర్, అకారం,రఘొత్తంపల్లికి చేరుకుంది. ఈ సందర్భంగా డి బిఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్ మాట్లాడుతూ పేదలకు భూపంపిణీ చేయకుండా, భూసంస్కరణలు అమలు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందన్నారు.దళితులకు మూడ ఎకరాల భూమి పథకాన్ని అమలు చెయకుండా ప్రభుత్వం భూములను వంద కొట్లకు ఎకరాకు అమ్ముకొవడమే అభివృద్ధి అనడం తగద న్నారు.వ్యవసాయ మీద అధారపడి జీవిస్తున్న రాష్ట్రం లో తొమ్మిది లక్షల దళిత కుటుంబాలకు భూమి లేక కూలీలుగా బతకాల్సిన దాపురించిందన్నారు.పహణి లో తోలగించిన అనుభవదారు కాలాన్ని తిరిగి కొనసాగించి భూమి పై హక్కులు కల్పించాలన్నారు.ఉపాధి హమి పథకాన్ని ఎత్తివేతకు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కుట్రలను ఉపసంహరించుకొవాలన్నారు.డాక్టర్ కుమార్ మాట్లాడుతూ తరతరాలుగా కొనసాగుతున్న అంటరానితనానికి కారణమైన కుల వ్యవస్థ నిర్మూలనకు ప్రభుత్వం చర్యలు తీసుకొవాలన్నారు. డాక్టర్ అంబేద్కర్ అందించిన భారత రాజ్యాంగ హక్కుల పై అవగాహన పెంపొందించుకొవాలన్నారు.యవత చదువు తో పాటు చరిత్ర ను అధ్యయనం చేయాలన్నారు. బిసి కుల గణన చేపట్టాలని డిమాండ్ చేశారు. ఎనగుర్తి,అకారం గామాలలోని పాఠశాలను సందర్శించి సమస్యలను తెలుసుకొవడం జరిగింది.పాఠ్యాంశాలను బోధించే ఉపాధ్యాయులు ల లేకపోవడంతో పాఢశాలలో విద్యార్థుల సంఖ్య తగ్గుతున్నారని పాదయాత్ర బృందం గుర్తించింది.కనీస సౌకర్యాలు లేక విద్యార్థులు ఇబ్బందుల పావుతున్నారు.పాఠశాలలో మౌళిక సదుపాయాలు కల్పించాలన్నారు అకారం ఉన్నత పాఠశాలలో భారత రాజ్యంగ పిఠిక పై ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమంలో అర్ యంఎస్ నేత సురేందర్ సింగ్,,డిబిఎఫ్ నాయకులు దుబాషి సంజీవ్, దాసరి ఎగొండ స్వామి, బ్యాగరి వేణు పాల్గొన్నారు. పాదయాత్ర కు ఎనగుర్తి సర్పంచ్ గుండా శంకర్, బొప్పాపూర్ సర్పంచ్ అకారం సర్పంచ్ నాగభూ షణం ,అంబేద్కర్ సంఘం నాయకులు కమటం వెంకటస్వా మి, పాటల మల్లన్న,మెట్ల బాబు ,స్వామి,రాజు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలే నవ తెలంగాణ ఎజెండా

- కాంగ్రెస్ ప్రత్యేక సంచిక ఆవిష్కరించిన కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-గజ్వేల్

ప్రజా సమస్యల ఎజెండాగా నవ తెలంగాణ దినపత్రిక ముందుకు వెళుతోందని, ప్రత్యేక సంచికల ద్వారా ప్రజలకు మరింతగా చేరువవుతోందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొన్యాల బాలకృష్ణారెడ్డి, ఉడెం వెంకట కృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బత్తుల మమత, మైనార్టీ సెల్ గజ్వేల్ నియోజకవర్గం ఇంచార్జి అస్గర్ అన్నారు. గురువారం మన గజ్వేల్ మన కాంగ్రెస్ అనే ప్రత్యేక సంచికను అద్భుతంగా తీసుకొచ్చారని, కాంగ్రెస్ పార్టీ గజ్వేల్ పూర్వ చరిత్రను తీసుకు రావడం గొప్ప విషయమని అన్నారు. దివంగత మాజీ ఎమ్మెల్సీ మాదాడి రంగారెడ్డి రాజకీయ చరిత్రతో పాటు గజ్వేల్ లో నాలుగు సార్లు గెలిచిన మాజీ శాసనసభ్యులు దివంగత నేత గజ్వేల్ సైదయ్య గురించి ఇందులో అద్భుతంగా ప్రచురించినట్లు తెలిపారు. గజ్వేల్ నియోజకవర్గ అసెంబ్లీ కాంగ్రెస్ టికెట్ ఆశిస్తున్న పీసీసీ డెలిగేట్ సభ్యులు మాదాడి జస్వంత్ రెడ్డి నియోజకవర్గం పర్యటన కార్యక్రమాలను పార్టీ పిలుపు కార్యక్రమాలను మంచిగా ప్రచురించినట్లు అభినందించారు. నవతెలంగాణ దినపత్రిక అంతకుముందు ప్రజాశక్తి దినపత్రిక ప్రజా సమస్యల ఎజెండాగా ముందుకు వెళ్తూ ప్రభుత్వాల దృష్టికి తీసుకుపోతోందన్నారు. సమస్యలు పరిష్కరించే వరకు నిరంతరం పోరాడుతుందని గుర్తు చేశారు. నవ తెలంగాణ ఆవిర్భావం నుండి గజ్వేల్ నియోజకవర్గంలో ప్రత్యేక గుర్తింపు పొందిందని చెప్పుకొచ్చారు. ఏ పార్టీ అధికారంలో ఉన్న ప్రజాసమస్యలు వెలికి తీసి పరిష్కరించే వరకు తమవంతు పాత్రను నవ తెలంగాణ పోషిస్తోందని పేర్కొన్నారు. ఒక ప్రత్యేక సంచికను తీసుకోవడం అంత సులువు కాదన్నారు. పూర్తి సమాచారంతో దాదాపు 50 ఏళ్ల చరిత్రను నవతెలంగాణ దినపత్రికలో ప్రచురించడం సంతోషం కలుగుతుందన్నారు. రంగారెడ్డి గజ్వేల్ నియోజకవర్గం చేసిన సేవలను తూచా తప్పకుండా ఇందులో ప్రచురించారని పేర్కొన్నారు. నవతెలంగాణ యజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవేందర్ చౌదరి, చేతి రెడ్డి శ్రావణ్ రెడ్డి, రాజు, హనుమంతు, కనకయ్య, నవతెలంగాణ గజ్వేల్ ఇంచార్జి నాయిని యాదగిరి, స్థానిక విలేకరులు చెక్కల రమేష్, జాలని యాదగిరి, గజ్వేల్ ఏ డివిడి బాధ్యులు చెరుకు నరసింహ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ మండల పరిదిలోని పలుగుగడ్డ గ్రామానికి చెందిన నర్ర లక్ష్మి అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చేరారు కాగా అధిక మొత్తం లో డబ్బులు ఖర్చు అయ్యాయి విషయం తెలుసుకున్న సర్పంచ్ రాజేశ్వరి రవి ఆత్మ కమిటీ చైర్మన్ గుండ రంగారెడ్డిని సంప్రదించారు. వారి సూచన మేరకు రాష్ట్ర ప్రభుత్వం కు దరఖాస్తు చేసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మంజూరైన 35000 వేల రూపాయల చెక్కును రంగారెడ్డి గురువారం నాడు లబ్దిదారులకు అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ మరియు ఆర్థిక శాఖ మంత్రి హరీష్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమం పలుగుగడ్డ గ్రామ సర్పంచ్ శ్రీపతి రాజేశ్వరి రవి , మాందపూర్ ఉపసర్పంచ్ లింగాల ముత్యం పాల్గొన్నారు.

నర్సాపూర్‌లో రైతులకు శిక్షణ



నవతెలంగాణ-ములుగు

చార్వి ఎంపవర్మెంట్ సొసైటీ నర్సాపూర్ గ్రామ రైతులకు మష్రుమ్ పెంపకంపై గురువారం ట్రెనింగ్ ఇచ్చారు. ఈ ట్రెనింగ్ లో అరవై మంది రైతులు పాల్గొన్నారు. ఈ ట్రెనింగ్ లో భాగంగా నర్సాపూర్ గ్రామ రైతులకు మష్రుమ్స్ ఎలా పండించాలి ఎలా మార్కెటింగ్ చేసుకోవాలి అన్న విషయాల పైన ట్రెనింగ్ ఇవ్వడం జరిగింది రైతులను ప్రోత్సహించడానికి రైతులకు ఫ్రీగా మష్రుమ్ బెడ్స్ పంపిణీ చేయడం జరిగింది.మష్రుమ్ ఫామింగ్ మాత్రమే కాక రైతుల స్వయం ఉపాధి కోసం ఇంకా ఎన్నో రకాలైన ట్రెనింగ్ ఇస్తామని చార్వి ఎంపవర్మెంట్ సొసైటీ అధికారులు మేనేజర్ గగన్ శర్మ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ సందీప్ యాదవ్ తెలియజేశారు

రేషన్‌కార్డ్ దారులు ఈ కేవైసీ నమోదు చేయించుకోవాలి

- జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి తనూజ



నవతెలంగాణ-సిద్దిపేట

జిల్లాలోని రేషన్ కార్డ్‌దారులు ఈ కేవైసీ నమోదు చేయించుకోవాలని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి తనూజ సూచించారు. గురువారం పట్టణంలోని శ్రీనగర్ కాలనీ షాప్ నంబర్ 3803046 ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డుదారులకు ఈ కేవైసీ చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. ప్రస్తుతం రేషన్ దుకాణాలలో ఈపాస్ మిషన్ ఉండడంవల్ల ఈ కేవైసీ చేస్తున్నారని తెలిపారు. ముందుగా రేషన్ తీసుకెళ్లేందుకు వచ్చిన కార్డు ద్వారా ఈ కేవైసీ చేయించుకోవాలని సూచించారు. తదుపరి సమయంలో కార్డ్ దారులు కుటుంబ సభ్యులను ఈ కేవైసీ చేయాలని రేషన్ డీలర్లకు సూచిం చారు. అన్ని రేషన్ దుకాణంలో ఈ కేవైసీ చేస్తున్నారని, కార్డుదారులు సద్విని చేసుకోవాలన్నారు. సిద్దిపేట ఈపాస్ డిసి అనిల్ కుమార్, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సిబ్బంది సమ్మెతో తెరుచుకోని కార్యాలయం



నవతెలంగాణ-జగదేవపూర్

సిబ్బంది చేస్తున్న సమ్మెతో విద్యార్థులు విద్యార్థులు, ఉపాధ్యాయులు సమస్యలు ఎదుర్కొంటున్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగులు తమ సమస్యల పరిష్కారం కోసం గత 14 రోజుల నుండి సమ్మెకు పోవడంతో మండల వనరుల కేంద్రం మూతపడింది. ఎమ్ యి ఓ కార్యాలయం మూతపడడముతో విద్యాశాఖకు సంబంధించిన అన్ని రకాల పనులు ఎక్కడికక్కడ ఆగి పోయాయి. మండల వనరుల కేంద్రం కార్యాలయంలో పనిచేసే ఎంఐఎస్ ,సిసిఒ, సీఆర్పీ, ఐఈఆర్పీ, పీటీఐ, మెస్సెంజర్ లు తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని సమ్మెకు వెళ్ళడం వలన విద్యార్థులకు వచ్చే రాగిజావ, మధ్యాహ్న భోజన బిల్లులు, ఉపాధ్యాయులకు సంబంధించిన అన్ని రకాల పనులు నిలిచిపోయాయి. సిబ్బంది అందరూ సమ్మెకు వెళ్ళడం వలన ట్రాన్స్ పర్స్ కు సంభందించిన సమాచారం కూడా ప్రభుత్వం కు అందడం లేదు.సిద్దిపేట జిల్లాలో సుమారు 919 మంది సిబ్బంది సమగ్ర శిక్ష లో పని చేస్తున్నారు.వీరంతా సమ్మెకు పోవడము వలన విద్యాశాఖకు సంబంధించిన పనులు ఆగిపోయాయి.రాష్ట్ర వ్యాప్తంగా 22000మంది సమ్మెకు వెళ్లి వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని, రెగ్యులర్ చేయాలని, భీమా సౌకర్యం కల్పించాలని,ప్రభుత్వాన్ని వారు కోరుతున్నారు.

దుబ్బాకలో అంగన్వాడీల మానవహారం



నవతెలంగాణ -దుబ్బాక

దుబ్బాక పురపాలిక కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో 4వ రోజు గురువారం అంగన్వాడీ ఉద్యోగుల సమ్మెలో భాగంగా మానవహారం నిర్మించారు. అనంతరం అంగన్వాడి యూనియన్ జిల్లా కోశాధికారి పద్మ మాట్లాడుతూ తమ డిమాండ్ల సాధన కోసం శాంతియుతంగా సమ్మె చేస్తున్న అంగన్వాడీ ఉద్యోగులపై రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు బెదిరింపులకు పాల్పడడం సరైంది కాదన్నారు. నిరంతరం పేద,బడుగు,బలహీన వర్గాల ప్రజలకు, చిన్న పిల్లలకు సేవలందిస్తూ ఇటు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు అనేక రకాల సేవలందిస్తూ పనిచేస్తున్న అంగన్వాడీలను ఈ ప్రభుత్వాలు గుర్తించకపోవడం దుర్మార్గమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ ఉద్యోగుల పైన కొనసాగుతున్న వేధింపులను వెంటనే ఆపాలన్నారు.పెరుగుతున్న ధరలకనుగుణంగా కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలన్నారు .రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఆయాలకు రూ.5 లక్షలు, టీచర్లకు రూ.10 లక్షలు ఇవ్వాలన్నారు.అంగన్వాడి ఉద్యోగులందరినీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు.అంగన్వాడి ఉద్యోగులు రిటైర్మెంటైన సందర్భంలో తమకు వచ్చే వేతనంలో సగం పెన్షన్ అమలు చేయాలన్నారు.అంగన్వాడీలతో అనేక పనులు చేయించుకుంటున్న ఈ రాష్ట్ర ప్రభుత్వం వారికి కనీస వేతనం కూడా చెల్లించకపోవడం బాధాకరమన్నారు.సమ్మెలో లేనటువంటి సంఘాలతో చర్చలు జరపడం పూర్తిగా అప్రజాస్వామికమని మండిపడ్డారు.రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి అంగన్వాడీల సమస్యల్ని పరిష్కరించాలన్నారు. సీఐటియు దుబ్బాక టౌన్ కన్వీనర్ కొంపెల్లి భాస్కర్,అంగన్వాడి ఉద్యోగులు నాగరాణి, లక్ష్మి, రమ, స్వరూప, పున్నమ్మ ప్రేమలత, విజయ, కవిత, మంజుల, పాల్గొన్నారు.

పార్కింగ్ కష్టాలు

- మహతి ఆడిటోరియం ఎదుట అడ్డదిడ్డంగా వాహనాల పార్కింగ్
- సమీప స్వగృహాల ప్రజలకు ఇబ్బందులు







నవతెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ పట్టణంలో ముత్రాజ్‌పల్లి రోడ్డులో నిర్మించిన మహతి ఆడిటోరియంలో నిర్వహించే ప్రభుత్వ, ప్రైవేటు కార్యక్రమాల కారణంగా సమీప స్వహ గృహాల ప్రజలకు పార్కింగ్ కష్టాలు, ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. మహతి ఆడిటోరియంలో నిర్వహించే ప్రభుత్వ కార్యక్రమాలకు వచ్చే అధికారులు, ప్రజలు, లబ్దిదారులు వాహనాలు తీసుకువచ్చి ముత్రాజ్పల్లి రోడ్డు పై ద్విచక్ర వాహనాలు, ఫోర్ వీలర్స్ రోడ్డుపైనే నిలవడం వల్ల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. మల్లన్న సాగర్ కాలనీ సమీపంలో ఉండటం వల్ల ఆ రోడ్డు గుండా మల్లన్న సాగర్ నిర్వాసితులు 14 గ్రామాల ప్రజలు రాకపోకలు సాగిస్తున్నారు. అంతేకాకుండా పట్టణ ప్రజలు సమీప కాలనీ నివాసం ఉంటున్న వారు ఇబ్బందులు పడుతున్నారు. మహతి ఆడిటోరియం నిర్మించినప్పటికీ తగిన పార్కింగ్ లేకపోవడంతో పక్కకు ఉన్న రోడ్లపై వాహనాలు నిలిపి సమావేశాలకు వెళ్తున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీష్ రావు, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి తో పాటు జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ తదితరులు మహతి ఆడిటోరియంలో గజ్వేల్ నియోజకవర్గం సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలు స్థానికంగా ఆరిటోరియంలోనే నిర్వహిస్తున్నారు. మహతి ఆడిటోరియం లో పార్కింగ్ స్థలం లేకపోయింది. గతంలో కలెక్టర్ గా పని చేసిన ఎమ్మెల్సీ వెంకట్రాంరెడ్డి మహతి ఆడిటోరియం నిర్మాణం జరిగింది. అయితే పక్కకు పాలసీతల కేంద్రం కు మరో చోట స్థలం కేటాయించి నిర్మించాలని ప్రతిపాదించారు. కానీ కా ం ్ య ం ా ప ం దాచలేకపోయింది. దీంతో మహతి ఆడిటోరియం చుట్టూ ఉన్న చిన్న చిన్న గల్లులో ద్విచక్ర వాహనాలు, ఫోర్ వీలర్స్ నిలుపుకొని అధికారులు లబ్ధిదారులు సమావేశాలకు వెళ్తున్నారు. దీని మూలంగా ఇండ్లలోకి వెళ్లే స్థానిక నివాస ప్రజలు ఇబ్బందులు గురవుతున్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు ఈ విషయంలో జోక్యం చేసుకొని మహతి ఆడిటోరియం పక్కకున్న పాల శీతల కేంద్రం అక్కడి నుండి తొలగించి మరోచోట నిర్మించాలని అప్పుడు పార్కింగ్ ఇబ్బందులు ఉండాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. మంత్రి దృష్టికి తీసుకెళ్తా.. ఆత్మ కమిటీ చైర్మన్ ఊ డెం కృష్ణారెడ్డి మహతి ఆడిటోరియంలో పార్కింగ్ సమస్యను రాష్ట్ర ఆర్థిక ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు దృష్టికి తీసుకెళ్తా, మహతి ఆడిటోరియంలో పార్కింగ్ స్థలం లేకపోయింది. గతంలో జిల్లా ఉన్నంత అధికారులు మహతి ఆడిటోరియం నిర్మించినప్పుడు పక్కకు ఉన్న పాలసీతల కేంద్రాని తొలగించి పార్కింగ్ స్థలాలు ఇందులో కలపాలని ప్రతిపాదించినట్లు ఆయన గుర్తు చేశారు. నిర్వహించే ప్రభుత్వ కార్యక్రమాలు, ప్రైవేట్ కార్యక్రమాల వల్ల వచ్చే వాహనాలు రోడ్లపై నిలుపుతున్నారు. దీంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు.

ఘనంగా హిందీ భాషా దినోత్సవం



నవతెలంగాణ-సంగునూరు

హిందీ భాష దినోత్సవం సందర్భంగా గురువారం నం గునూరు ఉన్నత పాఠశాలలో విద్యార్థులు హిందీ భాష ప్రాముఖ్యతను వివరిస్తూ వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పాఠశాల ఇంచార్జి హెచ్ఎం నాగలక్ష్మీ మాట్లాడుతూ దేశ సమగ్రతను తెలిపేది హిందీ భాష, స్వాతంత్ర ఉద్యమంలో హిందీ భాష దేశ ప్రజల్ని ఏకం చేసి ఉద్యమం వైపు నడిపించిందన్నారు.ఈ కార్యక్రమంలో హిందీ ఉపాధ్యాయులు డి. మహిపాల్ రెడ్డి,ఎం అనిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. సాంస్కృతిక ప్రదర్శనలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతుల ప్రధానోత్సవం చేశారు.

ఉచిత వైద్య శిబిరం అభినందనీయం



నవతెలంగాణ-మర్కుక్

ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటోన్న ప్రజల కోసం మెడిసిటీ హాస్పిటల్ మేడ్చల్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని మర్కుక్ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్ అన్నారు. గురువారం మర్కుక్ మండల కేంద్రంలోని మెడిసిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని మేడ్చల్ హాస్పిటల్ డాక్టర్లతో కలసి ఆయన ప్రారంభించారు.ఈ వైద్య శిబిరంలో 120. మంది పేషంట్లకు, షుగర్ బీపీ ఇతర పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ భాస్కర్ మాట్లాడుతూ గ్రామాలలో ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం వలన, దూరప్రాంతాలకు వెళ్లి వైద్యం చేయించుకునే రోగులకు ఇది ఒక సదవకాశమన్నారు. కార్యక్రమంలో వైద్యులు మాస్, ఘగన,శృతి,తేజ,మార్కెటింగ్ ఇంచార్జి కుమార స్వామి , బాలకృష్ణ ,ప్రజలు,తదితరులున్నారు.

బీజేపీ అక్బర్‌పేట-భూంపల్లి మండల అధ్యక్షులుగా అరిగే కృష్ణ ముదిరాజ్



నవతెలంగాణ-మిరు దొడ్డి

నూతన మండలం గా ఏర్పడిన అక్బర్ పేట భూంపల్లి మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులుగా బిజెపి సీనియర్ నాయకుడు అరిగే కృష్ణ ముదిరాజ్‌ని దుబ్బాక శాసనసభ్యులు మాధవనేని రఘునందన్ రావు నియమించారు. పార్టీని క్రమశిక్షణతో ముందుకు తీసుకెళ్లాలని, పార్టీ నాయకులకు కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాల్సిందిగా కోరారు. ఈ సందర్భంగా నూతనంగా నియామకమైన అక్బర్ పేట భూంపల్లి మండల అధ్యక్షుడు అరిగే కృష్ణ మాట్లాడుతూ తనపై నమ్మకంతో నూతనంగా ఏర్పడిన అక్బర్ పేట భూంపల్లి మండలానికి అధ్యక్షునిగా నియమించినందుకు దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు కృతజ్ఞతలు తెలిపారు.

ఉద్యాన విశ్వవిద్యాలయం, ధనుక అగ్రిటెక్ లిమిటెడ్ మధ్య ఒప్పందం



నవతెలంగాణ-ములుగు

మండల పరిధిలోని శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం, ధనుక అగ్రిటెక్ లిమిటెడ్ న్యూఢిల్లీల మధ్య గురువారం పరస్పర అవగాహన ఒప్పందం డాక్టర్ బి నీరజ ప్రభాకర్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ ఒప్పంద ముఖ్య ఉద్దేశం రైతులు డీలర్లు ప్రభుత్వ ఏజెన్సీలో ఉద్యానరంగంపై ఆసక్తి కలిగి ఉన్న వివిధ భాగస్వాములు ట్రెనింగ్ కార్యక్రమాలను ప్రోత్సహించడం, ఎఫ్ పి ఓ లు పరిశోధ రంగాలలో పరస్పర సహకారంతో సహా ఏదైనా ఇతర ఏజెన్సీలను కలుపుకొని వాటిని ప్రోత్సహించడం అన్నారు. కార్యక్రమంలో డాక్టర్ ఏ భగవాన్ డాక్టర్ ఏ కిరణ్ కుమార్ డాక్టర్ ఎం రాజశేఖర్ డాక్టర్ ఎన్ శ్రీనివాసన్ అభిషేక్ గనుక డాక్టర్ పరశురామయ్య తదితరులు పాల్గొన్నారు

తెలంగాణలో నియంతృత్వ పాలన



నవతెలంగాణ-దుబ్బాక

తొమ్మిదేళ్లుగా ఇంటికో ఉద్యోగం ఇస్తానని, ఉద్యోగం లేని వారికి నిరుద్యోగ భృతి చెల్లిస్తానన్న సీఎం కేసీఆర్ ఇప్పటివరకు అమలు చేసింది లేదు. నేడు ఆ ఊసే ఎత్తడం లేదని బిజెపి దుబ్బాక మున్సిపాలిటీ అధ్యక్షుడు కిష్టమ్మగారి సుభాష్ రెడ్డి విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో నియంతృత్వ, నిరంకుశ పాలన కొనసాగుతుందని మండిపడ్డారు. కేంద్ర మంత్రి,బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అరెస్టును ఖండిస్తూ గురువారం దుబ్బాక పురపాలిక కేంద్రంలోని బస్టాండ్ ఎదుట బిజెపి ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. వారు మాట్లాడుతూ తెలంగాణలోని నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలను కల్పించాలని డిమాండ్ చేస్తూ 24 గంటల దీక్షకు పూనుకున్న రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డిని అక్రమంగా అరెస్టు చేయడం హేయమైన చర్యగా అభివర్ణించారు.బేషరతుగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు.వచ్చే ఎన్నికల్లో నిరుద్యోగుల చేతిలోనే కెసిఆర్ సర్కారుకు పతనం తప్పదని హెచ్చరించారు.బిజెపి నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

నవతెలంగాణ

మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

శుక్రవారం | 15 సెప్టెంబర్ 2023 | www.navatelangana.com

ఆర్టీసీ ప్రభుత్వంలో విలీనంపై హర్షం



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

ఆర్టీసీ సంస్థను ప్రభుత్వం లో విలీనం చేయడానికి ఆమోదం తెలిపిన రాష్ట్ర గవర్నర్ తమిళిసై సుందర్ రాజన్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ ఆర్టిసి డిపో టీఎంయూ అధ్యక్షులు జక్కుల నర్సింలు తెలిపారు. నెల రోజుల క్రితం ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తున్నట్లు సీఎం కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారన్నారు. ఆ సమయంలో ఆమోదం కోసం గవర్నర్ తమిళిసై కి సీఎం కేసీఆర్ ఫైల్ పంపగా ఫైల్ పై సంతకం చేయలేదన్నారు. నెల రోజుల తర్వాత ప్రభుత్వంలో విలీనం చేసుకోవడానికి ఎలాంటి అభ్యంతరం లేదని ఆమోదం తెలపడం పట్ల ఆర్టీసీ కార్మికులు హర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు. ఆర్టీసీ కార్మికుల శ్రమను ప్రభుత్వం గుర్తించి ప్రభుత్వ ఉద్యోగులుగా చేసుకోవడం పట్ల సీఎం కేసీఆర్, గవర్నర్ కి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ప్రజలకి ప్రభుత్వానికి వారధిలో పనిచేస్తున్న ఆర్టీసీ కార్మికుల గుర్తింపు వారి జీవితాల్లో వెలుగు నింపింది అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం కార్మికుల, కర్షకులకు అండగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో టీఎంయూ నాయకులు కనకయ్య, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

బోరు మోటార్ పంపుసెట్‌కు మరమ్మతు



నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని ముత్తన్నపేట గ్రామంలోని ఎస్సీ కాలనీ యందు నెలకొన్న నీటి సమస్యపై' ముత్తన్నపేట నూతన ఎస్సీ కాలనీలో తాగునీటి కటకట'అనే శీర్షికతో నవతెలంగాణ దినపత్రిక కథనం గురువారం ప్రచురితమైంది. నవతెలంగాణ కథనానికి తక్షణమే స్పందించిన సర్పంచ్ కనగండ్ల రాజేశం, పంచాయతీ కార్యదర్శి రాజేంద్ర ప్రసాద్ ప్రత్యేక శ్రద్ధ వహించి పంచాయతీ సిబ్బందితో బోరుబావి మోటార్ పంపు సెట్‌లో తలెత్తిన సాంకేతిక లోపానికి మరమ్మతులు చేయించారు. తక్షణమే స్పందించిన సర్పంచ్‌కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలుపుతూ నూతన ఎస్సీ కాలనీలో నీటి కటకటకు తాత్కాలిక పరిష్కారం కాకుండా శాశ్వత పరిష్కారం కోసం త్వరితగతిన నూతన మిషన్ భగీరథ పైపు లైన్ నిర్మాణం చేపట్టి ప్రభుత్వం చెబుతున్న ప్రకారం ఇంటింటా తాగునీరందించాలని కాలనీ వాసులు విజ్ఞప్తి చేశారు.

విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్దాలి

- **ఎమ్మెల్సీ కూర రఘోత్తమ రెడ్డి**

నవతెలంగాణ-సిద్దిపేట

ఉపాధ్యాయులు అంకిత భావంతో పనిచేసి విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్ది, సమాజానికి అందించాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూర రఘోత్తమరెడ్డి అన్నారు. బుధవారం రాత్రి సిద్దిపేటలోని విపంచి ఆడిటోరియంలో సిద్దిపేట లయన్స్ క్లబ్ అధ్వర్యంలో జిల్లా స్థాయిలో 20 మంది మహిళ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏటా లయన్స్ క్లబ్ వారు రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపిక చేసి సన్మానాలు చేయడం శుభసూచకం అన్నారు. ఎంతో పోరాడి సాధించుకున్న తెలంగాణ బంగారు తెలంగాణ గా మారాలంటే ఉపాధ్యాయుల తోనే సాధ్యమవుతుందన్నారు. విద్యావ్యవస్థ పటిష్టంగా ఉంటేనే అన్ని వ్యవస్థలు పటిష్టమవుతాయన్నారు. విద్యారంగ సమస్యలు, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం పై ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు. ఉపాధ్యాయులు సంతోషంగా ఉంటేనే విద్యా బోధన సక్రమంగా జరుగుతుందన్నారు. సన్మానాలు పొందుతున్న ఉపాధ్యాయులే ఉత్తములు కాదని, ఎంతోమంది ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేసి విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. సన్మానం పొందుతున్న ఉపాధ్యాయులు అందరికీ ఆదర్శనీయులుగా నిలవాలని అన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ కడవెరుగు మంజుల రాజనర్సు మాట్లాడుతూ సమాజాభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో ఉంటుందన్నారు. అన్ని వృత్తుల కన్నా ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవప్రదమైందన్నారు. ఈ ఏడు మహిళా ఉపాధ్యాయులను సన్మానం చేయడం, అందుకు తాను రావడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లక్ష్మి , వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్-2 అమర్నాథ్ రావులు, సిద్దిపేట అధ్యక్ష, కార్యదర్శులు జ్యోతి, నిర్మల రాణి, కోషాధికారి సుధారాణి, ప్రోగ్రాం చైర్మన్ రాముని భాస్కర్, ప్రతినిధులు గంప రమేష్, వినోద్ మోదాని, నల్ల నాగరాజు, కొమురవెల్లి రమేష్, నారాయణ,



సత్యం,వై వి సురేష్ కుమార్,భాస్కర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, అశోక్ రెడ్డి, రాజ బహదూర్ రెడ్డి, జోజి,మాధవి, నర్సింహచారి, శ్రీధర్ , భగవాన్, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

కోర్టు కోసం ఎంపీడీవో కార్యాలయ భవనాన్ని స్వాధీనపరుచుకున్న అధికారులు



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల మండల కేంద్రానికి ఇటీవల మున్సిఫ్ కోర్టు ను ప్రభుత్వం మంజూరు చేసిన విషయం విధితమే. కోర్టు ఏర్పాటు కోసం ప్రతిపాదించిన ఎంపీడీవో కార్యాలయ భవనాన్ని బుధవారం సాయంత్రం సిద్దిపేట జిల్లా కోర్టు అధికారులు స్వాధీనం చేసుకున్నారు. కార్యక్రమంలో జిల్లా కోర్టు ప్రధాన అడ్మినిస్ట్రేటివ్ అధికారి ఎం. సూర్యనారాయణ మూర్తి, జిల్లా కోర్టు అడ్మినిస్ట్రేటివ్ అధికారి రవీందర్, సూపరిడెంట్ శ్రీధర్,ఎంపీపీ ఉల్లంపల్లి కరుణాకర్,చేర్యాల బార్ అసోసియేషన్ అధ్యక్షులు భూమిగారి మనోహర్,ప్రధాన కార్యదర్శి తాటికొండ ప్రణీత్, సాంస్కృతిక,క్రీడల కార్యదర్శి అంకని సురెందర్, కోశాధికారి పొన్నం సురేష్ తదితరులు ఉన్నారు. ఇప్పటివరకు మండల పరిషత్ కార్యాలయంగా ఉన్న భవనాన్ని కోర్టు అధికారులు స్వాధీనం చేసుకోవడంతో పక్కనే ఉన్న ఐకెపి భవనంలోకి మార్చినట్లు ఎంపీపీ ఉల్లంపల్లి కరుణాకర్ గురువారం తెలిపారు.

రాష్ట్ర స్థాయికి ఎంపికైన సిద్దన్నపేట



నవతెలంగాణ-నంగునూరు

స్వచ్ఛ సర్వేక్షన్ లో భాగంగా సిద్దిపేట జిల్లా నంగ నూరు మండలం సిద్దన్నపేట గ్రామ పంచాయతీ ఉత్తమ స్వచ్ఛ సర్వేక్షన్ రాష్ట్ర స్థాయి అవార్డుకు ఎంపికైంది. తాగునీరు, పారిశుద్ధ్య మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం 2018 నుండి స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమం ముఖ్య ఉద్దేశం గ్రామాల్లో పారిశుద్ధ్య మౌలిక వసతుల కల్పన, ప్రజల్లో పారిశుధ్యం పైన అవగాహన అనే అంశాల పైన విస్తృతంగా సర్వే నిర్వహించి ర్యాంకులను ఇచ్చారు. ఈ సంవత్సరం స్వచ్ఛ సర్వేక్షన్ లో భాగంగా సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం సిద్దన్నపేట ఉత్తమ స్వచ్ఛ సర్వేక్షన్ ఎంపిక చేశారు. అలాగే నంగునూరు మండలంలోని సిద్దన్నపేట గ్రామ పంచాయతీని రాష్ట్ర, జాతీయస్థాయిలో నామినిట్ చేశారు.గురువారం మంత్రి దయక రావు చేతుల మీదుగా సర్పంచ్, ఉప సర్పంచ్, పంచాయతీ కార్యదర్శికి అవార్డుతో పాటుగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి దేవకీదేవి, ఎంపీడీఓ వేణుగోపాల్, ఈసీ పాషా,ఎస్ బీఎం సత్యం, గ్రామ సర్పంచ్ డాకూరి కనకవ్వ, ఎంపీటీసీ బెదురు తిరుపతి, ఉప సర్పంచ్ బెదురు లచ్చవ్వ, నాయకులు డాకూరి భాస్కర్ రెడ్డి, బెదురు మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

భూ సంస్కరణలు అమలు చేయాలి

- **సామాజిక పరివర్తన బృందం డిమాండ్**



నవతెలంగాణ-దుబ్బాక రూరల్

రాష్ట్రంలో భూ సంస్కరణలను అమలు చేసి భూమి లేని నిరుపేదలకు భూ పంపిణీ చేయాలని సామాజిక పరివర్తన బృందం నేతలు డాక్టర్ కుమార్,పి.శంకర్ డిమాండ్ చేశారు. గురువారం డీబీఎఫ్, రాష్ట్రీయ మూల్ నివాస్ సంఘ్ ల ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్ర ఐదవ రోజు ఎనగుర్తి, బొప్పాపూర్, అకారం, రఘోత్తంపల్లి వరకు చేరుకుంది. ఈ సందర్భంగా పి.శంకర్ మాట్లాడుతూ పేదలకు భూపంపణి చేయకుండా, భూసంస్కరణలు అమలు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందన్నారు.దళితులకు మూడ ఎకరాల భూమి పథకాన్ని అమలు చెయకుండా ప్రభుత్వం భూములను వంద కొట్లకు ఎకరాకు అమ్ముకొవడమే అభివృద్ధి అనడం తగద న్నారు.వ్యవసాయ మీద అధారపడి జీవిస్తున్న రాష్ట్రంలో తొమ్మిది లక్షల దళిత కుటుంబాలకు భూమి లేక కూలీలుగా బతకాల్సిన దాపురించిందన్నారు.పహణిలో తోలగించిన అనుభవదారు కాలాన్ని తిరిగి కొనసాగించి భూమి పై హక్కులు కల్పించాలన్నారు. ఉపాధి హామీ పథకాన్ని ఎత్తివేతకు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కుట్రలను ఉపసంహరించుకొవాలన్నారు. డాక్టర్ కుమార్ మాట్లాడుతూ తరతరాలుగా కొనసాగుతున్న అంటరానితనానికి కారణమైన కుల వ్యవస్థ నిర్మూలనకు ప్రభుత్వం చర్యలు తీసుకొవాలన్నారు. డాక్టర్ అంబేద్కర్ అందించిన భారత రాజ్యాంగ హక్కుల పై అవగాహన పెంపొందించుకొవాలన్నారు.యవత చదువు తో పాటు చరిత్ర ను అధ్యయనం చేయాలన్నారు. బిసి కుల గణన చేపట్టాలని డిమాండ్ చేశారు. ఎనగుర్తి, అకారం గ్రామాలలోని పాఠశాలను సందర్శించి సమస్యలను తెలుసుకున్నామన్నారు. పాఠ్యాంశాలను బోధించే ఉపాధ్యాయ్యులు లేకపోవడంతో పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గుతున్నారని ఈపాదయాత్ర బృందం గుర్తించిందని పేర్కొన్నారు. కనీస సౌకర్యాలు లేక విద్యార్థులు ఇబ్బందుల పావుతున్నారు.పాఠశాలలో మౌళిక సదుపాయాలు కల్పించాలన్నారు .ఆకారం ఉన్నత పాఠశాలలో భారత రాజ్యంగ పిఠిక పై ప్రతిజ్ఞ చేయించారు.ఈ పాదయాత్ర లో అర్ యంఎస్ నేత సురేందర్ సింగ్,,డిబిఎఫ్ నాయకులు దుబాషి సంజీవ్, దాసరి ఎగొండ స్వామి, బ్యాగరి వేణు , ఎనగుర్తి సర్పంచ్ గుండా శంకర్,బొప్పాపూర్ సర్పంచ్, అకారం సర్పంచ్ నాగభూషణం, అంబేద్కర్ సంఘం నాయకులు కమటం వెంకటస్వామి, పాటల మల్లన్న,మెట్ల బాబు, స్వామి,రాజు తదితరులు పాల్గొన్నారు.

పిల్లలను సన్మార్గంలో పెంచాలి



నవతెలంగాణ-సిద్దిపేట

నేటి సమకాలీన పరిస్థితుల్లో పిల్లలు చెప్పిన మాట వినకపోవడం పరిపాటి అయిపోయిందని, దీనివల్ల ఎంతోమంది మాతృమూర్తులు కలత చెందుతున్నారని సరస్వతి విద్యాపీఠం మాతృమండలి సభ్యులు అనిత అన్నారు. ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో మాతృమండలి సభ్యులు మాట్లాడుతూ తల్లి ఒడి, దేవుని గుడి, చదువుల బడి ఈ మూడు భారతీయుల శ్రద్ధా క్షేత్రాలు అని, విదేశీ దాడుల వల్ల ఈ మూడు శ్రద్ధా క్షేత్రాలు ధ్వంసం కావడంతో సమాజంలో అనేక అసాంఘిక కార్యక్రమాలు జరగడం మనం చూస్తున్నామన్నారు. వీటిని అధిగమించేందుకు పిల్లలను చిన్నప్పటినుండి సన్మార్గంలో పెంచడం ఎంతో ముఖ్యమని, దీనికి ఈ మూడు శ్రద్ధాక్షేత్రాలను బలోపేతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ శ్రద్ధా క్షేత్రాలలో మొదటి క్షేత్రం అయిన తల్లి ఒడిని బలోపేతం చేసేందుకు తమ వంతు కృషి చేస్తున్నామని తెలిపారు. పిల్లల పెంపకంలో తల్లిదండ్రులు పడుతున్న ఇబ్బందులను తొలగించడానికి మాతృమండలి ఆధ్వర్యంలో సిద్దిపేటలో మాతృమూర్తులతో వర్క్ షాప్ నిర్వహిస్తున్నామన్నారు. ఈనెల 17న సిద్దిపేట జిల్లా కేంద్రంలోని కొండా భూదేవి గార్డెన్లో ఈ వర్క్ షాప్ జరుగుతుందని తెలిపారు. ఈ వర్క్ షాప్ లో దక్షిణ మధ్య క్షేత్ర సంఘటన మంత్రి లింగం సుధాకర్ రెడ్డి పాల్గొని మాతృమూర్తులకు పిల్లల్ని పెంచడంలో మెలకువలు నేర్పిస్తారన్నారు. పిల్లలు సెల్ ఫోన్లకు అలవాటు కాకుండా ఫిజికల్ గేమ్, మైండ్ గేమ్‌ల వైపు మళ్లించేలా తల్లులకు పలు సూచనలు చేస్తారని, ఈ వర్క్ షాప్ లో సిద్దిపేట పట్టణ పరిసర ప్రాంతాల మాతృమూర్తులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సంఘం సభ్యులు పాల్గొన్నారు.

స్వచ్ఛసర్వేక్షన్ అవార్డుకి ఎంపికైన దమ్మకపల్లి

36



నవతెలంగాణ-కొండపాక

కొండపాక మండలం దమ్మక్క పల్లి గ్రామం స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ అవార్డుకి ఎంపికైంది. బుధవారం రాత్రి మంత్రి తన్నీరు హరీష్ రావు చేతుల మీదుగా సిద్దిపేటలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో సర్టిఫికెట్ స్థానిక సర్పంచ్ ప్రజాప్రతినిధులకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సర్పంచి నీల మల్లేశం ను అభినందించారు . ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ ర్యాగల దుర్గయ్య ఎంపీటీసీ అరుట్ల లక్ష్మీ కనకయ్య ఎంపీడీవో రాంరెడ్డి ఎంపీ ఓ వీర రాజు పంచాయతీ కార్యదర్శి యాదగిరి అంగన్వాడి టీచర్ ఆశ వర్కర్ వెలుగు సిఏ తదితరులు పాల్గొన్నారు

రేపు రుతుప్రేమ అవగాహన సదస్సు

నవతెలంగాణ-నంగునూరు:నంగునూరు మండలం బద్దిపడగ గ్రామంలో ఈ నెల 16న మధ్యాహ్నం 3.00 కి జరగబోయే రుతు ప్రేమ అవగాహన సదస్సుకు దర్గపల్లి, బద్దిపడగ మహిళలు హాజరు కావాలని మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి అన్నారు.ఆరోగ్య విషయంలో మంత్రి హరీష్ రావు ఎంతో కృషి చేస్తున్నారని ఇట్టి అవకాశాన్ని ప్రతి మహిళా సద్వినియం చేసుకోవాలని సూచించారు.అనంతరం మన ఊరు మన బడి పనులను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ఉమా, గ్రామ సర్పంచ్ వేముల కొండల్ రెడ్డి, ఎంపీటీసీ ఎడ్ల జ్యోత్స్న నరసింహారెడ్డి,ఏపీఎం ఆంజనేయులు, మహిళా గ్రూప్ లీడర్లు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే



నవతెలంగాణ -దుబ్బాక

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో ఏర్పడేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని కాంగ్రెస్ దుబ్బాక మున్సిపల్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఇస్తారిగల్ల మల్లేశం అన్నారు. తెలంగాణ ప్రజలు కేసీఆర్ పాలనతో విసిగిపోయారని, వారంతా కాంగ్రెస్ వైపే ఉన్నారని స్పష్టం చేశారు. గురువారం దుబ్బాకలో ఆయన మాట్లాడారు. మాజీ మంత్రి చెరుకు ముత్యంరెడ్డి కుమారుడు శ్రీనివాస్ రెడ్డికే దుబ్బాక కాంగ్రెస్ టికెట్ వస్తుందన్నారు. దుబ్బాక అభివృద్ధి ముత్యంరెడ్డి హయాంలోని జరిగిందన్నారు. వచ్చే ఎన్నికల్లో దుబ్బాక ఎమ్మెల్యేగా చెరుకు శ్రీనివాస్ రెడ్డి భారీ మెజారిటీతో గెలవడం తథ్యమన్నారు.

గొంతమ్మ కోరికలు కోరట్లేదు

- **సిఐటియు యూనియన్, అంగన్వాడీ జిల్లా అధ్యక్షురాలు లక్ష్మి**



నవతెలంగాణ-దౌల్తాబాద్

కనీస వేతనాలను అమలు చేసి అంగన్వాడీ ఉద్యోగుకు పెరిగిన ధరలకు అనుకూలంగా కనీస వేతనాలను పెంచాలని సిఐటియు యూనియన్ జిల్లా అంగన్వాడి అధ్యక్షురాలు లక్ష్మి డిమాండ్ చేశారు. నాలుగు రోజులుగా నిరువాదిక సమ్మె చేస్తున్న ప్రభుత్వం, అధికారులు బెదిరింపులకు పాల్పడడం బాధాకరమన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడి ఉద్యోగులతో వెట్టి చాకిరి చేయించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం కనీస వేతనం నెలకు 26 వేపాలను చెల్లించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్స్ కు 10లక్షలు ఆయాలకు 5లక్షలు ఇవ్వాలనీ డిమాండ్ చేశారు.నిర్వహిస్తున్న మరణించిన కుటుంబాలను ఆదుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. ఉమర్ సుల్తానా, రమాదేవి శ్యామల, కవిత ,ఇంద్ర ,శ్యామల ,మంజుల ,సులోచన, కవిత ,ప్రతిభ తో పాటు పాల్గొన్నారు.


మాతృమూర్తులకు పోషకాహారం తప్పనిసరి



నవతెలంగాణ-రాయపోల్

గర్భిణీలు బాలింతలు కిశోర బాలికలకు పోషకాహారం తప్పనిసరిగా అవసరమని గర్భిణులకు పుట్టబోయే బిడ్డ సురక్షితంగా ఉండాలంటే పోషకాహారం తీసుకోవాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ షబానా, సర్పంచ్ కొండారి సంధ్యారాణి గణేష్ అన్నారు. గురువారం రాయపోల్ మండలం రాంసాగర్ గ్రామం అంగన్వాడి కేంద్రంలో పోషకాహార మాసోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలకు పోషకాహారం పై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ప్రతి సంవత్సరం పోషణ్ అభియాన్ లో భాగంగా సెప్టెంబర్ 1 నుండి 30 వరకు పోషకాహార మాసోత్సవాలు నిర్వహించడం జరుగుతుంది.తల్లిపాల ప్రాముఖ్యత, పోషకాహారం గురించి వివరించడం జరిగింది. గర్భిణీ, బాలింత మహిళలు అందరూ తప్పనిసరిగా పోషకాహారం తీసుకోవాలని, అప్పుడే పండంటి బిడ్డకు జన్మనిస్తారని, బిడ్డకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు లేకుండా జన్మించాలి అంటే తల్లి తప్పనిసరిగా పౌష్టిక ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. గర్భిణీలు ఎల్లప్పుడూ వైద్యుల సూచనల మేరకు ఆరోగ్య ఆహార నియమాలను పాటించాలని తెలిపారు. ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాలలో గర్భిణులకు పౌష్టికాహారం అందించడం జరుగుతుందని తెలిపారు.ప్రతి ఒక్కరు రోజు పౌష్టికాహారం తీసుకోవాలని, పౌష్టికాహారం వలన కలిగే ఉపయోగాలపై గర్భిణీ,బాలింత స్త్రీలందరికీ అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ముఖ్యంగా గర్భిణీ మహిళలు ఈ సమయంలో ఎలాంటి మానసిక ఒత్తిడులకు గురి కావద్దని, ఆరోగ్యానికి హాని కలిగించే ఏ పని చేయకూడదని, ఎల్లప్పుడూ ఆనందంగా ఉన్నట్లయితే పుట్టబోయే బిడ్డ ఆరోగ్యవంతంగా జన్మిస్తారని తెలియజేశారు. ప్రతి మహిళకు జీవితంలో అమ్మ అని పిలిపించుకోవాలని ఎంతో కుతూహలంగా ఉంటుందని అమ్మతనం అనేది ఎంతో అద్భుతమైనదన్నారు. కాబట్టి గర్భిణీలు అన్ని రకాలుగా జాగ్రత్తలు తీసుకుంటూ పండంట బిడ్డకు జన్మనివ్వాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ టీచర్లు రామలక్ష్మి, రమణ, గర్భిణీ, బాలింత మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఘనంగా హిందీ భాషా జాతీయ దినోత్సవం



నవతెలంగాణ-చేర్యాల

జాతీయోద్యమంలో అఖిల భారతాన్ని జాగృతం చేసి ఏకతాటిపై నడిపేందుకు హిందీ భాష ఆనాడు దోహద పడిందని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జి. సర్వేశ్వర్ రెడ్డి తెలిపారు. హిందీ జాతీయ భాష దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం చేర్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీజీ స్ఫూర్తితో 19 49 సెప్టెంబర్ 14న రాజ్యాంగం లోని 351 వ అధికరణం 8వ షెడ్యూల్లో హిందీ భాషను కేంద్ర ప్రభుత్వం అధికార భాషగా గుర్తిస్తూ పొందపరిచారని తెలిపారు. మొట్టమొదటగా 19 53 సెప్టెంబర్ 14న హిందీ భాషా దినోత్సవాన్ని జరుపుకోవడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు బి. కవిత, వెంకటేశ్వర్లు, మధు, పరశు రాములు, రవి, శ్యాంసుందర్, స్వప్న, పద్మలత, చంద్రమోహన్, సంపత్, రేవతి, భవాని ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం ఆవిష్కరణ





నవతెలంగాణ-ములుగు

బహుజనులను ఏకం చేసి నైజాములపై పోరాడి గొప్ప వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి అన్నారు. సిద్దిపేట జిల్లా ములుగు మండలం సింగన్నగూడలో కల్లు గీత సంఘం అధ్యక్షుడు స్వామి గౌడ్ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్,బిఆరెస్ రాష్ట్ర యువత విభాగం ఉపాధ్యక్షుడు జుబేరు పాషా,సర్పంచ్ బాలకృష్ణ,సీనియర్ నాయకుడు అర్జున్ గౌడ్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాపన్న గౌడ్ లకే కాదు అన్ని అణగారిన వర్గాలకు చెందిన వ్యక్తి అని తెలిపారు. మహనీయుల విగ్రహాలు పెట్టుకోవడమే కాదు వారి ఆశయాలను గూర్చి నేటి తరానికి వివరించాలన్నారు. కల్లు గీత సంఘం అధ్యక్షుడు స్వామి గౌడ్ మాట్లాడుతూ సుమారు 350 ఏళ్ల క్రితం ఆనాటి మొగల్ పాలకుల దౌర్జన్యాలకు ,నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన మరాఠయోధుడు చత్రపతి శివాజీ సమకాలికులు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని పేర్కొన్నారు. ముఖ్యంగా తెలుగు గడ్డపై తిరుగుబాటు చేసి 33 కోటలను జయించి స్వతంత్ర రాజ్యాలను ఏర్పాటు చేసి గోల్కొండ కోటను 6 నెలల పాటు పాలించిన గొప్ప బహుజన వీరులు అని వెల్లడించారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సిఎం కెసిఆర్ ఆదేశాల మేరకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి,వర్ధంతులను అధికారికంగా నిర్వహించడంతోపాటు చారిత్రక ట్యాంక్ బండ్ పై వారి విగ్రహాన్ని ప్రభుత్వం తరపున ఏర్పాటు చేయడానికి అనుమతి ఇచ్చారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అన్ని కులాలకు మతాలకు వృత్తుల ప్రోత్సాహానికి అనేక చర్యలు చేపట్టిన ఘనత సీఎం కేసీఆర్ కే దక్కుతుందన్నారు. గీత కార్మికులు సాహసోపేతమైన వృత్తిని కొనసాగిస్తూ ప్రజల ఆరోగ్యానికి కల్లు, క్యాన్సర్, కిడ్నీ గుండె సంబంధమైన రోగాల నుండి ప్రజలను కాపాడుతున్నారన్నారు . తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గౌడ్ల సంక్షేమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇస్తుందన్నారు వీటితోపాటు వైన్ షాప్ లలో 15శాతం రిజర్వేషన్లు అమలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గౌడసంఘం అధ్యక్షుడు చంద్రగౌడ్,ఉపాధ్యక్షుడు నరేష్ గౌడ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ రామ గౌడ్,మహాదేవుని శ్రీనివాస్ గౌడ్,వార్డు సభ్యులు భిక్షపతి గౌడ్,జూలకంటి నాగరాజు గౌడ్,దుర్గం హరీష్ గౌడ్,చిన్నగౌడ్,రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

విశ్వకర్మ యజ్ఞం నిర్వహణ విరాళం



నవతెలంగాణ-ములుగు

విశ్వకర్మ మనుమయ సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి సందర్భంగా విశ్వకర్మ యజ్ఞం నిర్వహణ కొరకు బి ఆర్ ఎస్ రాష్ట్ర యువజన నాయకులు జుబేర్ పాషా గురువారం విశ్వకర్మ సభ్యులకు రూ.21 వేల విరాళం అందించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ విమోచన దినోత్సవం రోజు విశ్వకర్మ యజ్ఞం నిర్వహించడం అభినందనీయమన్నారు సీఎం కెసిఆర్ విశ్వకర్మల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్నారన్నారు గజ్వేల్లో విశ్వకర్మలు నూతనంగా నిర్మించే శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం కు తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో విశ్వకర్మ మనుమయ సంఘం పట్టణ అధ్యక్షులు గడియారం వెంకటచారి ప్రధాన కార్యదర్శి విఠలచారి కోశాధికారి అరుణోజు లక్ష్మీనరసింహ చారి ఆర్ అండ్ ఆర్ కాలనీ పల్లె పహాడ్ మాజీ సర్పంచ్ శ్రీనివాస చారి పాల్గొన్నారు.

PUBLIC NOTICE

The General public is hereby informed that our clinet Shriram Finance Limited Boduppal Branch, Hyderabad Dist is dealing with financing business in the course of business **Sri. Singirala Ramesh, S/o. Sathaiah,** approached our client for finance and accepted to deposit his title deeds in respet of his property i.e. **All that the house bearing No.2-69/2, admeasuring 89.44 Sq.yards or equivalent to 74.78 Sq.mtrs, Situated at Shanigaram Village, Koheda Mandal, Siddipet District, under Shanigaram Gram Panchayath and Bounded as follows:- NORTH:** House of Singirala Venkaiah, **SOUTH:** House of Singirala Ramaiah, **EAST:** Road, **EAST:** House of Singirala Mahesh towards security for the loan availed by him. If any person or persons having any claim, right, title or interest in the above said property may approach the undersigned within 7 days from the date of this publication or else our clinet will proceed with the transaction.

S.SRINIVAS RAO
A.SUPRIYA
ADVOCATES
H.No.2-19-79/A/10/A,
Balaji Enclave Extn, East
Kalyanpur, Uppal, Hyd - 500 039
Cell: 9948104019

IN THE COURT OF THE HON'BLE PRL., SENIOR CIVIL JUDGE: AT BHONGIR
I.A.NO. 102 OF 2017
IN
O.S. NO.194 OF 2016

Between :
Kurella Bhagyamma & others ....Petitioners/Plaintiffs
AND
Kurella @ Vadla Guruvaiah & others ....Respondents/Defendants

To
(R-13) Bottu Srinivas, S/o. Kistaiah, Aged 54 years, Occ: Business, R/o. H.No.6-3-804, Ameerpet,Hyderabad.
(R-15) Samboji Annapurna @ Thirumala Annapurna, W/o. Shiva Shankar, Aged 23 years, Occ: House wife, R/o. H.No.2-101, Tellapur Village, Ramachandrapuram Mandal, Sanga Reddy District.
(R-22) Baindla Bhagyamma, W/o. Pentaiah, Aged 34 years, Occ: House wife, R/o. H.No.5-40, Madhapur Village, M. Thurkapally Mandal, Yadadri Bhuvanagiri District.

NOTICE

Please take notices that the above named petitioners/plaintiffs are filed the above I.A. and suit against you and others as proposed respondents/defendants No. 13, 15 and 22 for declaration and recovery of possession in respect of the lands in the Sy.No. 188/, admg Ac.0-26 ½ gts, Sy.No.188/ . admg Ac.0-15 gts. Sy.No.188/ /3, admg Ac.0-10 ½ gts, Sy.No.188/ /4 admg Ac.0-10 ½ gts and Sy.No.188/ /1 admg Ac.0-10½ gts total admg Ac.1-33 gts dry land situated at M. Thurkapally Village and Mandal, Yadadri Bhuvanagiri district and the above I.A. and suit is posted to 22-09-2023 for your appearance. Therefore you may appear in person or through an Advocate by 10-30 A.M. on 22-09-2023. In case of your absence on the said date and time before the said court, the matter will be decided in ex-parte.

// BY ORDERS OF THE HON'BLE COURT//
PAILLA LINGA REDDY
Advocate, Bhongir,
Cell: 98480 26024
Tel: (08685) 243400.
Place: Bhongir,
Date:14-09-2023.

IN THE COURT OF THE HON'BLE IVTH ADDL. DISTRICT JUDGE AT: SANGAREDDY
Crl. M.P. No: 16 OF 2023
IN
M.C No. 14 OF 2020

BETWEEN:
Smt.Mekala Sujatha & another ...Petitioner/Petitioner
AND
Sri. Mekala Sai Baba ...Respondent/Respondent

To,
Sri. Mekala Sai Baba S/o Yellaiah, Aged about 36 years, Occ: Police Constable PC No.2112, R/o H.No: 3-06-47, Nawabpet Street, Medak Town and District.

NOTICE

Take notice that the above named petitioners filed petition under section 128 of Cr.P.C for arrears amount in MC No. 14 of 2020 on the file of Hon'ble IVTH Addl. District Judge at Sangareddy y. The said Crl. M.P. is posted to 10-10-2023 at 10-30 A.M for your appearance by parson or through an advocate, failing which the case will be decided in your absence on merits against you.

// BY ORDER OF COURT //
M.GIRIDHAR,
G.VISHNU VARDHAN,
Advocates-Sangareddy.

IN THE COURT OF THE PRL DISTRICT AND SESSIONS JUDGE, AT: HYDERABAD
E.A. No. 107 OF 2022
IN
E.P. No. 5 OF 2017

Between:
Dr.M.Jaya & ors ...PETITIONERS
AND
Dr.Baba & ors ...RESPONDENTS.

To
6) Putli Begum W/o.late Khaja Mohinuddin aged about 65 yrs Occ: house hold R/o 12-4-149 2, Murshad gadda, Siddipet, medak.
7) Md. Fakeer BabaS/o.late Khaja Mohinuddin aged about 40 yrs Occ: Business R/o 12-4-149/2, Murshad gadda, Siddipet, medak.

Please take notice that the above EA filed by the Decree holders against you for recovery of money & stands posted to **26-09-2023** @ 10.30 A.M. for your appearance. If you fail to attend and appear before the Court on above mentioned day and at that time either in person or through an Advocate/Pleader duly instructed, the matter will be heard and decided Exparte.

(BY ORDER OF THE COURT)
SAIBABA PAMPANA
ADVOCATE
Flat No 301, Sree residency MIG 738 Phase 2, KPHBcolony Kukatpally, Hyderabad-85

IN THE COURT OF THE HON'BLE IVTH ADDL. DISTRICT JUDGE AT: SANGAREDDY
O.S.No. 264 OF 2022

BETWEEN:-
Seri Anjamma and another ...Plaintiffs
AND
P.Shivamma and others ...Defendants

To,
D8. Sri K.Narsing Rao S/o Bhaskar Rao, Aged 53 years, Occ: Agriculture,
D9. Sri K.Shyam Rao S/o Bhaskar Rao, Aged 51 years, Occ: Agriculture,
D10. Sri K.Hanmanth Rao S/o Bhaskar Rao, Aged 49 years, Occ: Agriculture,
D11. Sri B.Lingappa S/o Veerappa, Aged 66 years, Occ: Agriculture,
D12. Sri B.Maneppa S/o Veerappa, Aged 56 years, Occ: Agriculture,
Defendants 8 to 12 are R/o Jambgi village, Raikode Mandal, Sanga reddy district, Telangana state.

NOTICE

Take notice that the above named Plaintiffs filed the Suit for partition and separate possession in respect of the suit schedule property against you and others along with injunction petition vide in IA No.930 of 2022 on the file of Hon'ble IVTH ADDL. DISTRICT JUDGE AT SANGAREDDY. The said case is posted to 11-10-2023 at 10-30 A.M for your appearance by parson or through an advocate, failing which the case will be decided in your absence on merits against you.

// BY ORDER OF COURT //
M.GIRIDHAR,
Advocate-Sangareddy

PUBLIC NOTICE

The general public hereby informed that **MANNE GANESH S/o. MANNE LACHAIAH,** aged about 33 years, Occ: Private Employee, Resident of H.No.3-35-342, Sanjeevaiah Nagar, East Marredpally, Secunderabad, Hyderabad., has approached the Shriram Finance Ltd., Medchal Branch, Hyderabad., by put his document by way of mortgage in respect of Schedule of Property to secure the future Liability towards Loan amount. If any person or person's having any objections. Right, claim, title, interest over the Schedule of Property shall approach the undersigned with support of their claim within seven days, failing which the loan amount shall be sanctioned **MANNE GANESH S/o. MANNE LACHAIAH,** and no claim or no objection of any kind thereafter will be entertained.

SCHEDULE OF THE PROPERTY

All that the Piece and Parcel of Open Place, admeasuring the area of 180 Sq.Yds, in Sy.No.454/UU, Situated at Toopran Village, Toopran Mandal, Within the Limits of Toopran Municipality, Medak District., and bounded by: **NORTH:** Open Place of Marri Swapna, **SOUTH:** Open Place of Sonteni Swathi, **EAST**: 30Feet Wide Road (Road No.7). **WEST**: Open Place of Sanganaboina Praveen Kumar Yadav.

BY
R. VENKATESHWAR RAO
ADVOCATE
#5-3-29, Ramalayam Temple, Kukatpally, Hyderabad-500 072
Cell: 8519985749, 939109356

నవతెలంగాణ

మండపాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి

- సీపీ ఎన్.శ్వేత

నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

వినాయక మండపాల ఏర్పాటుకు పోలీసు శాఖ నుంచి తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని సీపీ ఎన్.శ్వేత అన్నారు. పోలీసు శాఖ రూపొందించిన పోర్టల్ ద్వారా వివరాలను తప్పకుండా నమోదు చేసుకోవాలన్నారు. http://policeportal.tspolice.gov.in సైట్‌లో వివరాలు నమోదు చేయాలన్నారు. దరఖాస్తును పోలీస్‌స్టేషన్‌లో అందించాలని సూచించారు.

కేసీఆర్ ప్రయాణం ఎర్రవెల్లి నుంచి చర్లపల్లికే



నవతెలంగాణ- సిద్దిపేట: ప్రధానమంత్రి, కేంద్ర హోంమంత్రి సీఎం కేసీఆర్‌ను అత్యంత అవినీతి పరుడన్నారు చర్యలు ఎందుకు తీసుకో వడం లేదని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి న తర్వాత కేసీఆర్ ప్రయాణం ఎర్రవెల్లి నుంచి చర్లపల్లికే అని మాజీ పీసీసీ అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య అన్నారు. తాడూరి బాలగౌడ్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ మోడీ పరిపాలన విభ జించు పాలించు అన్నట్లు ఉందని, మోడీ వచ్చా క రాజకీయాలకే ప్రాధాన్యత ఇచ్చారు తప్ప స మాజం శ్రేయస్సు కోసం కాదని అన్నారు. కాంగ్రె స్ పార్టీ మొట్టమొదటిసారి సి డబ్ల్యు సి మీటింగ్ తెలంగాణ విలీన దినోత్సవం రోజున హైదరాబాద్ లో మీటింగ్ జరుగుతుందని తెలిపారు. సోనియా గాంధీ సభ ద్వారా దేశానికి దిశ నిర్దేశం చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్య క్షుడు నర్సారెడ్డి, కాంగ్రెస్ నాయకులు గూడూరి శ్రీనివాస్, తాడూరి శ్రీనివాస్, దరిపల్లి చంద్రం, సూర్య వర్మ అత్తు, గంప మహేందర్, బొమ్మల యాదగిరి , దేవులపల్లి యాదగిరి, గాడి పల్లి శ్రీనివాస్ రెడ్డి, మీసం నాగరాజ్ పాల్గొన్నారు.

ఎన్నికల తర్వాత సీఎం నిజస్వరూపం తేల్చుతాం

నవతెలంగాణ-గజ్వేల్

సీఎం కేసీఆర్ నైజం, నిజస్వరూపం ఏమిటో ఎన్నికల తర్వాత తేల్చుతా మని తెలంగాణ మాజీ పీసీ సీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మ య్య అన్నారు. గురువారం గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సిరెడ్డి ఇంటిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మేమేంటో గజ్వేల్ నియోజకవర్గ ప్రజలకు తెలుసని, మాట మీద లేకుండా దోపిడీ లక్ష్యంగా పని చేస్తున్న ఏకైక వ్యక్తి సీఎం కేసీఆర్ అని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత జైలుకు వెళ్లే మొదటి వ్యక్తి కేసీఆర్ అని అన్నారు. కమీషన్ల పనులే చేస్తున్నారు తప్ప సామాన్యులకు ఎలాంటి ఉపయోగం లేదన్నారు. నియోజకవర్గంలో నిరుపేదల భూములు లాక్కొని అభివృద్ధి చేస్తామన్నడం ఎంతవరకు సమంజసమన్నారు. నియోజవర్గ ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా ఆయన నెరవేర్చలేదన్నారు. వచ్చే ఎన్నికల్లో గజ్వేల్లో కేసీఆర్ ఓటమి తప్పదన్నారు. ఈనెల 17న తుక్కుగూడలో జరిగే కాంగ్రెస్ పార్టీ సమావేశానికి భారీ ఎత్తున కార్యకర్తలు తరలి రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి పిసిసి కార్యదర్శి నాయిని యాదగిరి, గొల్లపల్లి నరేందర్ రెడ్డి గజ్వేల్ వర్గల్ కొండపాక కుక్కునూరు పల్లి మర్కుక్ తూప్రాన్ ములుగు మండల అధ్యక్షులు, మైనార్టీ జాకీర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుంటుకు శ్రీను నక్క రాములు గౌడ్ వహిద్ ఖాన్, బాబా, శివారెడ్డి జాంగీర్ హసన్ పాల్గొన్నారు.

యువత భవిష్యత్ కోసమే పోరాటం

నవతెలంగాణ-గజ్వేల్ : తెలంగాణలోని 25 లక్షల మంది యువకుల భవిష్యత్ కోసం పోరాటం చేస్తున్న కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి అరెస్టును బిజెపి నాయకులు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిజెపి సిద్దిపేట జిల్లా కార్యదర్శి కుడిక్యాల రాములు, బీజేవైఎం సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్, బిజెపి గజ్వేల్ మండల అధ్యక్షులు పంజాల అశోక్ గౌడ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో శాంతియుతంగా దీక్షలు చేసుకునే హక్కు కూడా లేదా ప్రతిపక్షాలకు కెసిఆర్ పాలన, వ్యవహారం చూస్తుంటే అనాటి నిజాం, కాస్మీ రాజాకార్లను చూస్తున్నట్లుంది అన్నారు. పోరుబాటతో తెలంగాణ ఉద్యమాన్ని ఉధృతం చేసిన గొప్ప నాయకుడు కిషన్ రెడ్డి, అలాంటి వారిని ఒక తీవ్రవాదిలాగా గొరగొర గుంజుకుంటు వెళ్తారా ఇదేనా ఒక ఉద్యమ బిడ్డకు ఇచ్చే గౌరవం ఇదేనా అన్నారు. బిజెపి గజ్వేల్ మండల ప్రధాన కార్యదర్శి పంజాల వెంకట్ గౌడ్, బీజేవైఎం గజ్వేల్ మండల అధ్యక్షులు వేములవాడ మహేష్ చారి, బీజేవైఎం గజ్వేల్ పట్టణ ప్రధాన కార్యదర్శి కాశమైన నవీన్ డిల్లీ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి చర్యలు

నవ తెలంగాణ- గజ్వేల్

మల్లన్న సాగర్ కాలనీలో ఉన్న జర్నలిస్ట్ కాలనీ లో నెలకొన్న సమస్యలను పరిష్కారానికి యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటామని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి, కమిషనర్ విద్యాధర్ అన్నారు. గురువారం జర్నలిస్టులు తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను తక్షణమే పరిష్కరిస్తామని పేర్కొన్నారు. జర్నలిస్టు కాలనీలో ఎదుర్కొంటున్న డ్రైనేజీ శానిటేషన్ సమస్యతోపాటు క్షేత్రస్థాయిలో పిచ్చి మొక్కలను తొలగించి నూతన మొక్కలను నాటుతామని వారు తెలిపారు. అంతేకాకుండా పూర్తిస్థాయిలో సమస్యలను రెండు మూడు రోజుల్లో పరిష్కరిస్తామని వారు పేర్కొన్నారు. జర్నలిస్టు కాలనీలో ప్రత్యేకంగా జిమ్ము ఏర్పాటు చేస్తామని వారు హామీ ఇచ్చారు. జిమ్ముకు సంబంధించిన స్థలాన్ని జర్నలిస్టులు చూపించినట్లు తెలిపారు.

కల్లుగీత కార్మికుల మహాధర్నా పోస్టర్ ఆవిష్కరణ





నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

సిద్దిపేట జిల్లా కేంద్రం ప్రజా సంఘాల కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు కోహెడ కొమురయ్య గౌడ్ అధ్యక్షతన కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బూడిద గోపి పోస్టర్ ఆవిష్కరణ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఐదు లక్షల కుటుంబాలు కల్లుగీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారు. తాళ్లు ఎక్కే క్రమంలో ప్రమాదం జరిగి వందలాదిమంది చనిపోవడం, కాళ్ళు చేతులు విరగడం, నడుము పడిపోవడం జరుగుతుంది.రాష్ట్రంలో రెండు రోజులకు ఒకరు చనిపోతున్నారు. వీరి ప్రమాద నివారణ చర్యలు తీసుకోవాలని, సేఫ్టీ మోకులు ఇవ్వాలని, సభ్యులందరికీ ద్విచక్ర వాహనాలు ఇవ్వాలని, 2023-24 బడ్జెట్ లో గీత కార్మికులకు కేటాయించిన డబ్బులు వెంటనే విడుదల చేయాలని, మునుగోడు ఉప ఎన్నికలలో కేటీఆర్ ఇచ్చిన హామీలు అమలు చేయాలని, తదితర 18 డిమాండ్ల పరిష్కారం కోసం. 2023 సెప్టెంబర్ 22 న హైదరాబాద్ లోని ఇందిరా పార్కు వద్ద జరిగే మహాధర్నాకు రాష్ట్ర నలుమూలల నుండి వేలాది మంది గీత కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కార్యదర్శి బండకింది అరుణ్, రాష్ట్ర కమిటీ సభ్యులు అనగోని నర్సింహులు, బండి కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు ఆకుల కనకయ్య, పల్లిపాటి కనక రాజు, బండకింది సత్యనారాయణ, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్లు మేరింఢ్ల శ్రీనివాస్, హన్మండకాడి నవీన్,జిల్లా కమిటీ సభ్యులు రావుల శ్రీనివాస్, తాళ్లపల్లి కనకయ్య,ముత్యం వర్దరాములు, ఆకుల ప్రదీప్,హన్మండకాడి యాదగౌడ్, శ్రీనివాస్, సంతోష్, మల్లేశం, సత్తయ్య,పాలశంకర్,రమేష్, పాల్గొన్నారు

నవతెలంగాణ-చేర్యాల

కల్లుగీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 22న హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ వద్ద జరిగే మహాధర్నా ను జయప్రదం చేయాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బండ కింది అరుణ్ కుమార్ కార్మికులకు పిలుపునిచ్చారు. మహా ధర్నాకు సంబంధించిన వాల్ పోస్టర్లను గురువారం చేర్యాల పట్టణ శివారులోని రేణుక ఎల్లమ్మ దేవాలయ ఆవరణలో పట్టణ గౌడ సంఘం అధ్యక్షుడు అంబాల బుచ్చి రాములు గౌడ్ అధ్యక్షతన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా అరుణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో 5 లక్షల కుటుంబాలు కల్లుగీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నాయని, తాళు ఎక్కే క్రమంలో ప్రమాదం జరిగి వందలాదిమంది చనిపోవడం, కాళ్ళు చేతులు విరగడం, నడుము పడిపోవడం జరుగుతుందని అన్నారు. రెండు రోజులకు ఒకరు చనిపోతున్నారని, ప్రమాద నివారణ చర్యలు చేపట్టి సేఫ్టీ మోకులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సభ్యులందరికీ ద్విచక్ర వాహనాలు ఇవ్వాలని, 2023-24 బడ్జెట్ లో గీత కార్మికులకు కేటాయించిన డబ్బులు వెంటనే విడుదల చేయాలన్నారు. మునుగోడు ఉప ఎన్నికలలో మంత్రి కేటీఆర్ ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరారు.తదితర డిమాండ్ల పరిష్కారం కోసం ఈ నెల 22 ఇందిరా పార్కు వద్ద జరిగే మహాధర్నాకు వేలాది మంది గీత కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో సంఘం సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ మేరింఢ్ల శ్రీనివాస్, చెక్కిళ్ళ కనకయ్య, అంబాల నాగులు,పచ్చిమడ్ల వెంకటయ్య, బొంగోని భాస్కర్, బుడిగే వెంకటేష్,గూడాల గణేశ్,బురగోని శ్రీనివాస్, పచ్చిమడ్ల సిద్ది రాములు, బుడిగె శ్రీనివాస్, ముషిని భాస్కర్,కొంతం శ్రీహరి, బండి గోపాల్, పచ్చిమడ్ల శ్రీనివాస్,అంబాల రాములు, బుడిగె రమేష్,బుడిగె సత్యనారాయణ,అంబటి గోపాల్, పోతుగంటి వెంకటయ్య,పోతుగంటి కృష్ణమూర్తి, పచ్చిమడ్ల ప్రేమ్ కుమార్,శ్రీనివాస్, విజయ్, పచ్చిమడ్ల కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ సమ్మె పట్ల రాష్ట్ర ప్రభుత్వ తీరు సరికాదు

నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

రాష్ట్రవ్యాప్తంగా అంగన్ వాడీ టీచర్లు, హెల్పర్లు చట్టబద్ధంగా సమ్మె చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం సమ్మెను విచ్ఛిన్నం చేయడానికి కుట్ర పన్నుతోందని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి రవికుమార్ అన్నారు. గురువారం అంగన్వాడీల సమ్మెకు సంఘీభావం ప్రకటించి అనంతరం సిడిపిఓకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమ్మె చేస్తున్నామని 15 రోజుల ముందే అంగన్వాడీ టీచర్స్ మరియు హెల్పర్స్ రాష్ట్ర ప్రభుత్వానికి సమ్మె నోటీస్ ఇచ్చారని అన్నారు. నోటీసు ఇచ్చినప్పటికీ పరిష్కారం కోసం ఎటువంటి చర్యలు జరపకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని అన్నారు. అంగన్వాడీ టీచర్స్ మరియు హెల్పర్స్ ను ప్రభుత్వం పట్టించుకోక పోవడంతో సమ్మెలోకి వెళ్తే ఇప్పు



డు బెదిరింపులకు గురి చేస్తూ సమ్మెను విచ్ఛిన్నం చేయ టానికి కుట్రలు పన్నటం ప్రభుత్వానికి సరికాదని అన్నారు. ఎన్ని కుట్రలు పన్నిన సమస్యల పరిష్కారం అయ్యేంతవరకు సమ్మె కొనసాగుతుందని అన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పద్మ యూనియన్ నాయకుల లక్ష్మీ, భాగ్య, తిరుమల, అనిత, అంజమ్మ శంకరమ్మ ,రాధ తదితరులు పాల్గొన్నారు.

అవార్డుకు ఎంపికైన నంగునూరు పంచాయతీ



నవతెలంగాణ-నంగునూరు

జిల్లా స్థాయిలో నంగునూరు గ్రామ పంచాయతీ స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ పురస్కారం అవార్డుకు ఎంపికైంది. ఐదువేల పైన జనాభా కలిగిన గ్రామ పంచాయతీలలో ఉత్తమ ప్రతిభ కనబర్చినందుకు 2023 లో నంగునూరు గ్రామానికి జిల్లా ప్రథమ స్థానంలో స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ అవార్డ్ పొందారు. బుధవారం మంత్రి హరీష్ రావు చేతుల మీదుగా పురస్కారం లభించింది. సర్పంచ్ చౌడుచెర్ల మమతా జయపాల్ రెడ్డి , ఎంపీటీసీ కోల సునీత మహేందర్ గౌడ్, గ్రామపంచాయతీ కార్యదర్శి చంద్రకళ మాట్లాడుతూ ఈ అవార్డ్ అందుకోవడం కోసం సహకరించినందుకు ప్రజలకు, ప్రజాప్రతినిధులకు,అధికారులకు, గ్రామ పంచాయతీ సిబ్బందికి ప్రతీ ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.గ్రామాభివృద్ధి కోసం ఎల్లవేళలా కృషి చేస్తున్న మంత్రి హరీష్ రావుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

బదిలీలు, పదోన్నతులు పారదర్శకంగా చేపట్టాలి

- ఎస్టీయూ జిల్లాధ్యక్షుడు పట్నం భూపాల్



నవతెలంగాణ-బెజ్జంకి

సుదీర్ఘకాలం అనంతరం రాష్ట్రంలో జరుగుతున్న ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు పారదర్శకంగా చేపట్టాలని ఎస్టీయూ జిల్లాధ్యక్షుడు పట్నం భూపాల్ ప్రభుత్వాన్ని కోరారు. గురువారం మండల పరిధిలోని బెజ్జంకి క్రాస్ రోడ్, దాచారం, వీరాపూర్, తోటపల్లి, లక్ష్మీపూర్, బేగంపేట ,వడ్లూర్, బెజ్జంకి, కల్లెపల్లి, చీలాపూర్ గ్రామాల పాఠశాలల్లో ఎస్టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా పట్నం భూపాల్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల ఉమ్మడి సర్వీసు, సీనియారిటీ దెబ్బతినకుండా చర్యలు చేపట్టాలని, పదోన్నతులలో నాట్ విల్లింగ్ ఆప్షన్ ఇవ్వడానికి సమ్మతించినందున ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. పీఆర్‌సీ నియామకం చేసి ఐఆర్ ప్రకటించాలని, సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని కోరారు. పాఠశాలల్లో స్కావెంజర్స్ ను నియమించి సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు మ్యాడ శ్రీధర్,జిల్లా ఆర్థిక కార్యదర్శి వడ్లకొండ శ్రీనివాస్, మండలాధ్యక్షుడు రామంచ రవీందర్, జిల్లా కౌన్సిలర్ సభ్యులు నారోజు శంకరాచారి, మండల ఆర్థిక కార్యదర్శి షాబుద్దీన్, ఉపాధ్యాయురాలు సుచరిత పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి

నవతెలంగాణ-గజ్వేల్ : బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు గుంటుక శ్రీనివాస్ అన్నారు. గురువారం గజ్వేల్ పట్టణంలో నిరుపేద కుటుంబాలకు చెందిన చిక్కుడు పోశయ్య, పాతూరి బాలయ్య ఇటీవల అనారోగ్యంతో చనిపోయిన వారిని ఆదుకుంటున్నామని అన్నారు. ప్రభుత్వం కూడా ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు చెప్పారు. నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం సహాయం అందించాలన్నారు. ఆర్థికంగా లేకపోవడం వల్ల ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ విషయాన్ని తెలుసుకొని ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో తగిన సాయం అందించామన్నారు. బాధిత కుటుంబాలను పరామర్శించి మనోధైర్యం నింపినట్లు ఆయన చెప్పారు. ప్రధానకార్యదర్శి పిట్ల అంజనేయులు ,నాచారం గుట్ట డైరెక్టర్ చింతశ్రీను, కార్యదర్శి కొట్టాల శ్రీ ను,గుంటుకు యాదగిరి, గుంటుకు సామి,చిక్కుడు రాములు, కాళ్ళ సాయి, గుళ్ళసత్యనారాయణ, పిట్ల గాలయ్య, ఎల్లం, లక్ష్మణ్, శ్రీను, సాయి పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-దౌల్తాబాద్

తెలంగాణ రాష్ట్రంలో నిరంకుశ పాలన కొనసాగుతుందని బిజెపి మండల పార్టీ అధ్యక్షులు పోతరాజు కిషన్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని శివాజీ చౌరస్తాలో ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం స్థానిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి 24 గంటల దీక్షను చేస్తుంటే దీక్షను భగ్నం చేసి అరెస్టు చేయడం సరైనది కాదని వారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నిరంకుశ పాలన కొనసాగుతుందని ఇలాంటి పరిపాలన ఏ ముఖ్యమంత్రి కూడా చేయలేదని వారు హెచ్చరించారు. ఇప్పటికైనా నిరుద్యోగస్తులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని వారు మండిపడ్డారు లేనియెడల రేపు జరగబోయే ఎన్నికల్లో నిరుద్యోగులు అందరూ ఏకమై ముఖ్యమంత్రి



కెసిఆర్ కు తగిన గుణపాఠం చెప్పాలని ఆయన మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బొల్లం స్వామి బిజెపి సీనియర్ నాయకులు భూపాల్ రెడ్డి అనిల్ రెడ్డి రాజిరెడ్డి సత్యనారాయణ గౌడ్ రమేష్ సుచిత్ గౌడ్ శ్రీనివాస్ బోరింగ్ శ్రీను ఆంజనేయులు రమేష్ శ్రీకాంత్ సతీష్ రాజు గణేష్ మరకటి నర్సింలు నరేష్ తో పాటు పాల్గొన్నారు



విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ

నవతెలంగాణ-వట్‌పల్లి

డీఎస్‌ఆర్ విజన్ ఫౌండేషన్ చైర్మెన్ దొడ్ల శ్రీనివాసరెడ్డి సహకారంతో తెలంగాణ సోషల్ ఫోరం (టీఎస్ఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు ల చంద్రశేఖర్, కార్యదర్శి ఎల్.వేణుగోపాల్ మండలంలోని కేరూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు, పెన్నుల, గ్లాసులను గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో పేద విద్యార్థులే ఉంటారని.. వారికి విద్యా ప్రమాణాలు పెంచడానికే ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. డీఎస్‌ఆర్ ఫౌండేషన్ గత పదేండ్లుగా ఇలాంటి ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టిందన్నారు. కాగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సర్పంచ్‌లు ఫౌండేషన్ వారిని అభినందిస్తూ.. ఇలాగే ముందుకు సాగాలన్నారు. అనంతరం టీఎస్ఎఫ్ నాయకులకు, ప్రజాసంఘాల నాయకులకు, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మనిటరీ కమిటీ సభ్యులు కాశవ్వాగ ఇమ్మయ్యకు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది శ్రీకాంత్, నర్సింగ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చింత రమేష, బీఆర్ఎస్ నాయకులు ప్రభాకర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పేదింటి ఆడపిల్లలకు అండగా 'సతీష్ కిట్'

నవతెలంగాణ-కొండాపూర్



మండల పరిధిలోని తెర్పోల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, జనహృదయనేత సతీష్ ఓ స్వచ్ఛంద సంస్థను నెలకొల్పి పేదింటి ఆడపిల్లలకు అండగా నిలుస్తున్నారు. ఒకరికొకరు చేయందిస్తే.. మానవహారంగా మారి ఎంతటి సమస్యనైనా కూకటివేళ్లతో పెకలించవచ్చు అనే నమ్మకంతో ముందుకు సాగుతున్నారు. అందులో భాగంగా పుట్టిన ప్రతీ ఆడపిల్లకు 'సతీష్ యువసేన' స్వచ్ఛంద సంస్థ ద్వారా రూ.2000 ఆర్థిక సాయాన్ని అందిస్తున్నాడు. ఈ బృహత్తర కార్యక్రమాన్ని మొదటగా తన స్వగ్రామమైన తెర్పోల్ నుంచి ప్రారంభించాడు. కాగా గురువారం మల్యాపూర్ చింతల్‌లో.. ఆడపిల్ల కిట్టు పథకం వాల్ పోస్టర్లను ఆవిష్కరించి నియోజకవర్గంలో ప్రచార రథాలను పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేద ఇండ్లల్లో పుట్టే ప్రతీ ఆడబిడ్డకు అండగా ఉండి తన వంతు సహాయ సహకారాలు చేయాలన్నదే తన ముఖ్య ఉద్దేశమన్నారు. తనకు ఏ రాజకీయ పార్టీ అండలేదని.. తనకు ఎమ్మెల్యే టికెట్ ఏ పార్టీ ఇచ్చినా, ఇవ్వకపోయినా సంగారెడ్డి నియోజకవర్గంలో సేవా కార్యక్రమాలు చేస్తానన్నారు. ప్రస్తుతం తన జన్మదినోత్సవం సందర్భంగా ఈ సేవా కార్యక్రమాలను మరింత విస్తరించనున్నట్టు చెప్పారు. ఇకనుంచి సంగారెడ్డి నియోజకవర్గంలో పుట్టిన ప్రతీ ఆడపిల్లకు తనవంతుగా రూ.2000, ఆడపిల్లల చదువు కోసం రూ.5000, పెండ్లి సమయంలో రూ.10,000 అందిస్తానన్నారు. ఈనెల 22 నుంచి వీటిని అమలు చేస్తామన్నారు. కాగా ఈ వార్త విన్న వివిధ గ్రామాల ఆడపిల్లల సతీష్ ఫోటోకు పాలాభిషేకం చేశారు.



చర్చనీయాంశంగా కూల్చివేతలు..

నవతెలంగాణ-జిన్నారం

మండల పరిధిలోని గడ్డపోతారం పంచాయతీ పరిధిలో ఓ వెంచర్ అక్రమ నిర్మాణాలకు సంబంధిన కూల్చివేతల వ్యవహారం ప్రస్తుతం హాట్ టాఫిక్ అయింది. గడ్డపోతారం పంచాయతీ ఈవో నరేష్ బాబు ఆధ్వర్యంలో బుధవారం ప్రహరీ కూల్చివేతలు జరిగిన నేపథ్యంలో.. అసలు ఇండ్ల నిర్మాణాలు లేకుండానే ఇంటి నెంబర్ల ఇచ్చిన వ్యవహారం, రెండేళ్ల కిందట చేపట్టిన వెంచర్‌కు సంబంధించిన నిర్మాణ ప్రహరీని ఇప్పుడు కూల్చడం లాంటి అంశాలపై స్థానికంగా నానా రకాలుగా చర్చలు జరుగుతున్నాయి. లేని ఇళ్లకు అక్రమంగా ఇంటి నెంబర్ల కేటాయింపుతో పాటు రిజిస్ట్రేషన్లు తదితర వ్యవహారాలలో ఎవరు పాత్ర ఏమున్నదో బహిరంగ పరచాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

ఆత్మాభిమానం దెబ్బతీస్తే సహించబోం..

- పదవులు ముఖ్యం కాదు.. ప్రజాభిమానమే అంతిమం
- మున్సిపల్ వైస్‌చైర్మెన్ నందారం

నవతెలంగాణ-అమీన్‌పూర్



ఆత్మాభిమానం దెబ్బతీస్తే సహించబోమని, పదవులు ముఖ్యంకాదని.. ప్రజాభిమానవే కీలకమని అమీన్‌పూర్ మున్సిపల్ వైస్ చైర్మెన్ నందారం నర్సింహాగౌడ్ అన్నారు. గురువారం అమీన్‌పూర్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. మున్సిపల్ వైస్ చైర్మెన్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి నేటి వరకు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి సహకారంతో కాలనీల అభివృద్ధికి పాటుపడుతున్నానని తెలిపారు. ప్రభుత్వ నిధులతో పాటు సొంత నిధులను సైతం వెచ్చించి ప్రజాసమ్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ వస్తున్నానన్నారు. కాగా గత కొంతకాలంగా కొందరు తనను అవవానపరిచే విధంగా తనను.. తన పదవినీ అగౌరవపరుస్తూ వస్తున్నారన్నారు. స్వపక్ష ప్రజాప్రతినిధులతో పాటు అధికారులు తన పట్ల వ్యవహరిస్తున్న తీరు ఎంతగానో ఆవేదనకు గురిచేస్తున్నదన్నారు. తాను ఒక మున్సిపల్ వైస్ చైర్మెన్ అన్న గుర్తింపు ఇవ్వకపోగా, తనకు ఓట్లు వేసి కౌన్సిలర్‌గా గెలిపించిన వార్డులో సైతం తనకు ఎంటువంటి సమాచారం ఇవ్వకుండా అధికారిక కార్యక్రమాలు నిర్వహించడంలో అంత్యర్యం ఏమిటో అర్థం కావడం లేదన్నారు. తనను గెలిపించిన ప్రజల ముందు అగౌరవప రిచేలా ప్రవర్తించడం సరికాదని మండిపడ్డారు. తనకు ఎటువంటి పదవులు ముఖ్యం కాదని, ఆత్మాభిమానం చంపుకుని రాజకీయాలు చేయబోనన్నారు. ఇప్పటివరకు కేవలం ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మీద ఉన్న అభిమానం తోనే లోటుపాట్లతో పాటు తనపై చూపిస్తున్న వివక్షతను సైతం సర్దుకుంటూ ముందుకు వెళుతున్నానని చెప్పారు. అయినా ఇప్పటివరకు ఎదుర్కొన్న అనేక మానసిక ఒత్తిళ్లను భరించానని, ఇకపై సహించబోనని, తన ఓపికను పరీక్షించి చేతగాని వాడిలా చిత్రీకరించేందుకు ప్రయత్నిస్తు న్నారని తెలిపారు. ఇకపై ప్రోటోకాల్‌కు విరుద్దంగా వ్యవహరించి తన విధులకు ఆటంకం కలిగిస్తున్న స్థానిక అధికారులపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తానని హెచ్చరించారు.

కేతకిలో భక్తుల సందడి

కొరవడిన అధికారుల పర్యవేక్షణ

నవతెలంగాణ-ఝరాసంగం



సంగారెడ్డి జిల్లాలోనే అతి ప్రాచీన శైవ క్షేత్రాల్లో ఒకటైన శ్రీ కేతకి సంగమేశ్వర దేవాలయం అతి పురాతనమైంది. దక్షిణ కాశీగా పిలవబడుతున్న శ్రీ కేతకి సంగమేశ్వర దేవాలయానికి తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక, మహారాష్ట్రల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వస్తుంటారు. గురువారం శ్రావణమాసం ముగింపు సందర్భంగా అమావాస్యను పురస్కరించుకుని భక్తులు ఉదయం నుంచే బారులు తీరారు. అమృత గుండంలో స్నానాలు ఆచరించి గర్భగుడిలోని పార్వతీ సమేత శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి కి అభిషేకం, మహా మంగళహారతి, కుంకుమార్చన వంటి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అమృతగుండంలో జల లింగానికి అన్న ప్రసన్న పూజ కార్యక్రమాలు నిర్వహించారు. దీంతో ఆలయ ప్రాంగణం శివనామ స్మరణతో మారుమోగింది. కానీ భక్తులకు తగ్గట్లు సరైన నిర్వహణ లేకుండా పోయింది. ఆలయంలో ఉన్న సిబ్బంది వారికి అనుకూలంగా ఉన్న భక్తులకు డైరెక్ట్‌గా వదలడం అలవాటుగా మారిపోయింది. కానీ సాధారణ భక్తులకు క్యూ లైన్‌లో గంటల తరబడి నిలుచున్నా.. స్వామి వారి దర్శనం దొరకడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. నిత్య అన్నదానం కార్యక్రమంలో సరిపడా సరుకులు రిజిస్టర్లో రాస్తున్నప్పటికీ భోజనం నాణ్యత లేకుండా పోతున్నదని భక్తులు చెప్పకనే చెప్తున్నారు. మరోపక్క అభిషేకాల పేరిట ప్రైవేట్ వ్యక్తులు ఆలయానికి రావాల్సిన ఆదాయాన్ని గండి కొడుతున్నారని తెలుస్తోంది. ఇదంతా జరుగుతున్న ఆలయ అధికారులు గానీ, పాలకమండలి గాని స్పందించకపోవడం దేనికి నిదర్శనమంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు. సరైన తనిఖీలు నిర్వహించడంలో జిల్లా ఎండోమెంట్ అధికారులు కూడా స్పందించకపోవడం వీటికి మరింత బలాన్నిస్తోంది. కాగా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ రాజేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు నిర్వహించారు.

క్రీడల్లో 'సింగూరు గురుకుల' విద్యార్థులు బెస్ట్

నవతెలంగాణ-పుల్కల్



ఉమ్మడి జిల్లాలోనే సింగూర్ గురుకుల పాఠశాల విద్యార్థులు అన్ని రకాల క్రీడల్లో గెలుపొందడంతోపాటు.. ఎన్నో కాంస్య పథకాలు తెచ్చిన ఘనత ఉన్నదని పుల్కల్ ఎంపీపీ చైతన్య విజయభాస్కర్ రెడ్డి అన్నారు. సింగూర్ గురుకుల పాఠశాల ఆవరణలో గురువారం నిర్వహించిన మండల స్థాయి క్రీడా పోటీలకు ఆమె హాజరై.. పోటీలను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల కోసం ప్రతీ పాఠశాలలో క్రీడా సామాగ్రిని నెలకొల్పి ప్రోత్సహిస్తున్నదన్నారు. క్రీడలతో శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. సింగూరు గురుకుల పాఠశాల విద్యార్థులు.. గత కొన్నేండ్లుగా ఈ జిల్లాలోనే కాకుండా రాష్ట్ర స్థాయిలో ఎంపికై, ఉత్తమ ప్రతిభ కనబరుస్తున్నారన్నారు. కాంస్య పథకాలు కూడా తెచ్చారన్నారు. మండలంలోని ప్రతీ గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను చదువుతోపాటు.. క్రీడల్లోనూ ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ, పిడి ఆఫీస్ రాజు, పీఈటి నాగగౌడ్, అరుణ పిడి అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వార్డుల్లో ఇంటింటికి పండ్ల మొక్కల పంపిణీ

నవతెలంగాణ-జోగిపేట



తెలంగాణకు హరితహారం కార్యక్రమంలో భాగంగా జోగిపేట మున్సిపల్ పరిధిలోని 10,12,14,16 వార్డులో ఇంటింటికి పండ్ల మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని గురువారం చేపట్టారు. ఈ సందర్భంగా చైర్మెన్ మల్లయ్య మాట్లాడుతూ.. ప్రతి ఇంటిలో పండ్ల మొక్కలను నాటి సంరక్షించాలన్నారు. వాతావరణ కాలుష్య నిర్మూలన కోసం, పచ్చదనం పరిశుభ్రత ప్రతీ ఒక్కరు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో జోగిపేట కమిషనర్ తిరుపతి, 10,12,14,16 వార్డుల కౌన్సిలర్‌లు పట్లోళ్ల రేఖ ప్రవీణ్, కొరబోయిన నాగరాజు, దుర్గేష్, సుమిత్ర సత్యం, మాజీ కౌన్సిలర్ తుపాకుల సునీల్ కుమార్, సానిటరీ ఇన్స్పెక్టర్ వినయ్, మెప్మా టి.యం.సి.బిక్షపతి గౌడ్,రిసోర్స్ పర్సన్ జ్యోతి,నాగమణి తదితరులు పాల్గొన్నారు.



సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

నవతెలంగాణ-ఐడిఏబొల్లారం

సైబర్ నేరాల పట్ల విద్యార్థులు, యువత పూర్తి అవగాహన కలిగి ఉండి.. తగు జాగ్రత్తలు తీసుకోవాలని బొల్లారం పోలీసులు తెలిపారు. సీఐ నయీముద్దీన్ ఆదేశాలతో గురువారం జాయ్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహనా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా పోలీస్ శాఖ అధికారులు మాట్లాడుతూ.. ప్రజలు తమ వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలను అపరిచితులతో పంచుకోవద్దని సూచించారు. ఫోన్‌లలో ఓటీపీ, ఓఎల్ఎక్స్, పేటీఎం, గూగుల్ పే, ఫోన్‌పే, కేవైసీలను అప్‌డేట్ చేయమని వచ్చే మెసేజ్‌లకు స్పందించొద్దన్నారు. సైబర్ నేరాలకు గురైనప్పుడు 1930 ట్రోల్‌ఫ్రీ నం బర్‌కు డయల్ చేయాలన్నారు. వెంటనే ఫిర్యాదు చేస్తే డబ్బులు రికవరీ చేసే అవకాశం ఉంటుందని సైబర్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్ తెలిపారు. ఇటీవల కాలంలో మహిళలు, పిల్లలను టార్గెట్ చేసుకుని సైబర్ నేరాలు పెరుగుతున్నాయన్నారు. కాబట్టి సైబర్ నేరాల పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. కల్పించారు. పాఠశాల సహ వ్యవస్థాపకులు, ప్రిన్సిపల్ స్మిత భోగరాజు, ఉపా ధ్యాయులు పోలీస్ శాఖ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.



టెట్ పరీక్షకు ఎస్వీ కాలేజ్ సిద్ధం

నవతెలంగాణ-సంగారెడ్డి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న టెట్ ఎగ్జామ్‌కు ఎస్వీ జూనియర్ కళాశాలలో సర్వసిద్ధం చేసినట్టు కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణారెడ్డి తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అన్ని ఏర్పాట్లు చేశామన్నారు.



వ్యక్తిత్వ వికాసానికి, మానసికోల్లాసానికి క్రీడలు దోహదం

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

క్రీడలు శరీరధారుడ్యానికే కాకుండా వ్యక్తిత్వ వికాసానికి, మానసిక ఉల్లాసానికి దోహదం చేస్తాయిని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పరమేశ్ అన్నారు. ఖేడ్ పట్టణంలోని తహసీల్ మైదానంలో నిర్వహిస్తున్న ఖేడ్ మండల స్థాయి క్రీడా పోటీల కార్యక్రమంలో గురువారం ఆయన పాల్గొనా న్నరు. అనంతరం మాట్లాడుతూ.. క్రీడలు నాయకత్వ లక్షణాల ప్రోత్సాహానికి కూడా దోహద పడతాయన్నారు. విద్యార్థులు క్రీడాలలో జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి వరకు ఎదగాలన్నారు.. ఆయనతో పాటు బీఆర్ఎస్ నాయకులు చింటూ, నరేష్ గౌడ్, పీఈటీలు, క్రీడాకారులు, విద్యార్థులు పాల్గొన్నారు.